
కనకతార

గ్రంథకర్త:

చందాల కేశవదాసుగారు



ప్రకటనకర్తలు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్కు డిపో,

రాజమండ్రి

 [వెల రు. 1-4-0

ఓం

కనకతారా నాటకము.



ఇయ్యది

అష్టావధానియు. విద్వత్సభాధురంధరుండు నగు

చందాల కేశవదాసుచే

రచియింపఁబడి

శతావధాని

సంపత్కుమారుంబ సింగరాచార్యులచే

పరిష్కృతమైనది.



ప్రకాశకులు.

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్కు డిపో,

రాజమండ్రి.

1944

[వెల రూ 1-4-0

రాజమండ్రి
శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

ఇందువచ్చు పాత్రలు



పురుషులు.

సూత్రధారుఁడు

ఉదయసేనుఁడు (మహారాజు)

క్రూరసేనుఁడు - క్రూరుఁడు (ఉదయసేనుని తమ్ముఁడు)

ప్రతాపుఁడు (సేనాధిపతి)

ధీమంతుఁడు (మంత్రి)

సోమేశ్వరదీక్షితులు (కూటసాక్షి)

సువర్ణుఁడు } న్యాయవాదులు
దేవబలుఁడు }

మతిమంతుఁడు (విజయసేనుని మంత్రి)

అనంతుఁడు } రాజశెట్టి పుత్రులు
గ్రీష్ముఁడు }

వైద్యుఁడు

ఖుస్రూఖాన్

లోభగుప్తుఁడు (వైశ్యుఁడు)

సేవకుఁడు

కంచుకి

గిడ్డూఖాన్ (పహరా బంట్రోతు)

సులోచనుఁడు (సేవకాధిపుఁడు)

కనకసేనుఁడు, కనక్, కనకు, కనకము

(ఉదయసేనుని కుమారుఁడు)

ధీరపాలుఁడు } క్రూరుని సహచరులు
శూరపాలుఁడు }

మల్లిగాఁడు
సల్లిగాఁడు
ఎల్లిగాఁడు
పుల్లిగాఁడు } (జాలరులు)

బూచిగాఁడు (దొంగమేటి)

విజయసేనుఁడు (ఉదయసేనుని మిత్రుఁడు)

భటుఁడు (విజయసేనుని కోటకావలివాఁడు)

ఋషులు (కొందఱు)

రాంజట్టి (ఒకశూరుఁడు)

స్త్రీలు.

నటి

కమలాదేవి (ఉదయసేనుని పట్టపురాణి)

కీరవాణి (కమల చెలికత్తె)

తార (ఉదయసేనుని కూఁతురు)

రత్నాబాయి
రాధాబాయి } (రాంజట్టి భార్యలు)

లచ్చి (మల్లిగాని భార్య)



ఓం

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాంనమః

అస్మద్గురుభ్యోనమః

కనకతారా నాటకము



నాంది

ఉ. శ్రీకరమైన రాజ్యము వి ♦ శేషసుఖంబుల ఘోరవృత్తిచేఁ
గైకొని క్రూరు లెంతటి చి ♦ కాకులఁ బెట్టినఁగాని ధర్మమే
మాకు జయం బటంచు దయ ♦ మాలనిమాన్యులఁ బ్రోచునట్టి సు
శ్లోకుఁడు శ్రీవరుం డిడుత ♦ శోభనముల్ కృపమీకు నిచ్చలున్.

సూత్ర—(నాంద్యంతమునఁ బ్రవేశించి) ఆహా! నేఁడేమి నా సుకృత విశేషము? మహాజనభరితమై, కన్నులపండువుగఁ బ్రకాశించు నీ దివ్యసభను సేవించి యానందింప నోఁచుకొంటిఁగదా.

క. కవులుం గాయకులుం ద
త్త్వవిధిజ్ఞులు ద్విజులు నృపులు ♦ వైశ్యులు పాదో
ద్భవులు న్నిండిన యీసభ
నవురా! కను టెంత పున్నె ♦ మని వచియింతున్.

సర్వజ్ఞు లగు నీసదస్యుల నే నేతెరంగున సంతసింపఁజేయ నేర్తునో తోఁపకున్నది. (యోచించి) తోఁచక చింతిల్లిన నేమిఫలము?

తే. భారవహుఁడనై నే నిప్డు ♦ బహువిధముల
యోచనలు సేయఁ గార్యమె ♦ ట్లొడ్డు కెక్కు?
ఓటఁ దలనిడి రోఁకటి ♦ పోటులకును
జంకినఁ ఫల మేమి? యీ ♦ శంక లేమి?

ఇట్లు శంకించి వెనుకంజవేయుటకు వీలులేదుకదా? గుణగ్రహణ ధురీణులు లోపముల గణింపరనుట నాకును నమ్మకమే. (తెరవంక జూచి) ఏమి నటీ, వెల్లఁబోయి నిలిచియున్నావు? విలోకన తత్పరు లగు సదస్యు లీ కాలహరణమున కోర్తురా?

నటి—(ప్రవేశించి) ఇదిగో వచ్చితిని. ఏమి సెలవు?

సూత్ర—శృంగారము ముగిసెనా?

నటి—సరే! శృంగారమువలెనే యున్నది.

సూత్ర—ఏమి! అట్లనుచున్నావు?

నటి—కొంచెము తాళుఁడు, నాకింకను భయము పోలేదు.

సూత్ర—అటులనె దవేమి! నే నుండఁగ నీ కేమిభయము?

నటి—ఈకాలమున నొకరియెడ దయఁదలచువా రుండుట యరుదుగదా?

సూత్ర—అంత దయాశూన్యుఁడనా?

నటి—ఎవరిపాట్లు వారివేగాక, యొకరినొకరు విచారించు కాలమాయిది!

సూత్ర—నీ కిప్పు డేమి మూడినది? యెందులకు భయపడుచున్నావు?

నటి—నాకిష్టమేగాని యొకరికోడుఁ దలపెట్టవలదా?

సూత్ర—ఒకరితో నీకేమియవసరము?

నటి—ఇఁక దయాశూన్య లనుట కేమి సందేహము?

సూత్ర—ముఖ్యావ్రసంగముననే కాలము ముగియుచున్నది. సంగతి ఏదో త్వరగాఁ దెల్పరాదా?

నటి—ఇంకను దెల్పెడిదేమి! నేఁడు మనవీధిం జరిగిన సంగతిఁ దలఁచుకొనిన, నాగుండె లవియుచున్నవి.

సూత్ర—(ఆతురతతో) ఏమి జరిగినది?

నటి—ఇంతకుమునుం దొకత్రాగుఁబోతు యొడలెఱుఁగని మత్తతచే మనవీధిం జనుచు నొకయింటఁజొచ్చి సుకుమారియగు యబలనోర్తుఁ జెఱఁబట్టె, నట్టివైపరీత్యమున కామె కళవళపడి కంపించుచు నెలుఁగెత్తి రోదన మొనర్ప నట్టిసమయమం దాయమ బిడ్డలు వానిం జూచి భయంపడి తల్లిపైఁబడి గగ్గోలుగనేడ్చుచు నడువుమని పరిపరి గతులఁ బల్లటిల్లుచుండ నాక్రూరాధముఁ డాకుఱ్ఱల ఁభూమిపైఁబడవైచి తలలు గోయుటకొఱ కాయుధము నాయత్తము జేసికొనునంతలో నా డింభకు లెటువారటు చెదరి పారిపోయిరి. ఇట్టి కల్లోలనిమయముననే సమీపమున నున్న జలముల నాయబలయుఁ బడెను.

సూత్ర—(వేగిరపాటుతో) ఏమేమి! ప్రాణములు విడిచెనా!

నటి—ఎన్నియో కడగండ్లువడి ప్రాణావశిష్టయై తుద కేపుణ్యాత్ముని కృపచేతనో తనబిడ్డల మఱలఁ గలసికొన్నదఁట.

సూత్ర—అంట మాత్రమేకాని, నీవు చూడలేదా?

నటి—చూడకేమి! సాంగముగఁ జూచినచోఁజచ్చియే యుందును. నేననేమి, వీధివారలెల్లరుం దలుపులు మూసికొని ప్రాణములఱచేత నిడుకొని డాఁగియుండిరి.

సూత్ర—సరే! యిట్టి ఘోర మాపెభర్తచూచి యూరకున్నాఁడా?

నటి—బాగుగ నున్నది! భర్తయే యున్నచో నిటులేల జరుగును?

సూత్ర—అనాధయా?

నటి—ఏకూర్మిరుఁడో యనాధగా నొనరించినాఁడు.

సూత్ర—ఆదుష్టుఁడు దండితుఁడు కాలేదా?

నటి—ఏదిమెటులగునోకాని యిప్పటికి గ్రామమునుండి పలాయితుఁడయ్యె.

సూత్ర—సరే! ఇఁక నీ ప్రసంగ మాపుము.

నటి—న న్నేల పిలిచినారు?

సూత్ర—ఈసభాసదుల సంతసింపఁజేయుట కే మార్గము దోఁపక నిన్నుఁబిలిచితి.

నటి—మీచిత్తము ననుసరించి మెలఁగుటకు సిద్ధముగ నున్నాను.

సూత్ర—ఇపు డొక సహాయ మొనర్పవలయు.

నటి—ఏ విషయమున?

సూత్ర—ఏదే నొక నాటకమున.

నటి—ఏ నాటకమున?

సూత్ర—ఏమియుఁదోఁచుటలేదు. నీకేమైనఁదోచినఁజెప్పుము.

నటి—సరే! బాగుగా నేయున్నది. అప్పటినుంచి యొకనాటకమువలెనే చూచి వచ్చినాను. దానిప్రభావ మింతవరకు నామనంబునే మోచనకుఁ బోసియున్నది.

సూత్ర—ఆహా! ఆఁడువా రెంతభీరువులు. (స్మృతి నభినయించి) బలే బలే! ఇప్పు డొకటి జ్ఞప్తికి వచ్చినది. దానిచేసి సదస్యుల నాటంకముగ సంతసింపఁజేయ నేర్తునని ధైర్యము వచ్చినది.

నటి—ఏనాటకము?

సూత్ర—నీవిపుడు చూచివచ్చిన నాటకమును బోలినదే.

నటి—పేరులేదా?

సూత్ర—లేకేమి! యిటు వినుము—

సీ. నైజాముదేశము ♦ నం గల నెల్లుట్ల
పురవరవాసుండు ♦ పుణ్యమూర్తి
సద్ధర్మవర్తనా ♦ సక్తనిశ్చలచిత్తుఁ
డమితయశుఁడు బ ♦ యాధికుండు
ద్వివిధసద్విద్యాప్ర ♦ వీణుండు న్యాయవా
దులసమూహమున ని ♦ స్తులుఁడు ఘనుఁడు
దానసత్యదయాది ♦ దానుం డహంభావ
రహితుండు ధైర్యవి ♦ రాజమానుఁ

తే. గీ. డైన రామసింహప్రభు ♦ నభిమతమున
వ్రాసెఁ జందాల కేశవ ♦ దాసుఁ డఖిల
సుజనమోదప్రదంబు భా ♦ సురపదం బ
నఁగఁగలదు కనకతారాఖ్య ♦ నాటకంబు.

నటి—ఆనాటక మీసదస్యుల సంతసింపఁ జేయుననుట నిస్సందేహమే కాని రచనాచాతుర్యముంగూర్చియే నాకు గొప్పసందేహము.

సూత్ర—రాజహంసోపమానులగు నీసదస్యులు లోపంబు లెన్నుదురనుకొంటివా! అటు లెన్నఁడుఁ దలంపకుము కాని యీ రసికవరుల హృదయరంజనమునకుఁ బ్రథమమున నేదే నొకఋతువుం గూర్చి గానము సేయుము.

నటి—ఏ ఋతువును?

సూత్ర—ఏ ఋతు వేల? యీ వసంతమునే.

నటి—చిత్తము.

సీ. నవపత్త్రిపుష్పకా ♦ ననసంతతులలోన
విహరింప హాయిగ ♦ వెడలువారు

శుకపికశారికా ♦ నికరమ్ముల మృదుధ్వ
నుల విని చిత్తంబు ♦ లలరువారు
కర్పూరగంధపం ♦ కమ్ము మేన నలంది
చల్లగాలికి వంత ♦ సిల్లువారు
పూర్ణచంద్రికలోనఁ ♦ బూసెజ్జలఁ బరుండి
యవిరళానందమ్ము ♦ నందువారు

తే. గీ ఎంద తెందఱో యింక నె ♦ న్నెన్నొగతుల
సంతసింతురు కాని వ ♦ సంతమునను
విరహిణీజనములు తుంట ♦ విల్తునిఁ గని
క్రూరుఁడవని మృతుం గన ♦ దూరుచుండ్రు.

[తెరలో] తే. గీ. ఎవఁడురా నను దూరువాఁ ♦ డీజగమున
మద్భుజాసార మెఱుఁగని ♦ మందు డెవ్వఁ
డేఁడి చూపు మీాక్షణమె ఖం ♦ డింతు వాని
నరటికంబంబుచుం దెగ ♦ నఱకినట్లు.


నటి—ఆర్యపుత్త్రా! రక్షింపుము రక్షింపుము (భయమున పైఁబడును)

సూత్ర—భీతి నొందకుము. ఉదయసేనభూపతి తమ్ముఁడగు క్రూరసేనుఁ డిపుడు నీఋతువర్ణనమునందలి యర్థమును దనపై నిడికొని క్రోధావేశపరవశుఁడై యిటులే వచ్చుచున్నాఁడు. మనమిట నుండఁదగదు. పోదము రమ్ము (నిష్క్రమింతురు)

క్రూర—(క్రోధావేశుఁడై ప్రవేశించి)

తే. గీ. ఎవఁడురా (అను వెనుకటి పద్యముఁ జదివి)

ఇప్పు డిచటఁ గ్రూరునిఁ జావదూరుచుండు రని కూసినవాఁ డెవఁడురా? ప్రతిమనుజుఁడును క్రూరసేనమహారా జను నా నిజ నామధేయమునువిడిచిక్రూరుఁడుక్రూరుఁడనిపేలుచు, నాకిదియొకనీచ నామమును గల్పించినారు. వాఁ డిపు డెచట నుండెనో చూచెదఁ గాక (నలుదిక్కులు వెదకి) ఒకఁడైనను లేఁడే! ఎవఁడో నన్నెఱుఁ గక ప్రేలి పాఱిపోయినాఁడు. వీఁడేమిలెక్క! నా పరాక్రమునకు లోకమునఁ బాఱిపోనివాఁడెవ్వఁడు? అయిననాకిపు డేమికర్తవ్యము? (యోచించి) అగ్రజుని సభ కేఁగుటయే కర్తవ్యము (నిష్క్రమించును)



శ్రీ

కనకతారానాటకము

ప్రథమాంకము

ప్రథమరంగము—సభా భవనము.

[ఉదయసేనుఁడు, ధీమంతుఁడు, ప్రతాపుఁడు ప్రవేశింతురు]

ఉద—మంత్రివరా! ఈపరితాపము నా కెన్నఁడు తీరునో గదా?

చ. ధర తగినంత యున్నయది ♦ తక్కువలేవు రథంబు లశ్వముల్
కరులుఁ, గొఱంత యుండదు సు♦ఖంబుల సంతతియున్ లభించె, నే
కరణిఁ గన న్మనంబునకుఁ ♦ గల్గదు ఖేదము కాని నాదు సో
దరుఁడగు క్రూరసేనుని కృ♦తఘ్నతకు న్మదిఁ గుందుచుండెదన్!

ధీమం—మహాప్రభూ! నాకు నదియే విచారము మనంబును వ్యథఁ బెట్టుచున్నది. ఎన్నెన్ని సమయంబుల నెన్నెన్ని భంగులనో దుర్గుణంబుల విడుండని చెప్పి తుద కిపుడా యువరాజుగారికి నేశత్రు రూపమునఁ గాన్పించుచుంటి.

ఉద—ఔను. కాన్పించుట కేమిసందేహము?

తే. గీ. తనమదిని సద్గుణుఁడు పరి ♦ తాప మంది
క్రూరునకు నీతిఁ గఱప వి ♦ రోధి యగును
భూతదయచేతఁ దేలు ని ♦ ప్పులను బడఁగ
వెలికిఁ దీసిన మీటక ♦ విడువఁ గలదె.

క్రూర—(ప్రవేశించి దూరముగఁ దనలో) అసమర్థుఁడగు మాయన్న తెలివిమాలిన మంత్రితో నేమేమోవిచారించుచున్నవాఁడు. ఈ స్తంభముచాటుననుండి యది యేమో కనిపెట్టెద (డాఁగును)

ఉద — నిన్ను శత్రునిగఁజూచు టట్లుండనిమ్ము. దుర్గుణులకు నీతిబోధ పరమానహ్యకరముగఁ దోఁచు; నొకవేళఁ దప్పక వినవలసి వచ్చినను దాను వినిన దంతయు మసిపోఁగల్పిన చిత్రపురంగులవలె నిరర్థక మగును. ఏలయన?

తే. గీ. నీతిఁ దెల్పఁ గుమతి విన ♦ నే వినండు
వినినచో మార్చుకొను దన ♦ కనుగుణముగఁ
బంచదారయుఁ బాల్పోసి ♦ పెంచుచున్న
వేము మార్చుకొనకయున్న ♦ విషముపగిది.

క్రూర — (తిరస్కారముగఁ దనలో) ఓహో! ఇదియేనా విచారించుట? ఎప్పుడు చూచిన నీతియఁట, ధర్మమఁట, పెద్దలట, యిట్టి నిరర్థక విషయములచేతనే కాలముఁ గడుపుచుందును. పురుషుఁడై భూమిఁబుట్టినందుల కొకరిని వంచించి యేవిధముననైన వారల ధనదారాముల గ్రహించి సుఖించుటే పురుషార్థము. కాని, లేకున్న బురుషు లనఁబరఁగుదురా? నే నొనర్చెడు పనులన్నియు దుశ్చర్యలని తలఁతురు. ఇట్టికార్యము లీ చేఁతగానివారి కెట్లు సాధ్యము లగును!

సీ. పరభామలనుబట్టి ♦ బల్మిఁ బైకొనునట్టి
పనియందఱకు సుల ♦ భమగునొక్కొ
ధనము నార్జింప నే ♦ పనికి వెన్దీయని
పనియందఱకు సుల ♦ భ మగునొక్కొ
సమయంబు వడిన మ ♦ న్త్రకములఁ ద్రుంచెడు
పని యందఱకు సుల ♦ భ మగునొక్కొ
అఖిలజనంబుల ♦ కరివలె వర్తించు
పని యందఱకు సుల ♦ భమగునొక్కొ

తే. గీ. చేతగానివారలు తామె ♦ శ్రేష్ఠుల మని
తలఁచి నాబోటిశూరుల ♦ ఖలు లటంచు
దూరుచుందురు ద్రాక్షగు ♦ త్తులను నక్క
యెగిరి తినలేక వాన క ♦ పించినట్లు.

వీర లిపుడు ప్రసంగించుకొను కొఱగానివలుకుల వినుచున్న నా కేమిలాభము? నే నిపు డచటికేఁగిన నా యసమర్థుఁడేమో ధర్మ మార్గములని శిరోబాధ జనించునట్లు వాఁగుటకుఁ బ్రారంభించును. కావున నే నిఁక నిటనుండి యేఁగుటయే కర్తవ్యము. (అనివర్రిక్రమించి, యోచించి) ఐన నింకేమి యనుకొనియెదరో వినియే పోయెదఁగాక.

ప్రతా—మహారాజా! నాయట్టిధీరుఁడు మీదండనుండ నింత దండిచింతలో నేలమునింగెదరు? తిగువెర వాలోచించి తెల్పిన నట్లొ నర్చుటకు నేను సిద్ధముగ నున్నాఁడ.

ఉద—నే ననేకభంగుల నయవినయములతో నెంతబతిమాలి నను నా సోదరుండు వినఁడు. ఏమిసేయుదు?

కూ్రర—(కోపముతోఁదనలో) ఏమిరా! ఇపుడునావిషయమే నటరా? మూఢాత్మా! నీ కెప్పుడు నామీఁద తలపోఁతయేకా! మంచిది.

ఉద—అమాత్యవరా! క్రూరసేనుఁ డొనర్చు దుశ్చేష్టలకు బిడ్డలయట్లు వర్తించుచున్న లోకుల కెందఱెందఱికెన్నెన్నియాపదలు గలుగుచున్నవి? అయ్యో!

కం, నీగుణమును విడుమని నా
నాగతులం జెప్పితిని వి, నడు నా పలుకుల్
బాగొనరుప నోగయ్యెను
రోగికిఁ బథ్యాన్న మిడిన ♦ రుచియింపనటుల్.

ఇందుల కేమిసేయుదు?

కూ్రర—(తనలో) ఏమి సేయుదువురా! నీవు న న్నేమిసేయ ఁలవు? నిన్ననేకసారు లేమియో సేయనెంచితిఁ గాని యేకగర్భజుల మగుటచే విడిచితి.

ధీమం—చేయునదేమికలదు? ఇదివఱ కెన్నియుపాయములు చేసి చూచినారముకాము? అవి యన్నియు బూడిదలో వేసిన యాహుతివలె నిరర్థకములు కాలేదా? ఇన్నియేల? మీయనుజుని మనముగను మరల్ప యుక్తి వెదకుట దుష్కరము. ఏలయన?

తే. గీ. విడువరాని సంసారంబు ♦ విడువవచ్చు
నందగారాని కైవల్య ♦ మందవచ్చు

ధీమం—లోభగుప్తా! ధైర్య మవలంబింపుము.

ప్రతా—మే మందఱ మిచట నుండియుండ నీ కేమిభయము? నిర్భయముగా వచింపుము.

లోభ—అట్లరుదెంచి యుక్తవయస్సుచే మాయింట బదిలముగఁ గాపాడఁబడుచున్న నాకూఁతుం బట్టి చెఱుపనుంకింప, మత్పుత్రిక భయభ్రాంతయై, యెలుఁగెత్తి రోదన మొనర్ప—

ఉద—(చెవులు మూసికొని) హరి! హరీ! ఎంతఘోర మెంత ఘోరము! పాపము శాంతించుఁగాక!

ధీమం—శివశివా! ఇట్టిదురాత్ము నేమిచేసినఁ బాప మున్నదా!

క్రూర—(తనలో) ఆఁ! ఆఁ!

శా. ఏమేమీ! భయ మింత లేక నను నీ ♦ విట్లాడి తౌ క్రూర శుం
తా! మూర్ఖా! పొగరెక్కి నేము కను ♦ గ్రుడ్లం దీతునా లేక యు
ద్దామంబైన కరాసిచేఁ దునిసి చిం ♦ ద న్నాలుక న్ద్రెంతునా
యేనం చీక్రియఁ బ్రేలఁబొచ్చితివి రో ♦ రీ! హీనుఁడా! దుర్మతీ!

సిగ్గులేనిపందా! ఏమంటివి? నీవు న న్నేమి చేసెదవురా? నన్ను శిక్షించునంతటి సమర్థత కలవాఁడవా నీవు? ని న్నీదివసము ననే జముని మందిరమున కనుపకున్న నేఁ గ్రూరసేనుండనఁటరా!

ప్రతా—మహారాజామాత్యుల యాజ్ఞ నెఱవేర్చుట కేను సిద్ధముగా నున్నాఁడ.

క్రూర—(తనలో) ఔరా! నీ కింతటి మగఁటిమి వచ్చినదిరా? యిష్టానుసారముగ నమాత్యుఁ డొంటిగ నేఁగకుండ వానికిఁ దోడేఁగుటకు నీవుకూడ సిద్ధముగ నుండకతప్పదు.

ఉద—(తనలో) దుష్టచరిత్రా! నీమొగముఁ జూడరాదు. నీవు నాసోదరుండ వగుటకేను పూర్వమం దేమిపాప మొనర్చితినో. (ప్రకాశముగ) లోభగుప్తా! తరువాత.

క్రూర—(తనలో) తరువాతనా? నీవుగూడ నీ మంత్రిసేనానాయకుల వెంబడినే యముని యాస్థానంబున కేఁగుటకుఁ బ్రయాణమై యుండుము.

లోభ—ప్రభూ! తరువాత నాసుతరోదనము నేను మొదలగు

నాబంధుగులందరు విని పోయి విడువిడుండని యెన్ని చెప్పిన విడువకున్న మే మందఱ మెట్టకేలకు ధైర్యముఁ దెచ్చుకొని నాకూఁతును విడిపించితిమి.

ఉద.—అక్కటకటా ! ఎంతకష్ట మెంతకష్టము !

ప్రతా—ఇట్లే చూచుచున్న నింకను మఱింతకష్టము.

ధీమం—ఎంతక్రూరకృత్యము జరిగినది ! తరువాతఁ దరువాత?

లోభ—అటుల విడిపించిన మమ్ముఁ గాంచి, గోదఁగొన్న పులివలెఁ బటబటమని పండ్లుగీటుచు, తోకద్రొక్కిన త్రాఁచువలె రక్తనయనుఁడగుచు, యాఁకలిగొన్న సింగమువలె నార్భటించుచు గటములదర, బొమలు ముడివెట్టి కాలాంతకుండో యన నొక దండంబుఁ గేల నందుకొని, లేళ్ళగుంపులోఁ బడినసింగంబుభంగి మ మ్మందఱ మోదినాఁడు.

కూర—(తనలో) సెబాస్ ! లోభగుప్తా ! వైశ్యుడవైనను, మత్ప్రతాపమును సంక్షేపరూపంబున సరసముగా వర్ణించినావు.

లోభ—అట్టి దండఘాతములకుఁ గొందఱు చచ్చిరి. మరికొందఱువిచ్చి దిశలఁ బాఱిరి. కొందఱు వికలాంగులై భూమిపైఁ బడి విలవిలఁ దన్నుకొనుచుండిరి. ప్రభూ! మాయవస్థఁ జూచినఁ దెలియుఁ గాని చెప్పినఁ దీరదు. (దుఃఖించును)

ఉద—ఇఁక నీక్రూరకృత్యము వినఁజాల. నిన్నాదుర్మార్గుఁ డిచటి కెట్లు రానిచ్చెను?

లోభ—భయపడి మూలఁదాఁగిన మా వారిని వినరానిదుర్భాషలాడి ధైర్యవంతులగునట్లు ప్రోత్సాహపఱచి నేనొక మఱుఁగునడాఁగి గడగడ వడఁకుచు నాచర్యఁ గనిపెట్టితి; నిపుడిపుడే యా క్రూరసేనులవారు మార్గముఁబట్టిరి. దేవరవారికి మనవిఁ జేయుటకై పరువిడి వచ్చితి మ మ్మెట్లు కాపాడెదరో యెఱుఁగ జాలకున్నాను.

ఉద—అయ్యయ్యో!

సీ. కులసతులను జెఱఁ ♦ గొనుటకు నేమాత్ర
మును జంకఁ డింక నే ♦ మనగవలయు?

శిశుపశుబ్రాహ్మణ ♦ స్త్రీహత్య లొనరింప
మనమునఁ గొంకఁ డే ♦ మనగవలయు ?
ధనికులఁ గాని పే ♦ దలఁగాని ద్రవ్యంబు
హరియింపకుండఁ డే ♦ మనగవలయు ?
మధుమాంసము ల్దిన ♦ మానియుండం డొక్క-
యరగడెయైన నే ♦ మనగవలయు ?

తే. గీ. ఎట్టి దుష్కృతకార్యంబు ♦ లేనిఁజేయ
నంతరంగంబుఁ ద్రిప్పఁ డే ♦ మనగవలయు ?
దెలిసె భ్రిష్టస్య కావాగ ♦ తి యనుసీతి
యవనిలోన నమోఘ మం ♦ చనఁగవలయు.

ధీమం—నిండ మునిఁగినఁ జలియుండ దనునటు సదా కర్మాచరణుఁ డగువాని కేమిభయము ?

ప్రతా—సందేహ మేమి ! ప్రభు విట్లుపేక్షించుచున్న లెట్లు సుఖముగ నుండఁగలరు ?

క్రూర—(తల యూచుచుఁ దనలో) మంచిది మంచిది—

తే గీ. అనుఁడి మిమ్ముల నిప్పు డే ♦ మనను పిదప
మత్కరస్థితఖడ్గమే ♦ మంచు మీకు
మారికి స్ఫలికాఁబోవు ♦ మహిమ మెగిరి
నంత నద్దాని దండింతు ♦ రా జగమున?

ఉద—అమాత్యచమూపతులారా!

ఉ. ఎంతని చెప్పవాఁడ నిఁక ♦ నెంతని శాంతి వహించువాఁడ ని
ట్లింతటికైనఁ జూచుచు మ ♦ తేమి యొనర్పకయున్న రేపు న
గొంతును గోయఁడే తలఁప ♦ గూడ దనుగ్రహ మింటిదీపమం
చెంతయు ముద్దుగొన్న దహి ♦ యింపకయుండు నెయూతిమీసముల్.

క్రూర—(తనలో) నిజము వచించితివి. కాని తేపనుకొనెద వేల? నేఁడే యనుకొనుము.

ధీమం—దేవర వారికిఁ దెలియనివిషయ మేమిగలదు? త్వర పడి కర్తవ్య మాలోచింపుఁడు.

ప్రతా—ఆలోచించినచో నిశ్లేల యగును?

క్రూర—(తనలో) వేఱాలోచన మెందుకు? ప్రథమమున మి మ్మొంటరిగఁ గనుఁగొనుటయే నా కాలోచనము.

ఉద—నే నేమాలోచించుటకుఁ దోఁపదు. భూపతులకు మన స్స్వరూపులుగదా మంత్రులు. కావున,

క. ఆలోచింపుఁడు వానికిఁ
గోలోచితశిక్ష నెంత ♦ కఠినపు దీయం
బోలునొ? నీళ్ళను ముంచినఁ
బాలను ముంచినను మీఁదె ♦ భారము నుండీ.

క్రూర—(తనలో) అసమర్థుఁడవని మొదటనే నుడివితి గదా?

ధీమం—అటులైన నో మహారాజా!

శా. క్రూరత్వంబున నిట్టికట్టిడిపను ♦ ల్గాంకేమియు న్లేక తా
ధారాళంబుగఁ జేయువాఁ డగుటచే ♦ దండ్యుం డగున్ గావున
న్గారా మెంచక బద్ధుఁ జేయుఁ డిభము ♦ ల్గర్వోద్ధతి న్మీరిపో
నీరీతి న్మదమెల్ల డించెదరు కా ♦ దే మావటీ లిమ్మహిన్.

ప్రతా—ఇందులకైన సమ్మతింపుఁడు.

క్రూర—(తనలో) ఓరోరీ మనుష్యపశువులారా! నేఁడే మిమ్ము కాలుని గృహమున కంపఁదలఁచియున్న నన్ను కారాగృహ బద్ధు నెట్లు చేసెదరురా?

ఉద—మంత్రివర! నీయభిప్రాయానుసారముగఁ క్రూరసేనుఁ గారాగృహబద్ధుఁ జేయుట కిదియే సెల వొసంగితి. ప్రతాపా! తప్పక రేపటియుదయమున నాకలుపాత్ముల బట్టి బంధించి కారాగారమం దుంచుము. లోభగుప్తా! నీ వీఁక గృహమున కరుగుము. మనము నేఁటికి గొలువుఁ జాలింతము. (ప్రతాపున కాజ్ఞాపత్రమిచ్చును)

(అందఱు నిష్క్రమింతురు)

క్రూర—(పండ్లు గీటుచు) మంచిది! నేనును నా ప్రకృత కార్య మాలోచింప నేఁగెదను. (నిష్క్రమించును)

రెండవరంగము

క్రూర—(ముందు ప్రవేశించి) ఔరా! ఎంతటి శక్తిహీనులెంతటి ధైర్య మవలంబించుచున్నారు.

ఉ. కావున నట్టివారి పను ♦ గర్వము శీఘ్రమె మాపకున్న వా
రేవిధినైన ధైర్యము వ ♦ హించి యొనర్పక పోరు కీడు, రో
గావళి దాపురింపఁ బగు ♦ నాపద మీయక చూడ వృద్ధియై
యేపగఁ బ్రాణహానియగు ♦ నింతవిచారణ సేయఁ దప్పదే.

ఏమీ! విచారణయా? యింకేమివిచారణ?

స్రగ్ధరా. తోడ న్జన్మించితం చ ♦ ద్భుత నయభయభ
♦ క్తుల్చెలంగంగ నే నే
కీడు న్జేయంగఁ జూడక ♦ గినుకఁ గలుగ ను
♦ ల్కించె నన్నిట్లు వీని
న్నేఁడే మత్ఖడ్గధార ♦ న్నిహతునొనరుతున్
♦ నిక్క మెబ్బంగినైన
న్వీడ న్బీయూఁపమే పో ♦ విషమగుఁ దడయ
♦ న్వేగ ప్రాణంబు లూడ్తున్.

ఏమది? ఇంకను నాయాజ్ఞానుసారులగు వీరపాల శూరపాలురు రాక జాగుచేయుచున్నారు.

వీర, శూర—(ప్రవేశించి) దేవరవారికి జయము, జయము.

క్రూర—మీకును జయమగుఁగాక!

వీర—మమ్మెందులకో త్వరితముగ రమ్మని యాజ్ఞ నొసంగినారఁట. వెంటనే తమయింటి కరుగఁ దామచట లేకుండుట గాంచి వెదకుచు నిచటికే తెంచితిమి. ఎన్నఁడిట్లు త్వరితమ్ముగ రమ్మనలేదు. నేఁడేమి దుర్భరకార్యధురంధరత కల్గె? సెలవీయ నిరీక్షించుచున్నాము.

క్రూర—అసమానశౌర్య ధైర్యగాంభీర్యులగు మీ యట్టి యనుచరులుండ నాకెట్టి కార్యమైన దుర్భర మగునా? కాని, వినరానివింత యొకటి పుట్టినది. తెల్పెద వినుఁడు.

ఉ. ఎన్నఁడుగాని తమ్ముఁ డని ♦ యించుక ప్రేముడిఁ జూపకుండినన్
బున్నె మటంచు నుంటి వల ♦ పోత సదా వినియుంటి రింక నే
మున్నది నేఁడు నన్నుఁ గతి ♦ నోద్ధతి బద్ధునిఁ జేయనాజ్ఞ మా
యన్న యొసంగె నమ్మఁ జను♦నా భువి జ్ఞాతుల నెవ్వఁ డేనియున్.

ఇందులకు మన మేమి చేయవలయును?

శూర—ఏమేమీ? అంత నిర్భయముగ వచించెనా? మంచిది. ఎన్నఁడు వినని దీనవచనముల నుడువుచున్నా రదేల?

తే. గీ. మనమున న్గొంక నేల యీ ♦ పనికి ? నెట్టి
పనికిఁగాని దుర్భరమహో♦బలుల మేము
కలుగఁ, దెఱచాప గాలికి ♦ నిలిపికట్టు
నోడ కడ్డుఁగలదె? భయ ♦ ముడుగుఁ డింక.

క్రూర—(తనలో) బలే శూరపాల! నీ వెన్నఁటికిఁ దగిన బంటువు. పరాక్రమశాలివి.

వీర—మహాధీరులగు మీరిట్లు చింతిల్లుట వింతగ నున్నది.

క. ఏరీ నీసరిపోటరు
లీరేడుజగములలోన ♦ నిట్టి ఘనుని ని
న్నారా బంధించుట ? వి
స్తారోష్ణజలముల కిండ్లు ♦ దహనం బగునే.

మిమ్ముఁ గారాగృహబద్ధులం జేయుటకు మీ యన్నగారు కాదు; ముజ్జగము లేకమైవచ్చినఁ జేతగాదని నిశ్చింత నుండుఁడు.

క్రూర—వీరపాలా! యిట్టిసమయమునవా నీసాచివేతమాటలు?

మ. భయమేమాత్రము లేక మంత్రియుఁజమూ♦పాలుండు యోచించిఈ
క్రియసేయుండని తెల్ప, మంచిదని తాఁ ♦ గేల్మోఁడిమాయన్నని
ర్దయచిత్తుండయి బద్ధుజేయుఁడని ద♦ర్పంబొప్పఁ బల్కెంగ విం
చయయోమిన్నక యెట్టులుందునువయ♦స్యాయింతయూహింపుమా.

ఏది యెటులైనను, నిపు డిట్లొనర్ప నిశ్చయించితి.

మ. కృపలో నెంచక నేఁ జమూపతిని మం♦త్రిం జంపి, యాపైని దు
ష్కపటస్వాంతు మదగ్రజన్ముశిరమున్ ♦ ఖడ్గమ్మునన్ గోసి త

చపలాక్షి స్వరియించునప్పుడు మదిఁ ♦ శాంతింతు, నందాఁక న
యుపదేశంబు వినఁగఁబో నరివధో♦ద్యోగంబుఁ జాటించుటన్.

శూర—వహ్వా! నిరుపమానచాతుర్యనిపుణులగు తాము యోచించినదే దివ్యమైన యుపాయము, ఇంక నాలస్యంబు కూడదని నా యభిప్రాయము

వీర—(తనలో) కటకటా! యెంతదుర్మార్గమున కొడిఁగట్టుచున్నాఁడు? కనుకనే, యీదుష్టునకుఁ గ్రూరసేననామము సార్థకపడినది. ఈశూరపాలుడో యుక్తాయుక్తవిచారశూన్యుడు. కీలుబొమ్మవలె నెవ్వరెట్లాడించిన నట్లాడుచుండును. నే నిప్పుడిందుల కొడఁబడకున్నఁ బ్రథమమున నన్నే తనకరవాలమునకు బలియిచ్చు, నిందు. కేమిసేయుదును? (యోచించి) ఇట్లనిచూచెద. (ప్రకాశముగ) ప్రభూ! ఈకృత్యమెట్లొనర్పవలయు?

క్రూర—చేతులతో.

వీర—చేతులతోఁగాక, చెవులతోఁ జేయుదురా? అదికాదు. ఏమార్గము చేత?

క్రూర—ఏమార్గము యుక్తమో దానిచేతనే.

వీర—ఇదివఱ కేమార్గము నాలోచించినారు?

క్రూర—నీ కెట్లు తోఁచుచున్నది?

వీర—ఎటు చూచినను కష్టముగనే యున్నది.

క్రూర—నీ కటులే యుండును.

వీర—సులభముగ మీకుఁ దోఁచిన తెఱఁగెఱిఁగింపఁగూడదా?

క్రూర—నా కేమి? యెవరికిఁదోఁచిన నొకటియే యుక్తముగ నున్నది.

వీర—అది యేది?

క్రూర—ఏది యని యడిగెదవేమి?

చ. నరగఁ జయావతి స్వచిపుఁ ♦ జక్కఁడగించియు నేఁటిరాత్రి ని
ద్దురఁబడియున్న యగ్రజుని ♦ దున్మఁగ నామది నిశ్చయించితిన్.

వీర—ఇదేటిన్యాయము?

క్రూర—చెప్పుచుండఁగనే తొందరపడియెద వేల?

చ. కురుపతికోర్కెఁ దీర్పఁ దన ♦ క్రోధమునార్ప ధృతి న్వహించి యా
గురుసుతుఁ డుగ్రుఁడై! తలలు ♦ గోయఁడె పాండవపక్షయోధులన్.

వీర—(తనలో) హరి హరీ! ఎట్టిపాపపువార్త వినవలసివచ్చినది. అయిన నిట్లు చెప్పిచూచెద. (ప్రకాశముగా) దేవా!

చ. గురుసుతుఁ డుగ్రుడై తలలు ♦ గోయఁగబట్టిగదా ఘటించె త
చ్చిరమునుఁబోలు సన్మణినిఁ ♦ జేకొనిపోవుట వైరు, లాతఁడో
చిరతరజీవి కానిమెడఁ ♦ జేరఁడె దండధరాలయంబు నా?
కరణిని శాపవహ్ని నొడిఁ ♦ గట్టఁగ నెంచ దహింపకుండునే.

కావునఁ బరాక్రమ శాలురకుం దగిన ధర్మం బొకటి నుడివెద. నాయందాగ్రహింపక వినుఁడు.

ఉ. వైరిని నాజిలో నెదిరి ♦ వాని వధించి జయంబుఁ గాంచి త
ద్ధారుణినెల్లఁ గైకొనుట ♦ ధర్మము రాజుల కౌను మీర లా
తీరుఁ బరిత్యజించి పగఁ ♦ దీర్పుకొనంగ నధర్మవర్తనం
బారయ మేలె! కౌరవుల ♦ కందున నే కద నాశ మొందుటల్.

ఒకవేళ మీయన్నగారు దుర్మార్గుఁడే యనుకొనుఁడు. ఎదిరించి రణంబున విజయంబుఁగొని సామ్రాజ్యలక్ష్మిని వరించి సుఖంబుంట యుత్తమమని నేఁ దలంచెదను.

క్రూర—(తనలో) వీని కీపైత్యగుణ మపుడపుడు దొరలుచుండును. వేఱొక విధంబున వీనితో వాదులాడుచున్నఁ గాలహరణమై కార్యభంగ మగును. ఏదోయొక యుపాయమున వీని మనమును ద్రిప్పి మనోరథసిద్ధుఁడ నయ్యెదను. (ప్రకాశము) మిత్రమా! నీవు చెప్పిన మార్గము యుక్తమైనదియే. నేనది తెలియకపోలేదు; కాని

చ. కరులు రథమ్ము లశ్వములుఁ ♦ గాల్బలమూఁక లొకింత లేక సం
గర మొనరించి శాత్రవుల ♦ గర్వమడంచుట కెంతవారికిం
దరమగునే? యెదోసులభ ♦ దాయక యుక్తిని వైరిమారణం
బరయఁగ మేలుగాదె మన ♦ కాజినిఁ గష్టము లేల మిత్రమా!

ఇట్లు సేయక తప్పను; నీ విందుల కిష్టపడక నా పరాభవముఁ జూడ నెంచెదవా!

వీర—(తనలో) ఈ క్రూరాత్ముఁ డెప్పుడును దాఁబట్టినపట్టు వదలఁడు. ఇందు కీయకొనక నాకుఁ దప్పుదుగాని, వృథాకష్ట

మెంచులకుఁ జేయవలయు; నాకయుక్తిఁ బన్నెదను. (ప్రకాశముగ) దేవా! మనయూరిలో నున్న పెద్దశెట్టిగారికి వేయిరూప్యములు నే బాకీయుంటి, నందుల కాయనగా రిపుడు రూప్యములఁ దెమ్మని యింటి ముందు పీనుఁగువలెఁ బస్తుపడుకొనియున్నాఁ, డెచటనైనఁ దెచ్చి యాయనకిచ్చి యిపుడే వచ్చెదను. ముందు మీ రుభయులు జను చుండుఁడు.

క్రూర—(తనలో) ఆఁ! ఇదియా నీబెట్టు. మంచిది. (ప్రకాశ) ఓయీ! నీ వీధన మెచట తెచ్చెదవు?

వీర—ఎచట దొరికిన నచటనే.

క్రూర—ఎచట దొరుకును? వీధిలో నెవరైనఁ బాఱవేసి కొనిననా?

వీర—అటులు సులభముగ నాయట్టివానికి లభించునా? కాని యెవరిదగ్గరనైనఁ దీసికొని రావలయు.

క్రూర—ఎవరిదగ్గర?

వీర—ఎవ్వ రిత్తురో వారిదగ్గరనే.

క్రూర—ఇదివర కెవరినైన నడిగియుంటివా?

వీర—ఆశెట్టిగా రెపుడైన మా యింటిముందు పస్తుపడుకొని యున్నఁగదా, నే నీవఱ కెవరినైన నడుగుటకు!

క్రూర—సరే, బాగుగనున్న దిపు డెచటి కేగెదవు?

వీర—రూప్యము లిచ్చువారి కడకు.

క్రూర—ఇదివఱ కెవ్వరి నడుగ లేదంటివిగదా?

వీర—అడుగలేదన్న నే నెవరి నడుగఁగలను?

క్రూర—ఎవరి నడుగనిదే లేదను టెట్లు?

వీర—లేదనక తప్పునా?

క్రూర—నీ కెట్లు తెలియును?

వీర—మనస్థితి యూరివారికెల్లరకు విశదమేగదా?

క్రూర—సరే! నీ విప్పు డెవరి నడుగఁ దలచితివి?

వీర—ఇంక నెవరి నడిగిన నేమి లాభము?

క్రూర—(తనలో) వీనియుక్తి నే మొదటనుండి యెఱుగుదును.

ఇపుడు ధన మీాయకున్నఁ జెప్పినమాట సరిగా వినఁడు. నేఁ దలఁచిన కార్యము గట్టెక్కినఁజాలు గాని వేయిరూప్యము లేమిలెక్క? రాజ్యమే నాదికదా. (హార మొకటి తీసి వీరపాలునితో) మిత్రమా! యీా మణిహార మీా వేయిరూప్యములకు సరిపోవును. గాన త్వరితముగ నిచ్చిరమ్ము.

వీర—(హార మందుకొని తనలో) నా యుక్తిఫలించినది. (సంతోషమున బోవును)

క్రూర—శూరపాలా? శీఘ్రముగ నీ వేగి యీాయుధము లాయత్తపరుపుము.

శూర—చిత్తము (అనిపోవును)

క్రూర—(నిష్క్రమించును)

శూర—(మరలఁ బ్రవేశించి) ఆహా! ఏమి యీాధనమహిమ!

తే గీ. తనువునైన విడువనొప్పు ♦ కొనునుగాని
ధనముఁ గలనైన విడ నొప్పు ♦ కొనఁ డెవండు
ఈతఁ డిపుడిట్టె శ్రీరంగ ♦ నీతు లాడి
విత్తముం గొని పనిఁజేయ ♦ వెడలినాఁడు.
ఇసీ! ఈపాపిధనము—

సీ. తలిదండ్రు లన్నద ♦ మ్ములగాని దారాసు
తులఁ గానీ జంపింపఁ ♦ గలదు ధనము
దేశదేశమ్ములఁ ♦ ద్రిప్పి సకలవేష
ములను వేయింపఁగాఁ ♦ గలదు ధనము
కూటసాక్ష్యములకుఁ ♦ గొంకక న్యాయస
భలలోనఁ బొంకింపఁ ♦ గలదు ధనము
ఏమియు నెఱుఁగని ♦ హీనచిత్తులకడఁ
గొలువుండగాఁజేయ ♦ గలదు ధనము

తే. గీ. విరివిగా వేదకన్యాన్న ♦ విక్రయముల
నలుపగా బుద్ధి గలిగింపఁ ♦ గలదు ధనము
తథ్యమగు ధనమూాల మి ♦ దంజగత్త
టంచు వినునీతి యన్నిటి ♦ న్మించు ధనము.

(నిష్క్రమించును)

3 వ రంగము: అంతఃపురము.

(కమలారాజ్ఞి, కీరవాణి యను చెలి ప్రవేశము)

కమ—(చేతులు జోడించి)

చ. పరమదయానిధే పతిత ♦ పావన చక్రధరాదిదేవ భా
స్కరశశినేత్ర రాత్రిచర ♦ కంఠవిలుంఠన మోహనాంగ శ్రీ
ధర వనమాలి భూరిభవ ♦ తాపనివారణ విశ్వరూపసుం
దర చరణారవిందయుగ ♦ తాపసరంజన పాహి పాహి మాం.

చెలీ! నే డేలకో నామనంబు కడుఁ జంచలంబై భయావృతమై యున్నయది. కడచినరాత్రి చెప్పరాని దుస్స్వప్నంబు గంటి. దుస్స్వప్నదోషపరిహారార్థము నిదురింపవలయునని యెంత ప్రయత్నించి నను నిదుర వచ్చినదికాదు. కుడికన్నేలకో యదరుచున్నది. ఈ హేతువున మాకేమి యిక్కట్టులు గలుగఁబోవునోయనుభీతిచే శ్రీ హరిని నుతింపుచుంటి, మాసర్వభారము లా భగవంతుఁడే వహించి రక్షించుఁగాక.

కీర—అమ్మా! కల యనఁ గల్లయనుట వినలేదా? వాత పైత్య శ్లేష్మముల తారతమ్యమున శరీర మపుడపు డదరుటలుజనులకు సహజమని తా మెఱిఁగినదియే. మఱల మనంబున కనుమాన మేల? మీకీ భయమేల? మీరనిన ట్లా సర్వేశునిపై మనంబు నిలిపి సుఖ ముండుఁడు. కాని యొకానొక సమయంబున మాత్రము,

తే. గీ. స్వప్నముల శకునంబుల ♦ జనుల కిలను
భావిఫలసూచనలుఁ దెలు ♦ పంగఁబడును
గాని తమదగు ప్రారబ్ధ ♦ కర్మమెట్టు
లైన ననుభవింపక తప్ప ♦ దనుట నిజము.

కమ—కీరవాణీ! నీవుపన్యసించిన నీతి మెచ్చఁదగినది. కాని నేఁడింత వఱకు నా నాథుఁడు రానికారణ మేమైయుండును?

కీర—అమ్మా! మనవీఁటంగల లోభగుప్తుం డను వైశ్యుని కూఁతును క్రూరసేనులవారు చెఱుపఁదలఁపడిన, విడిపించుటకై తండ్రి మొదలగు వారు చన వారి నందఱేఁ జావమోదినారఁట.

అట్టి యువరాజుగారి దుండగమును మహారాజుగారితో మొరబెట్టు కొన లోభగుప్తుఁ డేగుచుండ నేఁ జూచితి.

కమ — హరిహరీ! ఎట్టి దుష్టబుద్ధి యగుచున్నవాఁడు! మా కెప్పుడును,

తే. గీ. క్రూరసేనుఁ డేనాఁడు మ ♦ ద్గుణము విడిచి
ధర్మమార్గానుగామియై ♦ తనయులట్లు
ప్రజలఁ జూచునోయని చింతఁ ♦ బడుచునుందు
మీశ్వరునిఁ జింతసేయుచు ♦ నీంద్రులట్లు.

అయ్యయో!

ఉ. ఏగతి నా మఱఁదికి న ♦ శించునో దుష్టగుణంబులంచు నా
నాగతుల న్విచారము మ ♦ నంబుఁ గలంప హితంబు నెంతయో
బాగుగ బోధఁజేయుదు ము ♦ పాయముతో వినఁడు-

కీర — ... ... ఏల తా వినున్
లాగుచుఁ గట్టుగట్టినఁ దొ ♦ లంగునె వంకర కుక్కతోఁకకున్.

కమ — నిజము. తా నెట్టివాఁడైన నేమికాని,

చ. తనను గుఱించి లోకులు వి ♦ దారుణబాధితులౌచునుండి రం
చు ననుజుఁ డెన్నినాళ్ళకును ♦ క్షుద్రగుణంబుల వీడకుండె నం
చనయముఁ బాలుపోవక ధ ♦ రాధిపుఁ డక్కట గోయి నూయి మ
ధ్యను వసియించుమానవుని ♦ యట్టులఁ జింతిలుచుండుఁ దా మదిన్.

నిదురఁబోవుచున్నను నానాధుఁడు సోదరుని గుఱించి కలవరిం పుచు వ్యసనపడుచుండును.

కీర — యాదవకులమున ముసల ముద్భవించినట్లు క్రూరసేనుల వా రీవంశమున జన్మించి పూర్వులకీర్తినిఁ జెఱచుచున్నారు. తా మిందులకుఁ జింతిల్లి చేయున దేమి? అదిగో మహారాజుగారు రానే వచ్చుచున్నారు.

కమ — (చూచి యచ్చెరువున) చెలీ యదేమికారణము!

తే. గీ. కళల శోభిల్లు నాప్రాణ ♦ కాంతు మోము
కాంతిబోయి చింతిలుచుంట ♦ గాననయ్యె
కువలయానందసంధాయ ♦ కుఁడగు పూర్ణ
చంద్రుని న్మబ్బుగప్పిన ♦ చందమునను.

కీర—ఏకారణమైనది యిపుడే తేలఁగల దిఁక నేనేగుచున్నాను. (పోవును)

[ఉదయసేనుఁడు దుఃఖముతోఁ బ్రవేశము.]

కమ—(లేచి) ప్రాణేశ్వరా! నమస్కరించుచున్నదాన.

ఉద—(ఊరకుండును)

కమ—నాథా! మీ రిట్లు దీనవదనులై యుండుట కేమి కతము?

ఉద—(ఊరకుండును)

కమ—(భయమునఁ దనలో) ఏమి యీవింత! యెంతకష్టసమయంబులనైన, నెంత చింతిలుచుండిననైన, నన్నుఁ గాంచినతోడనే యెంతయో ప్రేమించు నానాథుండు నేఁ డిట్లు పిలిచినను బలుకక కన్నెత్తియైనం జూడక చిన్నవోయి యున్నవాఁడు. కారణ మేమైయుండునో కదా! (ప్రకాశముగ) నాథా!

సీ. పరిపంథియూథంబు ♦ పురి చుట్టుముట్టిన
స్థితిఁజూచి యింత చిం ♦ తిలఁగ లేదు
తలిదండ్రులుం బంధు♦గులుఁ జచ్చురీతిఁ గ
న్నులఁ జూచి యింత చిం♦తిలఁగ లేదు
తనయుఁడుఁ బుత్రిక ♦ మనకుఁ గల్గనినాఁడు
కలనైన నింత చిం♦తిలఁగ లేదు
తమ్ముని పెద్దండ♦గమ్ము నఁ బొరులు
గలఁగిన నింత చిం♦తిలఁగ లేదు

తే. గీ. అత్యధికకష్టములు గల్గి ♦నపుడు మీర
లిట్లు చింతిల లేదు నేఁ♦డేమికత మ
హా! యనుచు మది కడుఁ దామ♦రాకుపైని
జలముగతిఁ జలించుచునుండెఁ దెలుపుఁ డింక!

ఉద—దేవీ! యేమని తెల్పుదును?

మ. చెలికాఁ డాత్మసముండు సద్గుణుండు మ♦చ్చింతాపహారుండు ని
శ్చలభక్తిన్మనసేమ మారయుచు రా♦జ్యంబేలు ధీమంతునిం
ఖలుఁడౌ క్రూరుఁడు చంపె నేమి పలుకం♦గాలేక యిట్లుంటి, హా!
తలఁగోయంబడు మొండె మట్లయితిఁ గాం♦తా! యింక నేమున్నదే.

కమ—అమంగళంబు ప్రతిహతమగుఁగాక! ఎంతకష్ట మెంత కష్టము. నానాథుఁ డెంత యధైర్యము నొందినాఁడు? ఇందు కేమి సేయుదు! కటకటా! నా కీవార్త కర్ణకఠోరంబై హృదయభేదన మొనర్చుచున్నను,

తే. గీ. భర్త చింతానిమగ్నుఁడై • పరఁగుచున్న
సమయమున నట్టిచింతలు • సమసిపోవు
నటుల సేయఁగఁదగును కు • లాంగనలకు
వినమె కార్యేషు మంత్రియం • చనెడు పలుకు.

అట్లగుచే నాభర్త కీ దుఃఖ ముపశమింపఁజేయుట నాకిపుడు కర్తవ్యము. (అని యుపచరింపుచు) నాథా! యూరడిల్లుఁ డూరడిల్లుఁడు.

ఉద—ఇంకెక్కడియూరట, నాతమ్ముఁ డొనర్చిన మేలిది యొకటే యనుకొంటివా?

కమ—(సంభ్రమమున) ఇంక నేమున్నది?

ఉద—అయ్యో! ఎఱుఁగవా?

చ. అతులమహాబలుండు ఘనుఁ • డాహవతాండవకేళిభీముఁ డు
ద్ధతధృతిశౌర్యవంతుఁడు వి • దారితశత్రుఁడు విక్రమాఢ్యుఁ డ
ద్భుతవరతేజుఁడై తగు చ • మూపతిని న్వధియించె, నింక నా
స్థితి నడుగంగ నెక్కలను • దీసినపక్షివిధంబు గాదొకో?

కమ—కటకటా! ఎంతటి దుర్వార్త వినవలసివచ్చెను. ఇంక నానాథుని మనం బెట్లు స్థిరపడుతును. (రాజుతో) జీవితేశ్వరా! ఎట్టి యాపదలు వాటిల్లిన నింత ధృతిసెడి యమంగళవాక్యములంబలుకుట తమబోటి శూరుల కుచితమా? సర్వజ్ఞులగు మీ రెఱుఁగని ధర్మములు గలవా?

తే. గీ. సైన్యనాథుఁ డమాత్యుండుఁ • జచ్చె ననుచుఁ
జింతిలఁగనేల యీ సర్వ • జీవచయము
వేలు పుట్టుచుఁ గిట్టవే • వివిధగతులఁ
బరఁగ జాతస్య మరణం ధ్రు • వ మన వినమె.

ఒకరికి మాత్రము శాశ్వతమా! యెప్పుడో యేసమయమున నో యెవ్వరి కేనిఁ జావు తప్పదని మీ రెఱుఁగరా?

ఉద—దేవీ! యెప్పటికేని చావు తప్పనిమాట వాస్తవమే యైనను, అన్యాయముగఁ జూచుచుండఁగనే గొంతులు గోయుచుండ నెట్టి మహనీయులకైన నిట్టి నీతి స్మృతికి వచ్చునా? ఇంతలో సేనానాయకామాత్యులఁ జంపిన నాసోదరుఁడు నన్నుమాత్ర మిఁకఁ జంపకతప్పునా?

కమ—నాథా! యటులేల జరుగును? ఈయక్షీలోక్తు లేటికిఁ బ్రస్తరించెదరు?

ఉద—అయ్యో! ఇంతకన్న నక్షీల మేమున్నది? నాప్రాణ సమానులగు నమాత్యచమూపతు లంత మొందినపిమ్మట తాయినైనే జీవించుటయుఁ దుచ్ఛమే. నాతమ్ముఁ డొకవేళ నను జంపకున్నను నేనైన జీవముల విడుచుట నిశ్చయము.

కమ—మనోహరా! అమాత్యచమూపతులు ప్రాణసమానులు గాక యన్యు లగుదురా? ప్రియముగలవా రంత మొందినచో వారితోఁగూడ జీవముల విడుతురా? ఇది యెక్కడి విపరీతధర్మము?

సీ. దైవసమానులౌ ♦ తలిదండ్రులు గతింపఁ
దనయు లుండుటలేదె ♦ ధరణిలోన
తమతో సమానులౌ ♦ తమ్ము లంతమునొంద
నన్నలు బ్రతుకరే ♦ యవనిలోన
తనప్రాణమే యని ♦ తలచుఁ బ్రాణేశ్వరి
పడిపోవ నుండరే ♦ భర్తలు భువి
తమకడుపునఁ గన్న ♦ తనయులు మృతినొంద
జననీజనకు లిల ♦ మనుటలేదె

తే. గీ. అంతియేకాక తమవార ♦ లరగి రనుచు
వారితో నేఁగఁగలరెవ్వ ♦ రెవ్వరైన
వృక్షశాఖలు నశియించినా ♦ వృక్షము నశి
యించిపోనె మఱలఁ జిగు ♦ రించుఁగాని.

ఉద—నీ వుపన్యసించిన నీతి లోకభ్రాంతి పీడనివారికిఁగాని తదితరులకు బనికిరాదు. అయ్యో! యెట్టిగోలవు! నిర్దోషులైనప్రతాప

ధీమంతుల నిష్కారణముగఁ జంపివేసిన నాతమ్ముఁడు పాలివాఁడ నగు నన్నుఁ బ్రాణములతో విడుచుటకల్ల. ఏల యన?

తే. గీ. కమలనాభుని మించు ర - క్షకుఁడు లేఁడు
స్నేహితుని మించు చుట్టమి - క్షితిని లేఁడు
సద్గురుని మించు సుఖ మిచ్చు - జనుఁడు లేఁడు
క్రూరుఁ డగు సోదరుని మించు - వైరి లేఁడు.

వాఁడొకవేళ నన్నిపుడు దయదలఁచి విడిచినను నాకీ సకల కష్టదాయకమైన భూపరిపాలనమునందిచ్ఛలేదు. ఎట్లైనను ప్రాణములఁబాసి పరలోకసుఖుఁడ నయ్యెదను.

కమ—(భయదుఃఖములతో) అయ్యో, నాథా! తమ కే నెంతని చెప్పఁగల సమర్థురాలను! పాపము లన్నిటఁ జేసుకొన్నవి. పంచ మహాపాతకములనియు, వానిని మించిన దాత్మహత్యాపాతకమనియుఁ బెద్దలనుచుండ మీ కిఁకఁ బరలోక మెట్లు లభింపఁగలదు? అదియు గాక దైవముఁ బతియు, గతియు నని స్థిరముగ నమ్మియున్న మీ యీసేవకురాలి కేమిగతిఁ జూపెదరు? విద్యాబుద్ధుల యందైన నారి తేరక పడసార మైదువత్సరము లుగలిగి ముందు మనకుగతులఁగల్పింప నున్న తారా కనకసేనుల కేమి గతిఁజూపెదరు? అకటకటా! వికలమనస్కులై యిట్లేల పల్కెదరు? తెలిసియో తెలియకయో యొక మనవిఁజేసెద. వినిన పిదపఁ గర్తవ్యమాలోచింపుఁడు.

చ. మతిచెడి భూమిపై బ్రతుకు - మానిన నేమి ఫలంబు కల్గు? నీ
క్షితి మనసూనుఁడౌ కనక - సేనున కర్పణఁజేసి యా రమా
పతి నెదలో స్మరించుచు స్వ - భావముగా మృతినొంద నిచ్చు న
ద్గతినతఁడే, దయామయుఁడు - గాఁడొకొ యీశ్వరుఁ డెంచి చూడఁగన్.

కావున మీ కతిభారముగఁ గన్పించెడి యీ భూమిని మన కుమారున కప్పగించి యే వనగిరిగుహాలలోనో వసించి హరిని స్మరింపుచుఁ గాలము గడుపుచుండుట యుక్తమని నే నూహించెదను.

ఉప—(తనలో) ఆహా! ఇట్టివి కదా కులాంగనలలక్షణంబులు!

తే. గీ. భవవరుఁడు వికలతఁ జెంది • ధైర్యహీనుఁ
డై చతికి నీతి బోధించి • యమలమార్గ
వర్తనుఁగ నొనర్చు సుగుణ • వనిత, నీట
నావ నడిపెడు చుక్కాని • నరుని యట్లు.

(ప్రకాశముగ) ప్రాణేశ్వరీ! నీవు బోధించిన హితము బహు యుక్తమైనది. ఇంక నాయందున్న సర్వభారములు కనకున కః గించెదను.

[తారా కనకసేనులు ప్రవేశము]

తారా-కన—జననీజనకులారా! వందనము లొనర్చెదము.

ఉద-కమ—చిరుతలారా! మీకు శుభం బగుంగాక!

తార—(పరికించి) పూజ్యులైన మా తలిదండ్రుల కింత చింత వాటిల్లినది?

ఉద—తండ్రీ! కనకసేనా! ఇటు రమ్మా.

కన—(శోక కోపముతో) జనకా!

క. మనసేనాని నమాత్యుని
ననుమానము లేక చంపె • నఁట క్రూరుఁడు నీ
యనుజుఁ డని విడువఁ బాడియ
కును బాల్పోసిన విధం బ • గుం దెలియవొకో.

ఉద—(కన్నీరుతో) కుమారా! పిట్టపిడుగువంటి యీవార్త కెవ్వ రెఱింగించిరి?

కన—ఈ మాయప్పవలన వినియుంటిఁగాని మీ రాదు నేల మన్నించి విడిచితిరి?

ఉద—తనయా! నేఁటిసభను వానిఁ గారాగృహబద్ధుం జేసి నట్లు ప్రధానధీమంతుల కాజ్ఞ యొసఁగినాఁడ. ఆవార్త నెట్లాదు డలింగెనో నిర్దోషులగు నా ప్రాణసమానుల నింతలోనే యంత వ దించినాఁడు. తండ్రీ! అట్టివాని విడువక నే నెవరిచేతఁ బట్టి తెప్పి శిక్షింపఁగలను?

కన—అటులైనఁ దండ్రీ! చింతిలకుఁడు! ఆదుష్టు నెట్టి నుదయమగునరికి నేఁబట్టి కారాగృహబద్ధుం జేసెద.

ఉద—పుత్రా! పడసార మైదువత్సరముల బాలుఁడవు నీ వా దుష్టుని తెరవు పోకుము. ఎటులో యుపాయముగ వర్తించుట ముఖ్యము. అలవికాని వేళ నధికుల మనునది యక్కఱకు వచ్చునా? నీ వింక తారాసహితముగ శయనింపుము.

కన—(తనలో) ఇప్పు డిందుల కేమిమాటాడినను వలదని వారించును. ప్రస్తుతము మిన్నకుండి యుక్తిచే నాదుష్టుని బంధింప వేచియుండెదను. (ప్రకాశముగ) అప్పా! శయనింతము రమ్ము.

తార-కన—(శయనింతురు)

ఉద—ప్రాణేశ్వరీ! మిన్నువిఱిగి మీఁద బడినట్లు పెద్దనిద్దుర వచ్చుచున్నది. ఇంచుక నిద్రించెద. (శయనించును.)

కమ—(తనలో) అమంగళము ప్రతిహతమగుగాక! ఆహా! ఏమి యీదుర్దినము. నా నాథుడు నేఁడేది వచించినను నశ్లీలములే వెడలు చున్నవి. ఏమికీడు మూడనున్నదో కదా! ఓ జగద్రక్షకా! ఈశ్వరా! సదా నీవే గతియని నమ్మియున్న మమ్ము రక్షింపుము. [భర్తను జూచి] అక్కటా! నానాథుఁ డెంత తేజోహీనుఁడైనాఁడు. నానాథునిఁ జూచిన నా కేమో గుండె లవియుచున్నవి. ఉదయము నుండి యపశకునములు సూచించుచున్నందులకు సేనానాయకామాత్యుల మరణవార్త వినుటయే ఫలమయ్యె; నింక నెందుననో కుడికన్నదరుచునే యున్నది. ఏమి చేయుదును! నాకును నేఁ డేదో విపరీతముగనే నిదురవచ్చుచున్నది. కారణ మేమో యెఱుకపడదు. దైవ మేమిచేయ నుండెనో! (భర్తపదము లొత్తుచు) ఓదేవా! పరమేశ్వరా!

చ. పతితము నిన్నుచిత్తమున ♦ సంస్మరియింపుచునున్న మమ్ము నీ
గతి నలయింప న్యాయమొకో?♦ కావుము మాకడగండ్లు వాపి, శ్రీ
పతి! సకలాంతరాత్మ! నవ♦పద్మదళాక్ష! హరీ! మురారి! యో
యతిజనసేవ్య! సర్వసుర♦పావన! దానవగర్వభంజనా!

(భర్తపదములపై దల నిడుకొని పరుండును.)

క్రూర — (కత్తితోఁ బ్రవేశించి తనలో) శిక్షింపుమనిన మంత్రి యు, నన్నుఁ బట్టెదనని ప్రతినఁజేసిన సేనాపియు నంతమొందిరి. ఇంక నన్నుఁగూర్చి సదా విలపించెడి యా చేతగాని ప్రభు వేఁడి? (అని పరికించి పరుండియున్న యుదయసేనుం జూచి వీరపాల శూరపాలుర సంజ్ఞలచేఁ బిలిచి మెల మెల్లఁ జని సచివు లిరువురు కత్తుల భయంకర ముగ నెత్తి కమలా కనకసేన తారల చెంతను, తా నుదయసేనుని యెదపైఁ గూరుచుండి గొంతుగోయుట, కమల మొదలగువా రాహా కారము లొనర్ప సచివులు బెదరించుట! క్రమక్రమముగ యవని పడుట.)

ప్ర థ మాం క ము.


సంపూర్ణము.

"ఓన్లీడాటర్"

గ్రంథకర్త:-కోపల్లి వేంకటరమణారావుగారు.

ఈనాటకమును బెక్కునాటక సమాజములవారు హైదరాబాదు మొదలుకొ ఒరిస్సా జిల్లాంతరముఁ బ్రదర్శించినచోట్లనే ప్రదర్శించుచుఁ బేరుప్రతిష్ఠలుగాంచి మేలిమి బంగారమువంటి సాంఘిక నాటకము. ఇల్లాలును గోల్పోయి, తన యేక పుత్రిక ముఖముఁజూచుకొని యెటులనో జీవించుచున్న గోపాలరావుగారి యద్వి యమైన పుత్రికావాత్సల్యము యందుల నామె యతి బాల్యవైధవ్యమునకు వా లోలోన పడు సంతాపము, యామె సంగీతపు మేష్టరునిఁ ప్రేమించి వానినిఁ బెం చేసుకొనెదనని వెల్లడించునపుడు సంఘశృంఖలముమ దెంపలేక వారుపడిన మన వ్యథ, తుదకుఁ బిచ్చియెక్కి యావల తనకుమారితను వరించిన సంగీతపుమేష్టరు రక్షింపబడి తనపుత్రికా సౌఖ్యమే పరమావధిగా నెంచి యామెకు బహిరంగము ద్వితీయవివాహము చేసిన యొక గౌరవనీయుని కుటుంబ చరిత్ర. సుందరమ్మ సంగీ పుమేష్టర్ల ప్రేమ... అప్పలమ్మ సుందరమ్మను వేయికండ్లఁ గనుపట్టుచు నామె నా రోగ క్షేమములు తనవిగాఁబాటించిన దాసి. ఆమెభర్త వెంకటరెడ్డి-ఆ అప్పలమ్మ రహస్యముగా ప్రేమించుచున్న శంకరమను నొక దంభబ్రాహ్మణుడు-వానిభార్య గంగమ్మ-వీరందరినిఁ గథలో చొప్పించినవిధము సుమనోహరముగా నుండును. ముద్ర లొలుకు పండితపామర జనరంజకమగు సాంఘిక నాటకము.

వెల 1—0—0



ఓం

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాంనమః

అస్మద్గురుభ్యోనమః

కనక్తారా నాటకము



ద్వితీయాంకము



1 వ రంగము

కంచు—(ప్రవేశించి) ఆహా! ఏమి యీవిపరీతము! ఈ యర్ధరాత్రమున రాజుగారి శయనగృహమున నేదియో పెద్ద కలకలము జరిగినపిదప నాహాకారములు మెండయ్యె. హేతు వేమి చెపుమా? (యోచించి) ఏమియుఁ దోఁపకున్నది. ఇంతకుమున్న మహారాజుగారు తన సేనానాయకామాత్యులఁ గ్రూరసేనుఁడు చంపినాఁడని దీనులై దుఃఖింపుచు శయనగృహముఁ బ్రవేశించినారని సేవకాధిపుండగు సులోచనుండు నా కెఱింగించి చనియె. మఱల నింతలో నట్టి ఘోర మేమైనఁ బొసగియుండదుకదా? ఆ కలకలముఁ బట్టిచూడ నిశ్చయముగ మఱల నేదియో కీడు మూడినట్లే యున్నది. (ముందునకుఁ జూచి) అదిగోఁ బహారాబంట్రోతగు గిడ్డాఖాన్ పరుగిడుచు వచ్చుచున్నాఁడు. వానివలన నేమైనఁ దేటపడవచ్చును.

గిడ్డా—(ప్రవేశించి) యాఖుదా! యాఅల్లా! హాంకూ బచాదేవ్, బచాదేవ్, బచాదేవ్, (అని భయమున వంగివంగి సలాములు చేయును)

కంచు—(గిడ్డా వెన్నుఁదట్టుచు) (గిడ్డాఖాన్! నీ కేమి యాపద మూడినది? ఈ సంభ్రమ మేమి?

గిడ్డూ—(అదరిపడి) అరే అయ్యా! తేరే పాంవపడ్తాహుం మై లాచార్ హుం గరీబ్ హుం, మాఫ్‌కరో, నీదీజకర్కి-రాలేదు హంకుబచాదేవ్ నీకి హజార్ సలాం (మరిమరి సలాములుచేయును

కంచు—(తనలో) ఏమది! యీతఁ డిట్లు విభ్రమపడు చున్నాఁడు! ఇందుకుఁ దగిన హేతు వేదియో యున్నది. (ప్రకాశమ గిడ్డూ! నే నెవ్వరనుకొంటివి? నీ కీ విభ్రమ మేటికి?

గిడ్డూ—(వణకుచు) మహారాజ్! ఆప్ హంకూ ఖుదాలో, పెద్ద. మాబాప్‌లోటి బడా, భాయీ బంధూసే బెహా త్తర్. మే బేఖుసూర్ వున్నాఁడు. మాదీఖుసూర్కి మాపుసెయ్యండి. అ సర్దార్ ఖుహూర్ సేన్ మహారాజ్ వున్నాఁడని నిద్రాసేసినాఘూఁ హుల్కి-పడ్తాం.

కంచు—(తనలో) ఓహో వీఁడు నన్నుఁ గ్రూరసేనుఁడ భావించి నట్లున్నదే! నే ననుకొనినట్లు క్రూరునివలన మహారాజుగా కేదియో యిక్కట్టు సంభవం బయ్యేనేని తోఁచుచున్నది. (ప్రకా ముగ) గిడ్డూ! నేఁ గ్రూరసేనుడనుగాను; వృద్ధకంచుకిని. నీవే భయపడుచున్నావు? ధైర్యమవలంబించి నీతోట్రుపాటునకుఁ గార మెఱిఁగింపుము?

గిడ్డూ—(ఆశ్చర్యముతో) అఁ-అఁ-అరే (సురలఁ పారఁజూచి అరే కంచుడయా! నీకీ జూసీ మాంపానంవాఁడు పల్గిపోయినాడీ అరే అప్పటిసంది యెందుల్కి మాలుంసెయ్యలేదుబే. నువ్వు ముసి వున్నావ్ ఘానీ మాకీయెంతఘుబరాట్ సేసినావురే. (ఉలికిపడి) అ నవ్ యిఖ్డా యెందుల్కి నిల్సున్నావురే. ఖుహూర్‌సేన్ వాడువచ్చి నాకీ నీకీ ఖ త్తితో ఖంట్లంకి సఫాసేస్తాది. (దీనతతో) అరేభాయి మాకీ పానాబుగుల్ అయితావుండావ్. మాకీ జల్దీ బచాదేవ్ కంచుడయా.

కంచు—(వెన్నుఁదట్టుచు) గిడ్డూఖాన్ భయమునొందకుము కూరసేనుఁ డెచ్చట నున్నాఁడు? మనల నెందుకు చంపును?

గిడ్డూ—(మఱల నుల్కి-పడి) అరే! హానిక్-పేర్ మాముదు సెయ్యకే. హాస్పేర్ మాంపానంల పడ్తే మాజాన్‌వాఁడు ఔల్లిపోత

దిశే, నీకాల్కీ మొఖ్తాగాని ఆల్సెం సెయ్యక్కే జల్దీ భాగ్నా చెలోశే అయ్యా, చెలోశే.

కంచు—(తనలో) వీఁడింత భీతినున్నవాఁడే! ముందేమి దుర్వార్త వినవలసియున్నదో కదా! (ప్రకాశముగ) గిడ్డూ! ఏలనీకీ విభ్రమము? క్రూరసేనుఁ డిచ్చటికి రాఁడు. నేఁ జూచుచుండెదను కాని నీభయమునకు హేతు వేమో సవిస్తర మెఱుకపఱపుము.

గిడ్డూ—అరే! హెంత పిచ్చిమన్సి వుండావ్ జే. ఆవల్కీ మెల్లి మర్ఘాచూపోఁని ఘూసుండి అంతామాటా నీకీ యాలుం సేస్తాఁ ఘూవి యిప్డూ యిఫ్టూతోటీ జల్దీభాగ్నా చలోశే.

కంచు—గిడ్డూ! ఇదియు నొక మఱుగుస్థలమే. నీవు సందే హింపకుము, జనులు సదా నడుచుచుండెడిమార్గ మిదికాదు. ఇది పద్గ్రింథకాలక్షేపమున కేర్పడినస్థలము; క్రూరసేనుఁ డీస్థలమువరకు రాఁడు; ఒకవేళ వచ్చినను శిరోబాధ జనించి తిరిగి పోఁగలఁడు; నీ విఁక భయము మాని కారణ మెఱిగింపుము.

గిడ్డూ—(స్మృతి నభినయించి) హా, హా, నిజ్మ్, నిజ్మ్, మేం ఘూడా హాన్బయానికి మర్సినాం, హాహాహాహా యిప్పుడు బతీఁనాం.

[అని యొడలు సవరించుకొనుచుండును]

కంచు—గిడ్డూ! చెప్పవేమి?

గిడ్డూ—ఏఁంటి?

కంచు—కంచు—ఓహో మఱచితివా! అప్పటినుండి నే నేమడుగుచున్నాను?

గిడ్డూ—హా! హా! యేంకప్పాలయా? మేం పెందల్ఖాడా నాష్తాచేసి మా ఫారాఖోల్వీకివచ్చి కొంతసే ఫ్హారాసేసినాం. అఫ్డా మాకీ నిదరా దయ్యంవాడు ఖట్టినావ్. మేం పోగయా.

కంచు—తరువాత?

గిడ్డూ—తర్వాత ఖొంతసేపటీఁ అందర్ ఘుందర్ ఘూలం హిన్పడి, హులీఁపడి ఖన్నువానిఁ ఖులాయించి చూచినాం.

కంచు—చూచిన—

గిడ్డూ—(అదరిపడి) హాఁ! హాఁ! కంచుడయా! అటుసూడు అటుసూడు (అని మీఁదఁబడుచున్నాఁడు)

కంచు—(వెన్నుఁదట్టుచు) గిడ్డూ ! అచట నే
మవలంబించి కనులు విప్పి చూడుము.

గిడ్డూ—(కొంతతడవునకు నెమ్మదిపడి) అరే
యెంతఫిర్కీవాఁడు అయినాం (కంచుకితో) అరేకంచు
ఖన్నువానికి ఖులాయించి సూసినప్పు యేలాగా ఘన్న
రూర్ సేన్‌వాఁడు యిప్డూఘూడా హాలాగా ఘున్నడి హ
యెల్లిపోయినావ్ రే.

కంచు—మఱియేమిభయములేదు. శౌర్యము
దీయు లిట్లు జంకుట పరువుకాదు. ధీరుఁడవై తరు
జెప్పుము.

గిడ్డూ—(తనలో) హా మాదీఖులంవాఁడుచూ
అని మామీద వూస్తాడు ఘునకి బహుత్ హిక్మత్ సై
యే. (కంచుకితో) అరే కంచుడయా ! నీకీ ఖుదాపరీ
మేంఖన్ను వానికి ఖులాయించి సూసీతలీకి ఆఖురు
తల్వార్ సేల్తా పట్కోని ఆని కన్దాఅంతా రక్తం సేసా
హేబ్ జుట్టు పట్కోని, పెద్దా రాచ్చాసిలాగా ఘుంజా

కంచు—హా ! పాపము శాంతించుగాక. అహ
మహారాజా ! నీ కెట్టి దుర్మరణము తటస్థించెను.

సులో—(ప్రవేశించి) ఎవరిచట ?

గిడ్డూ—(అదరి కంచుకిపైఁబడి) అరే, కంచుకి
చుడయూ అరే ! అల్లా మైమర్గయా ! మర్గయా కంచు
బచావ్ బచావ్ !

కంచు—(సులోచనుఁజూచి గిడ్డూతో) గిడ్డూ
తత్తరించెదవు ? ఇతఁడు సేవ కాధిపుఁడగు సులోచ
యుందకుము. నీ వటు కూరుచుండుము. మహారాజ్ఞిగ
తెలిసికొందము. (సులోచనునితో) సులోచనా ! ని
కపరిమిత భయ ముత్పన్న మగుచున్నది. అంత
గుశలమా ?

గిడ్డూ—అరే కంచుడయా ! మాపానంవా
పోయినావ్, జరా దేఖో అయా ?

కంచు—(వెన్నుఁదట్టుచు) గిడ్డూ ! అచట నేనున్నది ! ధైర్య మవలంబించి కనులు విప్పి చూడుము.

గిడ్డూ—(కొంతతడవునకు నెమ్మదిపడి) అరేబాప్రే ! మేం యెంతఫిర్కీవాఁడు అయినాం (కంచుకితో) అరేకంచుడయా ! మేం ఖన్నువానికీ ఖులాయించి సూసినప్డు యేలాగా ఘప్పడినావ్. అఖు రూర్ సేన్ వాడు యిప్డూఘూడా హాలాగా ఘప్పడి మాది జాన్ వాడు యెల్లిపోయినావ్ రే.

కంచు—మఱియేమిభయము లేదు. శౌర్యముగల మహాత్ము దీయు లిట్లు జంకుట పరువుకాదు. ధీరుఁడవై తరువాతి సంగతిఁ జెప్పుము.

గిడ్డూ—(తనలో) హరా మాదీఖులంవాడుచూస్తే అఖ—ఘూ అని మామీద వూస్తాడు ఘునకీ బహుత్ హిక్మత్ సే రహ్నా చాహి యే. (కంచుకితో) అరే కంచుడయా ! నీకీ ఖుదాపరీకాసూసీ సెప్తాం, మేంఖన్ను వానికీ ఖులాయించి సూసీతలీకీ అఖురూర్ సేనువాఁడు తల్వార్ సేల్లా పట్ఖోని ఆని కస్తాఅంతా రఖ్తం సేసోకీనీ, రానీసా హేబ్ జుట్టు కట్ఖోని, పెద్ధా రాచ్చాసిలాగా ఘుంజుకొవస్తుండాడురే.

కంచు—హా ! పాపము శాంతించుగాక. ఆహా ! ఉదయసేన మహారాజా ! నీ కెట్టి దుర్మరణము తటస్థించెను.

సులో—(ప్రవేశించి) ఎవరిచట ?

గిడ్డూ—(అదరి కంచుకిపైఁబడి) అరే, కంచుడయా అరే; కం చుడయా అరే ! అల్లా మైమర్గయా ! మర్గయా కంచుడయా ! హాంకు బచావ్ బచావ్ !

కంచు—(సులోచనుఁజూచి గిడ్డూతో) గిడ్డూ ! ఏల యిట్లు తత్తరించెదవు ? ఇతఁడు సేవకాధిపుఁడగు సులోచనుఁడు. భయ మొందకుము. నీ వటు కూరుచుండుము. మహారాజ్ఞిగతి యేమైనదో తెలిసికొందము. (సులోచనునితో) సులోచనా ! విన్నుఁజూడ నా కపరిమిత భయ ముత్పన్న మగుచున్నది. అంతఃపురవాసులకుఁ గుశలమా ?

గిడ్డూ—అరే కంచుడయా ! మాపానంవాడు వున్నావ్ పోయినావ్, జరా దేఖో అయా ?

సులో—గిడ్డూ! యేల నీ కీభయము? అటుకూరుచుండుము.

గిడ్డూ—(కోపముతో) అరే నీకియేం ధున్నలాగా వున్నావ్.

కంచు—సులోచనా! భీతవార్ధిలోఁబడిన నాచిత్తముందరిజేర్పుము.

సులో—తాతా! చెప్పున దేమికలదు. వరితావధీమంతు లంత మొందిన దిదివఱకే నివేదించి యుంటిఁగదా?

కంచు—అవును. ఇపు డిపుడే మహారాజుగారి మరణసూచనయు నీ గిడ్డూవలన విన్నాను. కాని వివరముగ తెలియలేదు.

సులో—వివర మేమున్నది. అమాత్యచమూపతుల సద్గుణములఁ దలచుచు సతీపతులు కొంతతడవు విలపించి దేహములు మరచి నిదురించుతఱిఁ గ్రూరసేనుఁడు—

గిడ్డూ—అరే! నీకీవలాంగ్వాన్నే స్రేకురా. మాకీఘుండల్ వల్గులది.

కంచు—గిడ్డూ! యూరకుండుము.

సులో—తాతా! ఆ ఘోర మేమని తెల్పుదు!

తే. గీ. శివుఁ డొసంగిన ఖడ్గంబుఁ ♦ జేతఁబట్టి
ద్రోణి తున్మె దు్రపదపుత్త్రు ♦ తలను తొల్లి
యటులనే ఖడ్గధారియై ♦ యన్న శిరముఁ
గోసె నిర్దయచేత నా ♦ క్రూరుఁ డకట!

గిడ్డూ—(భయమున దనలో) సచ్ హువుంగా శై.

కంచు—అయ్యయ్యో! ఉదయసేనమహారాజున కింతటి దిక్కుమాలిన దుర్మరణము తటస్థించెను!

సులో—తానంతటంబోక పతివ్రతామతల్లియగు కమలాదేవిని-

తే. గీ. చేతితో శిరోజంబులఁ ♦ జిక్కఁబట్టి
ఘోరముం చేద్వఁగా నీడ్చి ♦ భూమిమీఁదఁ
జలముచే వేణిఁబట్టి దు ♦ శ్శాసనుండు
ద్రౌపదిని వెత కిడ్చు లె ♦ ఱుంగుదోఁవ.

గిడ్డూ—అరే! ఫిర్ ఫిర్ అదేమాటసెప్తా. పానముంటె బల్సుకూర దినవచ్చునని తెలంగిసెప్తార్, యిఖ్యా మాకి యిప్పుడు పనియేం. ఘుర్కుజాకర్ బచ్చేకచ్చేమే పడుంగా. (నిష్క్రమించును)

కంచు—అయ్యయ్యో! ఆ సాధ్వీతిలక మా దుష్టాత్మునకే మపకారము చేసియుండును?

సులో—తక్కినవా రందఱుమాత్ర మేమిచేసిరి?

కంచు—హా! కమలాసాధ్వీమణి! నీవుకూడ నీ నాథునిఁ జేర వరగితివా?

సులో—అయ్యో! అటులే జరిగిన నింతవిషాద మేల?

కంచు—అటులకా కింకేమి చేసినాఁడు?

సులో—ఆదుర్మార్గ మెట్లు వచింతును?

క. ద్రౌపది సింహబలునిచే
భూపుత్రి దశాస్యుచేత ♦ మును నెంతలకై
తాపంబు నొందిరో? నేఁ
డావగిదిన క్రూరుచేత ♦ నాపెయుఁ జిక్కెన్.

వాతావధూతంబైన పతాకంబుచందంబున, మరిలోఁదవిలిన హరిణంబుపోల్కి నవదమై విలపించుచున్న నట్టిఘోరముఁ జూచి భరింపలేక నీ కెఱిఁగించుట కేతెంచితి.

కంచు—హా తల్లీ! పరమసాధ్వీమతల్లీ! నీ కెట్టికష్టములు సంప్రాప్తించినవి! ఆ యవ్యక్తపు బ్రహ్మదేవుఁడు—

తే. గీ. ధరను ధర్మాత్ములను యశో ♦ ధనుల ఘనుల
కష్టములపాలుఁ గాఁగను ♦ సృష్టిజేయు
దుష్టవర్తనులకు నేమి ♦ దుఃఖమీఁడు
వినమె పాపీచిరాయు వం ♦ చనెడు నీతి.

సులో—ఇందునసే కాఁబోలు, నావిధికి గుడిగుండము లేకపోయినది.

కంచు—ఏదియెటులైననేమికాని యిపుడా మెకష్టము లెవరుతప్పింతురు?

సులో—నరేకాని తాతా! పూజ్యులైన జననీజనకుల గర్భమందునను, సుగుణఖని యగు నుదయసేన మహారాజునంతటి యగ్రజునితోడను ఈ దురాత్ముఁడగు క్రూరసేనుఁ డుద్భవించుట వింతగా నున్నది.

కంచు—సులోచనా! ఎంత వెఱ్ఱివాఁడవు?

తే. గీ. అధములకుఁ బుట్టుదురు యోగ్యు ♦ లైన సుతులు
ముండ్లచెట్టులకు గులాబి ♦ పూవుకరణి
అనఘులకు బుట్టుదురు హీను ♦ లైన సుతులు
అమృతజలధియందును హాలా ♦ హాలముకరణి.

[తెరలో]

తే. గీ. ఎచటి కేఁగెదు విడువ నే ♦ నింక నిన్ను
నెవ్వఁ డడ్డుపడెడువాఁడు ♦ పువ్వుఁబోఁడి!
నేఁ దలంచినపని వృథా ♦ కాదు సుమ్ము
ఖగపతికిఁ జిక్కు-సర్పంబు ♦ గదలఁగలదె?

కంచు—(ఆలకించి వేగిరపాటుతో) ఏమిదీ?

సులో—(ముందుకుఁ జూచి) ఆహా! పులినోటఁబడి తప్పించుకొనులేఁడి చందంబున నుదయసేనభూపతిపట్టమహిషి యదిగో! క్రూరుని బారినుండి తప్పించుకొని పోవుచున్నది. ఎచటి కేగఁగలదు? ఎవ్వ రడ్డుపడఁగలరు?

కంచు—ఆక్రూరున కోపాటించి తప్పించువాఁ డింక బుట్టి రావలసినదే. ఆతల్లి పాతివ్రత్యమే యామెను రక్షించుఁగాక. సులోచనా! మనమిట నున్నఫల మేమి? పోయిశక్తికొలది యోచింతము రమ్ము.

(నిష్క్రమింతురు.)

౨వ రంగము:—సముద్రతీరము.

కమ—(ప్రవేశించి) ఓ దీనదయాపరులారా, ఆర్తరక్షకులారా, భూతదయాళులారా—రక్షింపుఁడు. రక్షింపుఁడు.

సీ. సురలార మునులార ♦ హరిసుధాకరులార
పాపరే క్రూరుని ♦ బారి మీరు
నరులార యో వన ♦ తరులార కరులార
పాపరే క్రూరుని ♦ బారి మీరు
హరులార శార్దూల ♦ వరులార గిరులార
పాపరే క్రూరుని ♦ బారి మీరు
తరులార కాంతార ♦ చరులార కిరులార
పాపరే క్రూరుని ♦ బారి మీరు
తే. గీ. పాపియై, నిద్రఁజెందు నా ♦ పతిని జంపి
నన్నుఁ జెఱఁబట్టఁదలచి తా ♦ నున్న వాఁడు

జంటపక్షిని గోల్పోయి ♦ చక్రవాకి
పొక్కుచున్న సరిం బెట్టు ♦ బోయభంగి.

అయ్యయ్యో! ఎంతవేడుచున్నను నొకరైన వచ్చి రక్షింపరైరి. ఆహా! దైవమా! నా కిట్టి యాపద ఘటింపఁ జేసితివి? శైశవమందు సైతమెట్టి జీవముల కేమాత్రమైన కీడొనరింపని నాకిట్టి డిట్టిగడువరాని యిక్కట్టులు కల్పించుట పాడియా? ఓ ప్రాణేశ్వరా! నా యీ యమానుషమును జూచి పరితపింపకుండ సోదరధర్మము విచారించినీ యనుజుండు నిన్నుఁ జంపుట నీ కొకవిధమున మేలొనరించుటయే. నీ సతి యీ గతి ననాథయై, యురిలోఁ దవిలిన శుకంబుచందంబునదుష్టుఁడగు క్రూరసేనుబారింబడి తప్పించుకొనుటకు దిక్కులేక పొక్కుచున్నది. శీఘ్రమే యేతెంచి మానుషమును కాపాడుము. ఎట్టిహీనుడైనను భార్య పరువిచేఁజిక్కి పరితపించుచుండఁ జూచి సహింపఁగలడా యిప్పుడు నీవేలవచ్చి రక్షింపవు? అయ్యో! యీనిర్భాగ్యురాలి కాపాటి భాగ్యమున్న నింకేమి కొదువ? నిన్నుఁ జంపిన నీయనుజుండు నన్నేల చంపక యిట్లు నిర్బంధింపఁజూచెనో! నిన్ను నీ యనుజుండు చంపుతఱి నన్నుగూడఁ దన ఖడ్గధార కెరచేసినచో నాకీ పరితాపము లేకుండుగదా! ఎట్టియాపదలఁ మూడినను, ఏసమయమందైనను, నిన్నొకగడియ యెడఁబాసి యుండఁగలనా! ప్రాణేశ్వరీ యని యేకాంతమున నన్ను బుజ్జగించినది మఱచిపోయి నేఁటికీ హీనుని బారింబడి మొఁడివై బ్రతుకుమని విడిచి చనితివా! అయ్యయ్యో! ఓభక్తరక్షకా! సర్వేశ్వరా! నన్నీదుష్టునిబారినుండి తప్పించియాపన్నరక్షకుండవను బిరుదు వహింపుము. ఓసర్వసాక్షీ! లోకచక్షూ! నీవైన రక్షింపుము. ఓసు హేంద్రాదిదివ్యులారా! మీరైన రక్షింపుడు. ఓ వనమృగములారా! దయ గలిగినచో మీరైన రక్షింపుఁడు. లేదా భక్షింపుడు. (సముద్రమును జూచి) ఓ సర్వజీవనాధారా! సముద్రుఁడా? ఎందఱి వేడిన నొకరైనరక్షింప రారైరి, ముంగొంగుధనమువలె నీవే నాకుఁ బ్రత్యక్షమై యున్నవాఁడవు. (నమస్కరింపుచు)

తే.

తే.

సీ. దశరథాత్మజునకు ♦ దారి సత్కృపఁ జూపి
వైదేహికడగండ్లు ♦ వాపి తీవు

బలమథనుని బారిఁ ♦ బడి యార్తిఁ జెందెడి
మైనాకునిం గాంచి ♦ మనిచి తీవు
అమృతంబు నిచ్చుట ♦ కాధారకుండవై
సురలు గెల్వఁగ దారిఁ ♦ జూపి తీవు
భగవంతుఁడు వికుంఠ ♦ పనికిఁ గన్యాదాన
మిచ్చి సత్కీర్తిచే ♦ నెనసి తీవు

తే. గీ. భువి నఖిలజీవనాధార ♦ భూతుఁడవయి
పలు తెఱంగుల నుతి కెక్కి ♦ ప్రబలి తీవు
కష్టములఁ బాపి నీలోనఁ ♦ గలుపుకొనుము
ఈశ్వరుఁడు భక్తునకు నైక్య ♦ మిచ్చినట్లు.

(అని సముద్రమునఁ బడఁబోవువఱకు క్రూరుఁ డడ్డము వచ్చి)

తే. గీ. ఎచటికేఁగెదు విడువ —(అని వెనుకటిపద్యముఁ జదువును)

కమ—(హా! యని క్రిందఁబడును)

క్రూర—తరుణీ! నీ నక్కజిత్తులు నే నెఱుఁగనని తలఁచితివా? ఇటు చచ్చినదానివలె భూమిపైఁబడిన నిన్ను విడుతు ననుకొంటివా? నీవు నిశ్చయముగ చచ్చినను విడువను.

కమ—(నెమ్మదిగ లేచుచు) హా! నాథ! ఎచట నుంటివి? ఈ క్రూరుని బారిఁబడిన న న్నుద్ధరింప రావేమి?

క్రూర—చెలీ! నీ నూతననాథుఁ డిచటనె యున్నాఁడు మన్మథుఁడను క్రూరుని బారిఁబడి పరితపించుచున్న నీనాథు నుద్ధరింపరావేమి? (పట్టుకొనఁబోవును)

కమ—(తప్పించుకొని తనలో) అయ్యో! ఇంకేమిసేయుదు? సముద్రమునఁబడి జీవములఁ బాయుదమనుకొన్నను దురదృష్టము సాగనీకున్నది. ఓ దయామయా! ఈశ్వరా! ముందేమిచేయనుంటివో కదా! ముందుగతి యెట్లున్నను ప్రస్తుత బంధవిముక్తికేమిదారి? (యోచించి, ప్రకాశముగ) అయ్యో! సదయా!

చ. గురువరుఁ డగ్రజుండు జన ♦ కుండు భయంబును దీర్చువాఁడునా
దరమున నోగిరం బిడిన ♦ దాతయుఁ దండ్రు లఁటంచుఁ జెప్పుచుం

దఃరుకద పెద్ద లింత మదిఁ ♦ ద్రోఁపదె తల్లి నటంచుఁ దల్లికి
న్బరమగువార లెవ్వ రిలఁ ♦ బాపముకాదె ? యముండు గాచునే?

ఇంతకు మించిన మహాపాతక మింకొకటికలదా ? నీ వెఱుంగని ధర్మము లేమి కలవు ?

క్రూర — సఖి ! నీ వనినట్లు నే నెఱుంగని ధర్మములు లేని మాట నిక్కువమే. నిష్కలుషమై నిర్మలమై నిరాక్షేపణమైయున్న నేఁ జెప్పు నుత్తమధర్మము నీబోటి మందబుద్ధులు నమ్మజాలరు. లోకమున సర్వజ్ఞులని సర్వశాస్త్రవిదులని యెన్నికఁగన్న వారలకే నీ యుత్తమమార్గ మించుకైనఁ బట్టువడదు. అందుచే శ్రమచేసి వారెన్ని చదువులఁ జదివినను ఛాందసు లనఁబడుచున్నారని వేఱుగ నన నేల ? నీవిపు డుపన్యసించిన గురుఁడు, అగ్రజుఁడు, కన్నతండ్రి, భయముదీర్చినవాఁడు, అన్నమిడిరక్షించినవాఁడు, నీయైదుగురుఁ దండ్రులని కదా నీ యభిప్రాయము ? ఎవ్వరో మతిపోయినవాండ్రు ప్రొద్దుపోక వ్రాసినపొత్తములు నీతిశాస్త్రములని, ధర్మశాస్త్రము లని త్రికరణశుద్ధిగా నమ్మి, తమ దేహసౌఖ్యములఁ బాడుజేసికొనుచు, మనస్సు పిచ్చికుక్కవలెఁ పరుపిడుచున్నను పైకిమాత్రము నలుగురికిఁ గనుపించునట్లు డంబముగ మహాత్మునివలె నటించుమతిభ్రష్టుల మాటలను నమ్మి నీ విట్లను టెంతయవివేకము ? ఇది పోనిమ్ము. పాపముకాదా యంటివే ! పాపమన నేమి ? పుణ్యమన నేమి ? ఎన్నఁడైన నీకనుల గని యుంటివా ? లేక యెందైన నేఁ జూచినానని చెప్పఁగవిని యుంటివా? యముండు గాచునా యనియునంటివి యముఁ డెవ్వఁడు ? పిచ్చిదానా ! ఇవియన్నియు దుర్భ్రమలు. జీవి నొకఁడు దండించువాఁడును, దయఁజూచువాఁడునుగూడ గలఁడా ? దేహమున్నంతవఱకు తన మనం బేదికోరునో దాని నేవిధముచేతనైన లభింపఁజేసికొని యనుభవించుటయే సుఖము. అది లభింపకుండుటయేకష్టము. కాని యింతకు మించిన విషయ మింకొకటి కలదా ? మఱియును నీవు చెప్పిననీతికి భిన్నముగవర్తించి సుఖించిన మహానుభావులు దేవతలలోను, మానవు

లలో నన్నట్లు నీవిపుడు నమ్ముకొనియున్న వెఱ్ఱిగ్రంథములలో ననేక కథలఁ జూపఁగలను. అందువిషయమై వేయేండ్లయిన విసుగులేక! యుపన్యసింపఁగలను. నిప్ప్రయోజనముగ నన్నలయింపక, మగువా కలసి మెలసి యుందము రమ్ము.

కమ—(తనలో) ఆహా! దైవమా! ఇది యెక్కడి యుపన్యాసము! ఎక్కడిమతము! నాకు గడువరాని యిక్కట్టులఁ దెచ్చిపెట్టితివికదా! (ప్రకాశముగా) అయ్యా సర్వజ్ఞుఁడవు. నీ యుపన్యాసార్థమును గ్రహింప నాఁడుదానను నాకుఁ దరమగునా, తండ్రీ! (యోచించి) ఐనను నీ వనినట్లు నే నొక ప్రశ్న నడిగెద నుత్తర మిచ్చెదవా?

క్రూర—ఇప్పటి నాయుపన్యాసములోనేనా?

కమ—అవును,

క్రూర—నిరభ్యంతరముగ.

కమ—ముమ్మాటికి సత్యమేనా?

క్రూర—ముమ్మాటి కననేల, వేయిమాటులకు సత్యమే.

కమ—(తనలో) పాపభీతి లేని యీక్రూరునకు సత్యాసత్యముల లక్ష్యమేమికలదు? అయిన నిట్లడిగిచూచెద (ప్రకాశముగ) అయ్యా! దేహ మున్నంతవఱకుఁ దనమనం బేది కోరునో, దాని నేవిధముచేతనైన లభింపఁజేసుకొని యనుభవించుటే సుఖమని యింతకుముందు పలికితివి?

క్రూర—అవును. అయిన నేమి?

కమ—క. నామది దేహసుఖముపై
నేమాత్రము లేదునీవ ♦ యిని నంతకు లే
దేమిటికి నన్ను విడువుము
కోమలిమది లేని సుఖము ♦ గూడునె ధరలోన్.

దేహభ్రాంతినే మానుకొనిన నావలన నీ కేమి సౌఖ్యము గలుగును? నీకుఁ దగినరసికతగల యావని నింకెవ్వతెనైనఁ గోరుట యుక్తము.

క్రూర—చెలీ! మంచిప్రశ్నమును జేసితివి. నీకు నాపైని భ్రాంతిలేనిమాట వాస్తవమే యనుకొనుము—

మ. నిదురం జెందినఁ దెల్వి నుండినను నీ ♦ నేత్రంబె నాచిత్తమిం
పొదవ న్గోరుచునుండు నే యితర బిం♦బోష్ఠిం గనుగొన్న నా
మది కేమాత్రముఁ గోర్కి పుట్టదు నినుఁ ♦ మానంగ నెట్లొప్పుదున్
హృదయంబేతరుణి న్వరించెడినొ యా ♦ యేణాక్షి యేరంభయా.

అట్లగుటఁ జేసి నాకోర్కెను మాత్రము నే నెట్లు నెఱవేర్చుకొనకుం దనో నీవే యోచింపుము.

కమ—(తనలో) అయ్యో! యీపాపాత్ముఁడు నన్నుసామాన్యముగ విడుచునట్లు తోఁపదు. హా! ప్రాణేశ్వరా! నీయర్ధాంగి కెట్టి కష్టములఁ జూపిపోతివి? (ప్రకాశముగా) అయ్యో! యీదీనురాలినేల నిర్బంధించెదవు? నీవునన్ను గోరుటకు నాయందంత యోగ్యత యే మున్నది?

ఆ. వె. వయసుపోయె సహజ ♦ వైఖరి క్షీణించె
ముసలికంపు దేహ ♦ మున జనించె
పతివిహీన నగుట ♦ మతిచెడి మొద్దునై
కాళ్ళుఁ జాచియుంటిఁ ♦ గాటికొరకు.

ఇట్టి హీనురాలిం గోరికొన్న నీకేమి సౌఖ్యము! నీమోహంబు దీర్చుకొనుట కనేకులగు వ్యభిచారిణులు రసికురాండ్రని లోకమున నెన్నికెక్కి యున్నవారలు. వారల గలసి సుఖింపుము. నీకు శరణుఁ జేసెద, నన్ను విడువుము.

క్రూర—ఓసీ! తెలివితక్కువదానా! ఇంతమాత్రముపాయము నేనెఱుఁగనా? నీవేల నిష్కారణముగ నాయాసపడియెదవిటువినుము

తే. గీ. ముసలికాని కురూపిణి ♦ మొద్దుగాని
యెవని కేది మనంబున ♦ కిష్టమగునొ
దానినే యప్సరస యని ♦ తలఁచు నరుఁడు
యెవనిపిచ్చి వానికిముద ♦ మీయకున్నె.

నీవు లోకమున కెట్లున్నను, నాకన్నులకు మాత్రము జగన్మోహినివలెఁ గన్పించుచున్నావుఁ అట్లగుటచే నిన్నువిడుచుట కలలోని వార్త. ఇంక నీవాదముమాని సాదరమున నన్నేలుకొనుము.

కమ—అయ్యా? నావంటిదిక్కుమాలిన దీనురాండ్రెవరిచేత నైనబాధింపఁబడుచున్నచో, నీవంటి రాకుమారులు సదయహృదయు లై కనికరించి రక్షించెదరుగాని, యిట్లునిర్బంధింపఁజూచిన నా కింక గతియేది! ఒకవేళ నామనం బరయఁగోరి న న్నిట్లు పరీక్షింపదొరకొంటిరేమో! నాప్రాణమున్నంతవఱకు నే నా తుచ్ఛపుఁ గృత్యముల కీయకొనను. అట్టివార్త లువినను. దయచేరక్షింపుము.

క్రూర—దయ యనునది నాజన్మమునకే లేదు. కావి నామ నంబరయుటకే నీవిట్లు భీష్మించియుందువు నాప్రాణ మున్నంతవఱకు నిన్ను నేనును విడువను.

కమ—(తనలో) ఇంకేమి యుపాయమున్నది? ఆహా! నాక ర్మము! ముందేమిగతి? ఏమి సేయుదు? ఎంతవినయమున వేఁడుకొ న్నను ఈదురాత్ముఁడు వినఁడు. నిక్కవముగ నామనోనిశ్చయ మెఱిఁ గించి చూచెద. (ప్రకాశముగ) అయ్యా! త్రికరణశుద్ధిగా, నీశ్వరసా క్షిగా, నామనోనిశ్చయ మెఱిఁగించెద వినుము.

తే. గీ. తనువు ముక్కముక్కలుగాఁగఁ ♦ దఱిగి నాదు
శిరము ఱంపముచేతఁ గో♦సిన నిఁ కట్టి
పాపమున కొప్ప దేహంబుఁ ♦ బాయనున్న
వారికి నుదధి మోఁకాలు♦బంటికాదె!

ఇంక న న్నెంతటి చిక్కులఁ బెట్టినను సహింతుఁగాని, యీపా పపుఁబని కీయకొనను.

క్రూర—(తనలో) ఇంకను తారాకనకసేనుల నామిత్రులు బట్టి తేకయున్నారేమి? (కమలతో) ఓసి మూర్ఖురాలా! నీ కప్పటి నుండి కఱపినసీతి చవిటిభూమిలో నాటిన విత్తనముపగిది నిరర్థకమ య్యెను కదే! నే నాకృత్యమున కొప్పనని యేమో ధైర్యశాలినివలెఁ బల్కెదవు; ని న్నిపుడు బలాత్కరించిన నీయబ్బ యెవఁ డడ్డుపడఁగలఁ డనుకొంటివి?

కమ—(తనలో) హృదయమా? నీ విట్లు వంతపించి చేయున దేమికలదు? నీకడ్డుపడు దయాశాలు రెవ్వరు? ఎటులైన నిన్ను నీవే కాపాడుకొనవలయును. (ప్రకాశముగ) అయ్యా! నీ వనినట్లు నాకడ్డు

పడువారు లేకున్నను ప్రాణ మున్నంతవఱకు నాపాతివ్రత్యమ
లోపము రానీయను.

క్రూర—ఓసీ కులటా! నీ వెంత? నీప్రాణమెంత? నీపాతి
మెంత? నిన్నుఁ జెఱచు టెంత? కాని యట్లుఁ దలంపకుము.

సీ. ఎవరివృద్ధినిమిత్త ♦ మెంచుచుందురో నీమ
గండు నీ వేవేళ ♦ మెండుగాను
ఏవరి ముద్దులఁ జూచి ♦ యీవు నీవరుఁడు బ్రి
హ్మానందపడుదురో ♦ యనవరతము
ఎవరి ముచ్చటలు మీ ♦ రిరువురుఁ జెప్పుచు
సంతోషపడుదురో ♦ సంతతంబు
ఎవరి కాలునకు ము ♦ ♦ ల్లింతయునాట మీ
ప్రాణమే పోయిన ♦ భంగి నగునో
తే. గీ. అట్టి నీముద్దుబిడ్డల ♦ నడలి కన్ను
లార నీవు గన్గొనఁగ దు ♦ ర్గాంబ కెదుర
ఛాగముల గొంతుకలఁ గోయు ♦ చందమునను
కినసేనతారల తల ♦ లను నఱుకుదు.

అప్పటికైనఁ బ్రసన్నురాలవు కాకయుందువా?

కమ—హా! నా బిడ్డలారా! నాముాలమున మీకుఁ దల
వ్రాసియుండెఁ గాఁబోలు.

[వీరపాలుఁడు శూరపాలుఁడు కనకతారలఁ బట్టుకొనిప్రవేశింతు

వీర-శూర—దేవరవారికి జయము. జయము.

క్రూర—ఏమి యింత యాలస్య మొనర్చితిరి ?

క్రూర—ఈ గుండగొయ్యలు సరిగా నడచిరా? మార్గ
మున నొకరినొకరు గౌఁగిలించుకొనుచు నేడ్చుచుఁదల్లిదండ్ర
లఁదలఁచికొనుచుఁ జతికిలబడి యొంతకు వచ్చునట్లు గనుపింపకున్న
కొని వచ్చితిమి.

తారా-కన—(తల్లిపైఁబడి) హా జననీ!

కమ—హా! నాకుట్టలారా! మీర లెందు కిచటి కేతెం
ఏపాపమెఱుఁగని పసిపాపలు మీ రేమిపగఁ జేసితిరి?

క్రూర—(వీరశూరులతో) ఏమది నిలువుగ్రుడ్లుబడి చూచుచున్నారు?

వీర-శూర—(కనకతారలబట్టి లాగుచున్నారు.)

క్రూర—(కమలతో) ఏమే మొండిబండా! ఇంకనైన నీమంకు బుద్ధి విడిచెదవా లేదా?

కమల—(తనలో) అయ్యో! పాపిదైవమా! ఇంకను నీపరీక్ష తుదముట్టలేదా?

క్రూర—పలుకవేమి?

కమల—(ఊరకుండును)

క్రూర—పలుకకుండుట యంగీకార సూచకమా?

కమ—పలుకుట కేమున్నది? మాటిమాటి కేమనగలను?

తే. గీ పతిని మంత్రిని సేనాధి ♦ పతినిఁ బట్టఁ
బెట్టుకొంటివి మముగూడఁ ♦ బట్టినాఁడ
వడుగ నేల చిక్కితిమి కా ♦ అడవి బోయ
వలను జిక్కిన పక్షుల ♦ వలెనె మేము.

నా పాతివ్రత్య భంగము తప్ప నన్నిటికిని నొప్పుకొనియే యున్నాను.

క్రూర—ఆ! అటులనా, మిత్రులారా! చూచెదరేమి (వీరశూరులు కనకతారలను భూమిపైఁ బడవేయుచున్నారు)

తారా-కన—హా తల్లీ! రక్షింపుము రక్షింపుము.

క్రూర—(కత్తిజళిపించుచు కనకతారల నఱుకబోవును.)

కమ—ఓదుష్టబుద్ధీ! ఏపాపమెఱుగనిపసిపాపల నేలచంపెదవు? పసిబిడ్డలు నీకేమి పగజేసిరి? నీవిరోధినినగు నన్నుఁ జంపుము. నా కుఱ్ఱల విడువుము. దీనురాలను దిక్కులేనిదానను, అనపరాధినిని, నా మొఱాలించి నాబిడ్డల విడువుము. తండ్రీ! నీపాదములకు మ్రొక్కెదను. (మ్రొక్కును)

క్రూర—నీవు పెక్కు టక్కరు లొనరించినను విడువను. నా మనోరథం బీడేర్చెద ననుము. నిన్నన్నివిధములఁ గాకాడెద.

కమ—హా దుర్విధీ! ఏమిచేయుదు? ఎట్లు నాపాడుకన్నులతో జూతును? ఎట్లు భరింతు, నెవరివేడుదు? నెవరితో మొఱలిడుకొందు,

నెవరు విడిపింతురు? ఎట్లు నాజీవములఁ బాయుదును? ఓ మొండి ప్రాణములారా! మీరేల లేచిపోరు? ఓ దైవమా! నే భరింపజాల. నాకడుపు పగిలిపోవుచున్నది. హా నాబిడ్డలారా! నేఁ జచ్చిపోయి నాను. అయ్యో! ఎంతదిక్కుమాలినవారైతిరి! ఎట్టి కటికవానిచే జిక్కితిరి! ఓసింధురాజా! నీవైన నీపాపిని హరింపుము. (సముద్రమునఁ బడఁబోవును)

క్రూర—(చూచి) ఓసీ! నిన్ను సామాన్యముగ విడుతునను కొంటివా? (వీర శూరులతో) మిత్రులారా! మీరీమందుడుకుల ... లోకయరణ్యమున జంపిరండు.

వీర-శూర—చిత్తము (అని కనకతారల నీడ్చుకొని పోవుదురు)

కిమ—(సముద్రమున పడును.)

క్రూర—ఛీ! కులటా! ఇప్పటికి నాపీడ వదలినది పొమ్ము.

(నిష్క్రమించును)

(నలుగురు చేపలవాండ్రు ప్రవేశింతురు)

ఎల్లి—వదరకండ్రా! బేగి వలేయండ్రా!

[అందఱు సముద్రమున వలలు వేసి మెల్లగ లాగుచు]

పుల్లి—అరే! నిన్న నీవలలోబడ్డ షాలగసాపేం జేశావురా?

నల్లి—నీకెందుకేశా దానిసంగతి! మార్కెట్లో అమ్మేశా.

మల్లి—అరే! అరే! రాండ్రా! రాండ్రా! వల సిరిగిపోతుఁ దిరా, వల సిరుగుతుండది రాండ్రా.

పుల్లి—ఏం బడ్డదశా?

నల్లి—(చూచి) ఔనశా! లాగండ్రా! లాగండ్రా! (అని ... దఱు వలలు లాగుచు నిష్క్రమింతురు.)

కివ రంగము—అరణ్యము.

(వీరశూరులు కనకతారలతో బ్రవేశము)

తార—అహా! ఈశ్వరా! ఎంతపనిఁ జేయుచున్నావు?

సీ. ఏపాప మెఱుఁగని ♦ పాపల కీచావుఁ
గల్పింపఁజేయుట ♦ ఘనమె నీకు?

కన—ఏకర్మ మెఱుఁగని ♦ యీ కసికందుల
నంతమొందించుట ♦ యుశమె నీకు ?
తార—కుడియెడమలటన్న ♦ గోడెఱుఁగని మాకుఁ
దగనిదండన మీయఁ ♦ దగునె నీకు ?
కన—ఇహపరజ్ఞానంబు ♦ లెఱుఁగని మమ్మిట్లు
చంపింపఁజూచుట ♦ చనునె నీకు ?
తార—తే. గీ. పాపులైనను శరణని ♦ పల్క-నంతఁ
బ్రోతు వఁట మమ్ము్మటుల నేల ♦ బ్రోవవయ్య ?
కన— ఆర్తరక్షణబిరుదాంక ♦ యడలుచున్న
దీనులను మమ్ము రక్షించు ♦ దేవదేవ.

తార—ఆహా ! ఈనట్టడవిని మాకుదిక్కెవ్వరు ? ఓదైవమా! నీకైన దయరాకపోయెఁగదా ! అనాథలకు నాథుఁడవనియు, ఆర్త రక్షకుఁడవనియు, జగత్పోషకుడవనియు, భక్తాభీష్టప్రదుఁడవనియుఁ బెద్దలూరక నిన్ను బొగడుచుందురు. నీకు భక్తులమై నీవే గతియని మొఱలిడుచున్న మాకీ శిరఃఖండనమే నీవొసఁగు దివ్యవరము లయ్యె గదా !

కన—అయ్యో ! ఎక్కడి దైవము ! యెక్కడిరక్షించుట !

చ. జననికి విన్నవించుటకు ♦ శత్రునిబారికి నాపె చిక్క- యె
ట్లయినను జావనుండెా, నక ♦ టా ! జనకుండుగతించె మున్నె ! యీ
వనమునఁ జచ్చిపోవునటు ♦ వ్రాసెను దైవము గాన, దేవుఁడే
మననియకున్న వేఱొకరు ♦ మన్చి సుఖం బొనగూర్తురే భువిన్.

శూర—ఏమదీ ! లేనిపోని వృథాప్రసంగములఁ గాలము గడుపుచు నడువకున్నారు ? చూచిన వ్రేలెడు లేవు కాని నీకును మెట్ట వేదాంతోపన్యాసమే నటరా ? (కనకుని ద్రోయును)

తార—(తమ్ముని గౌగిలించుకొని) హా ! తమ్ముఁడా ! మన కీనాఁటి కెన్నికష్టములు సంప్రాప్తించెను ?

ఉ. ఎంతటిపాపకర్ములమొ ♦ యెంతటిహీనులమో మఱెంత దు
శ్చింతన గలువారలమొ ♦ చిన్నతనంబుననే మహాటవీ

ప్రాంతమునందు ఛాగములఁ బట్టి వధించెడిరీతి నక్కటా!
గొంతులు గోయనుండి రిఁక క్రూరులు దిక్కెవరోయి తమ్ముఁడా!

కన—అక్కా! మనమిట్లు దుఃఖించుచున్న నాదరించువా రెవ్వరు? ఈమరణముఁదప్పించువా రెవ్వరు? విధినిగడువ నెవరితరము?

చ. మన పినతండ్రి యిట్లు దయ మాని వధింపఁగఁ బంపెనంచు నీ
మనమున దూరబోకు కొర మాలిన జన్మము లెత్తి దుఃఖభా
జనులము గాకయుండుటకుఁ బంపఁగ నక్కృపఁ బంపె, గాక పో
యిన తనువెప్డు శాశ్వతమె యెన్నటికైనను చావు తప్పునే.

తార—అయ్యో! తమ్ముఁడా! మరణమునకన్న మించినకష్ట మింకొకటి కలదా! యెన్నఁడు చచ్చునది తెలియకుండ నీ లోకులకు దైవవిధిచే నకస్మాత్తుగ నెపుడో యేసమయమునవో మృత్యువు హరించుచుండబట్టి చచ్చెడివఱకేది తెలియక, ధైర్యములో నుందురు కాని, మనకుఁబలెనే చావు నేఁడేనని తెలిసిన నెవ్వరైన ధైర్యముతో నుండగలరా?

తే. గీ. అమరులైనను మాసీంద్రు లైనఁగాని
సర్వమును మిథ్యయనిపల్కు జనులుగాని
మృత్యువన గుండె లవిసి వి స్మృతులుగారె
ప్రాణములె తీపి యని జను ల్వలుక వినవొ.

శూర—ఒరే! అన్నా! ఈ దడుకు లేక నడచునట్లు గన పించుటలేదు. పోసి, పాపమని చూచినకొలఁది నాకయుడుగైన వేయుట లేదు. నీ వీయిద్దరిని గదలకుండఁ బట్టుము. నేనొక్క వ్రేటున వీ తలలు నఱికెదను ఇంకెంతదవ్వేగిన నేమిలాభము?

తార, కన—హా! అక్కా! హా! తమ్ముఁడా (అని యొక నొకరు కౌఁగిలించుకొని మూర్ఛిల్లుదురు)

వీర—అరే! ఇట్లడలుచున్న పసిపాపల జంపుటకు నీకుఁ జే లెట్లు రానేర్చురా?

శూర—వీరిని జంపుటకు మనకు చేతులు రాకున్నను మ యజమానునకు మనలఁ జంపుటకుఁ జేతులు రాకుండునా?

వీర—తనప్రాణముపోయినను నొకజీవమును రక్షించు ధర్మము కదా!

శూర—అంతటి ధర్మగుణము నాకు లేదు. అంతటి యోపికయు లేదు. నాప్రాణములు నాకుఁ జక్కరకన్నఁ దీపినుమా!

వీర—నీప్రాణములు నీ కెట్లు తీపియో, పాప మా పసిబిడ్డలకు మాత్రము తీపిలేక చేదా?

శూర—నిజమే కాని యజమానియాజ్ఞ యనుల్లంఘనీయము కదా!

వీర—యజమానియాజ్ఞ నెరవేర్పకున్న నేమిభయము?

శూర—భయమేమి? నిష్కారణముగ మన ప్రాణములఁ దీయును.

వీర—ఎట్లు?

శూర—తెలిసినచో.

వీర—ఎట్లు తెలియును?

శూర—అమ్మయ్యో! అసురర్మార్గుఁ డెట్లులైనఁ దెలిసికొనఁ గలడు. తెలసినవాఁడు మనపెండ్లి కాక మానడు.

వీర—వెఱ్ఱివాఁడా. నీ వాభయ మెంతమాత్ర ముంచికొనవకుము. సర్వవిధముల నే యుక్తులఁ బన్ని క్రూరునివలని భయము లేకుండునట్లు కాపాడెద. నీవుమాత్రము నేఁ జెప్పినట్లొప్పుకొనుచుండవలయు.

శూర—(తనలో) ఇతఁ డుపాయశాలి. వీనిమాట వినకున్న ముందెన్నటికైన నన్ను మోసముచేయక తప్పడు. [ప్రకాశముగ] వీరపాలా! ఈవిషయమున నెన్నటికైన నీదే భారముసుమీ!

వీర—ఆఁ! అటు లనుము. నీయరికాలునకుముల్లువాటిన నన్నడుగుము. (కనకుతో) అబ్బాయీ! కనకసేనా! మిమ్ముఁ జంపుటకు మా మనస్సు లొప్పుటలేదు. చంపిన మా కేమిలాభమును లేదు. మిమ్మిచ్చట విడిచిపోయెదము. మీ పినతండ్రి కనిపెట్టకుండ సంచరింపఁగలరా?

కన—అయ్యా! దయదలఁచి విడిచిన నట్లే మెలంగెదము.

వీర—అటులైన మీయాభరణములును, వస్త్రములును మాకొసంగుఁడు. అవి మీయొద్ద నున్నచో నెవరైన గుర్తింతురు. ఈవస్త్రములు మీరు ధరింపుఁడు (వేరువస్త్రము లిచ్చును.)

తార-కన—మంచిది. (అటులఁ జేయుదురు)

శూర—(తనలో) ఔరా! ఏమి వీనియుపాయము! అడవిలో సైతము వీనికి ధనార్జనము తప్పినది కాదు. పెట్టిపుట్టినాఁడురా! (ప్రకాశముగ) అన్నా! నా కిందులో భాగ మీయవా!

వీర—నే నన్యాయము చేయను. క్రమముగఁ బంచుకొందము రమ్ము. (పోవుదురు)

తార—(భయమున నటునిటుఁ జూచుచు) తమ్ముఁడా! పోదము రమ్ము. (కొంతనడచి) హా! ఎంతకష్ట మెంతకష్టము!

కన—అక్కా! యేమి?

తార—

చ. అడుగిడ నేర; నొక్కకలు ♦ కైనను ఖక్కఁగనోవ నయ్యయో
గడగడమంచు మే నవశఁ కెఁ♦ గన్నులు కానఁగరావు, దార్ఢ్యమా
యుడిగెఁ,గ్రమంబుగామిగుల♦ నూర్పులు హెచ్చెనుప్రాణ మేఁ గెడిన్
దడయక యిన్నినీరములఁ ♦ ద్రావఁగఁ జేయఁగదోయి తమ్ముఁడా!

కన—అయ్యో! యిచ్చట జలము లెచ్చటఁ గానరావు? ఏమి చేయుదునక్కా? ఈ కుజచ్ఛాయను కొంత విశ్రమించి సేద దీర్చుకొనుము.

తార—(కూర్చుండి తల్లిం దలఁచుకొని) అయ్యో!

మ. జననీ! క్రూరునిబారి కోరువక నీ ♦ జన్మంబుఁ జాలింపగా
వనధిం గూలెదనంచుఁ బోయితివి య ♦ వ్వారాశిలోఁగూలి నీ
తనువు న్బాసితివా? మఱెవ్వరిని యో ♦ తల్లీయటంచందు మిం
కనుమమ్మెవ్వరు ప్రేమఁ జూచెదరు మొ ♦ కక్కందిక్కు లేరొక్కరున్

తల్లీ! యీ క్రూరునిచేఁ జిక్కి పరితపించుచుండియు, మమ్ముఁ జంపునేమోయని విలపించితివి. నీకష్టములే నీకు భరింపశక్యము లేకుండఁగ పాపపుబిడ్డలము నీకు మేము పుట్టుటచే మాకడగండ్లుచూడఁగ లేక యెంతయో దుఃఖించితివి. నీకష్టములఁ బాపి సుఖపెట్టుటకు బదులుగా మావలన నీకుఁ గొంతదుఃఖమే చేకూరె.

కన—(తనలో) అక్కటా! నాతల్లికష్టములఁదలంచి భరించుట దుష్కరము; నే సుతుఁడనై యామె కష్టములఁ దీర్చుటకు బదులుగా దుఃఖమే యొనఁగూర్చితిఁ గదా!

తే. గీ. నాదుపుట్టు విసీ వృథా, ♦ నాదుబ్రతుకు
తుచ్ఛమింక బ్రతుకుట బహు ♦ దుఃఖకరము
పౌరుషము కల్గువానిదే ♦ బ్రతుకుగాక
పౌరుషవిహీనునిది యొక ♦ బ్రతుకు బ్రతుకె!

తార—తమ్ముడా! నాలుక యెండి యీడ్చుకొని పోవుచున్నది దేహస్మృతి తప్పుచున్నది. ఇంకనే నిలువజాల. హా! సైరింపజాల. కొంచెముజలముగొనివచ్చి నా ప్రాణముల నిల్పుము. (మూర్ఛిల్లును)

కన—(సంభ్రమమున) అమ్మో! మాయప్ప దప్పిచే మూర్ఛ నొందెనే. జల మెచ్చట దొరుకును! ఏమి చేయుదును. ఈ యడవి నెచటనైన దొరకునేమో వెదకి తెచ్చెదను. (పోవును.)

[బూచిగాడను దొంగమేటి ప్రవేశము]

బూచి—అయ్యయో చిరకాలమునుండి నేజేసిన తపుసంత బూడిదెలో గల్పాల్సివచ్చిందిగందా. నాబుద్ధిబలంశాత, వంటెమదం శాత కూరయ్యదొరగారి దయశాత, యింతకాలందాక దార్లుగొట్టి కన్నాలేసి శానైకర్లు నేను బతుకుతావుండంగాని, లేకమోతే వోడి తరం? మాయలు కాటికెలు, మందులుంటాయని లోకంలో అనుకుం టారుగాని యెక్కడి మాయలు, యెక్కడి క్కాటికెలు వోడైన పోలీ సోడు సూసిన్నాడా మాయలు మంతరాలు కాటికెలు గీటికెలు మంట గల్పాల్సిందే. అందుకోసమే కాలికామ్మోర్ని పత్తేచ్చం జేసు కుంటేఅన్నిదాల కుడిబుజమై రచ్చిత్తదనుకోని యెన్నాల్నించో కొలు త్తావుంటే మొన్న అమ్మోరుదేవత కన్నిపిల్లను బలిత్తె నీకు పత్తేచ్చం అయితానని నాకల్లోసెప్పిందికాని మొన్నటినంది పిల్లకోసం తిరిగీ తిరిగీ సుడిమడితింగదా, (తారనుజూచి) వోరదీ! వోరా పండుకున్నది యేందీచిత్రం! (దగ్గరకుబోయి చూచుచుండును)

తార—(కదలును)

బూచి—(డాగును)

తార—(నెమ్మదిగలేచి) తమ్ముఁడా! దాహము! దాహము! ఇస్ అబ్బా! నేనిలువజాల. [నలుదిక్కు లుచూచి] తమ్ముఁడా! కనక సేనా! యెటులేగితివి? [నెమ్మదిగలేచి నిలచి వెదకి] సోదరా! సోదరా! కనకా! అయ్యో! యెచ్చటనులేఁడే! నేనేమిచేయుదు! హా దైవమా! తలిదండ్రులఁబాపినదేకాక, మా యిద్దఱినిఁగూడ వేఱుచేసితివా! హా! ప్రియసోదరా! యిట్లిడుమల బడుచు దేహస్మృతిలేనినన్ను విడిచి పోవుటకు నీకెట్లు కాళ్లాడె.

సీ. అధికానురాగుల ♦ మైయున్న ననుఁ బాసి
తమ్ముఁడా! యిట్లేగఁ ♦ దగునె నీకు
ఎప్పుడైన గడియ న ♦ న్నెడబాసి యుంటివే
తమ్ముఁడా! యిట్లేగఁ ♦ దగునె నీకు
తలిదండ్రులంబాసి ♦ విలపించుననుడించి
తమ్ముఁడా! యిట్లేగఁ ♦ దగునె నీకు
ఆఁడుదానిం గదు ♦ నబలనడవివీడి
తమ్ముఁడా! యిట్లేగఁ ♦ దగునె నీకు
తే. గీ. క్రూరసేనుని భీతిచేఁ ♦ గుంది నీ వా
కండ వాధారమనియుండఁ ♦ గడకు నీవు
నరిగితే వ్యాఘ్రభయముచే ♦ నకట! చెట్టు
కొమ్మ బట్టఁగ నదియునుఁ ♦ గూలినట్లు.

అయ్యో! నాకేమి యీవికలత? నాతమ్ముని గుణము నేనెఱుఁగుదా! నన్ను విడనాడిపోవునా! దాహమున కుదకము దెమ్మని నే మూర్ఛనొంద నీరములకొఱ కేగియుండును. లేకున్న నింకెట కేగఁ గలఁడు! (అనికొంతధైర్యమున గూరుచుండును.)

బూచి—(తనలో) యేందిది! దీనికి తమ్ముఁడోఁడు! దగ్గరకెల్లి అడుగుదాం (సమీపించి) నువ్వోరు?

తార—అయ్యా! నేనొక దిక్కుమాలిన దానను.

బూచి—అట్టంటే నాకు తెల్దు. బాగసెప్పు.

తార—అయ్యా! నేను గతిలేనిదానను.

బూచి—యేంది! మీఅయ్యోరు?

తార—(తనలో) వీఁడెవఁడు? వీని యాకృతిజూడ భయంకర ముగనున్నదే! ఎవఁడో యీ యడవిని వసించు మోటుమానిసి యని తలంచెదను, అయ్యో! వీఁడు నన్నేమి సేయునోగదా!

బూచి—యేం మాటాడ్డా?

తార—(తనలో) వీనితో నిజము చెప్పితినేని నాకేమైన మేలు చేయఁగలఁడు. [ప్రకాశముగ] అయ్యా! మాయయ్య యుదయసేన మహారాజు.

బూచి—ఆఁ—ఆఁ—యేంది! కూరయ్యదొరగారి అన్న బిడ్డవా సెప్పా!

తార—ఔను నాయనా!

బూచి—అయితె నువ్విక్కడి కెందుకొచ్చినా?

తార—మా పినతండ్రియగు క్రూరసేనుఁడు మా తండ్రిని, సేనానిని, మంత్రులఁ జంపి మమ్మిటకుఁ జంపఁబంపె. ఆ కింకరులు దయదలఁచి విడిచిపోయిరి, నే నడువలేక దాహబాధచే మూర్ఛనొంద నా తమ్ముఁడు జలము దెచ్చుట కేగి యింతవఱకు రాఁడయ్యె. తండ్రీ! నా సోదరుఁడు నీకు గనుపించినాఁడా?


బూచి—అట్ట సెప్పా! నే నోరో అనుకున్నా! నువ్వేనా! అట్టయితే పోయికాడి కొచ్చిన కుందేలాలె సిక్కితివి. మా దొరగారి పగోడిబిడ్డా కావున నిన్న కాలికామ్మోరికి బలిచ్చేత్తా రా. (పట్టుకొనఁ బోవును)

తార—హా తమ్ముఁడా!

బూచి—తమ్ముఁడు లేఁడు గిమ్ముఁడు లేఁడు. (అని యెత్తుక పోవును.)

ద్వితీయాంకము.

సంపూర్ణము.



శ్రీ

కనక్తారానాటకము

తృతీయాంకము

1 వ రంగము, అడవి.

(బూచిగాడు, నలుగురు దొంగలు)

బూచి—అరే! యిన్నారంట్రా! మనకూరయ్య దొరగారి పెతాపం.

1 దొం—యేందిరా?

బూచి—యదవనాగన్నలారా! యేం కనుక్కున్నార్రా? యెప్పుడు తెల్తక్కువ పుటకలేనాయె. అరే యిన్నాల్నించే సెప్తుం డాంగందా యేగుదీటమె యెటికిలేదాయె; కోవరం గూసోవటం రాదాయె. దార్లుగొట్టమంటె అసలే తెల్దాయె. కన్నాలెయ్యమంటె కేటిలేదాయె. యిగ పచ్చపుతనమేంజేత్తార్రా? పూట కొక్కొక్కడు మూడేస్సేర్లబియ్యంతిని దున్నల్లాగా వుంటమేగాని యేమాత్రం తెలియిలేకనేపాయె యిట్టా నంసారిపచ్చంగుంటె యెట్టా బతుకుతార్రా!

2 దొం—మాకందటికి పెద్దోడా, తెలిసినోడా, తెలికలోడా నువ్వుండంగ మాకేం తక్కువిశా. యేదొచ్చినా నువ్వే వుంటెయిగా.

3 దొం—అరే! యిందాక కూరయ్యదొరగారి పెతాపం యిన్నార్రా అంటివే. యేదో సెప్పవేంరా?

4 దొం—నిజమేనిశా! మర్సిపోయిన సెప్పు సెప్పు.

బూచి—యేందంటే కూరయ్యదొరగారు తనన్న యినయమై

మనతో వోనాడు సెప్పలేదంట్రా, అట్టాగే మంత్రిని, సేనపతిని తనన్నను సంపి తనన్న బిడ్డను కొడుకునుగూడ సంపమని యిద్దరి పోసుకోలోల్ల సంపినాడంట. ఆపోసుకోలోల్లుసంపలేక మనడియిలో యిడిసిపెట్టి పోయినారంట. పిల్లగాడు నీల్ల కెల్లిండంట. పిల్లకూసుం డది. నేను కాలికామ్మోరికి బలియ్యటానికి పిల్లిగాని కన్నెపిల్లకోసం తిరుగుతా, అక్కడికెల్లేలిక్క నాకంటోబడ్డది. అప్పుడే దాన్నెత్తుకొచ్చి మన కైదుకానాలో యేసినా. బూదారమైనం కేందిరా ఆ-బేత్తారం బేత్తారన్నాడు. దాన్ని కాలికామ్మోరికి బలిచ్చేత్తా, అప్పుడు కాలి కామ్మోరు వరాలిత్తాది. కూరయ్యదొరగారుగూడ జామతులిత్తడు. మొద్దుగాడ్దల్లారా? అందులో దొక్కకాసైన మీకిత్తాననుకున్నా రేమా? యియ్యను.

1దొం—నీదయయుంటేసాల్లేశా. మాకుమాత్తరంయింతకూడు మెడ్తావుండు; యేదామతులొచ్చినా నువ్వేతీసుకో. మాకెందుకురా ?

బూచి—నరేకాని కూరయ్యదొరగారు సేసిందిబాగొప్పదని. ముందింకనేక వంగతులుజరగనుండై, మీరు మాత్తరం మనడియిలో వోడుమోతున్నా తచ్చునమేవొచ్చినాకు సెప్పాలె. లేకమోతే మీ బుజ్జలిత్తా గాడుల్దాల్లా. (అందరు నిష్క్రమింతురు)

[విజయసేనుఁడు మతిమంతుఁడు కొంతసైన్యము ప్రవేశము]

విజ—మంత్రీ! మతిమంతా !

సీ. విఫలఘారోన్నతో ♦ ర్వీజంబులేకాని
సఫలవామనవృక్ష ♦ సమితిలేదు
ముండ్లుఁగల్గిన కుబ్ర ♦ పొదలెగాని సుఖంబు
నిచ్చు చల్లని పొద ♦ రిండ్లు లేవు
మదగంధపుష్ప వ ♦ మాజమేకాని సు
వాసనాయుత సుమ ♦ ప్రతతి లేదు
కరిసింహ శార్దూల ♦ కిరితతియేకాని
సాధుమృగపుకాది ♦ చయము లేదు

తే. గీ. క్రౌర్యదుష్ట నివాసయో ♦ గ్యంబెకాని
యనఘ తాపసవాసయో ♦ గ్యంబుకాదు
సజ్జనులులేక క్రూరులౌ ♦ జనములుండు

గ్రామమట్టులు దోఁచు నీ ♦ కాననంబు.

మతి—నిశ్చయము. కాని యటు చూడుఁడు.

మ. ఉపకారంబొనరించి లోకమున కెం♦తో మేలు చింతించి యె ట్లో వగల్దీరఁగ గ్రుంకెఁబూషుఁడవితా ♦పాపుమ్మంచుఁ గ్రూరాంధ కారపుఁదండమ్ము జగమం ం నేఁచదొడఁగె ♦రౌద్రంబుతో నెప్పో యుపకారిన్ హరియింతు రఁచు జను లా♦హా వేఁచఁగాని త్తజన్.

విజ—ఔనిప్పుడు ప్రొద్దు గ్రుంకినది; సంభాషణాతత్పరతచే నేనదిగమనింపలేదు నేఁటికీయడవినిమన సైన్యమాఁగునట్లాజ్ఞాపింపుము.

మతి—చిత్తము. (సేనలతో) సైనికులార! నేటి కిందు విశ్ర మింపుఁడు.

సేనలు—చిత్తము. (విశ్రమింతురు)

విజ—(మంత్రిసహితముగఁ గూర్చుండి) అమాత్యవరా! లోక మున నెట్టి దుర్మార్గు లున్నారు ?

మతి—భూమి మోయలేక ము న్నిట్టివారికొఱకే కాఁబోలు బ్రహ్మతో మొఱపెట్టినది.

బూచి—(ప్రవేశించి) యిల్లోరు? కాసేపుంటే అదే తెల్సుద్ది. (పోఁగుదు.)

విజ—మంత్రిసత్తమా !

సీ. తన కగ్రజుండును ♦ ధర్మాత్ముఁడైనట్టి
యన్ననుంజంపువాఁ ♦ డవనిఁ గలఁడె
జననిసమానయు ♦ సాధ్వీమతల్లియా
వదినెఁ బట్టఁగలట్టి ♦ పందగలఁడె
పతియాజ్ఞ చొప్పున ♦ వర్తించు సేనాధి
పతిని మంత్రిం జంపు ♦ పాపిగలఁడె
పసిపాపలని తలం♦పక దయారహితుడై
శిశుహత్యఁ జేసెడి ♦ చెనటిగలఁడె

తే. గీ. అకట! విని భరింపఁగరాని ♦ యత్యఘంబు
చేయ మనసెటు లొప్పె ఛీ ♦ ఛీ దురాత్ముఁ
డధముఁ డవినీతుఁ డగునట్టి ♦ యా నృశంసు
శిరము ధరణిపై దొర్లంగ ♦ నఱుకవలయు.

మతి—నలుకటకాదు; నలచినను కోపముపోదు.

బూచి—(తనలో) వో స్నీడు నటికేది?

విజ—అకటా! పరమసాధ్వీరత్నము నేమి భంగము చేసెనో? సువిచారపరుఁడగు వృద్ధకంచుకి యీవార్త నింతశీఘ్రముగ మనకం పుట యాతని బుద్ధిబాహుళ్యము ప్రశంసనీయము. తత్క్షణమే పోయి క్రూరుని రూపుమాపి, కమలాదేవి చెఱ విడిపింప వేగిరపడి యేగెడి నాకీ యంధకార మొక కారాగారమై దారి సాగనీక పోయెగదా!

మతి—(తనలో) అమంగళము ప్రతిహతమగుగాక! మహారా జేగునది యుద్ధమునకు, శత్రుఁడతిదుర్మార్గుఁడు; ముందేమి కీడుమూఁ డునోకదా! (ప్రకాశముగ) దేవరవా రరిభంజనసంభ్రమముచే నశుభ మగు వాక్యములఁ బలుకుచున్నారు. ఇంత త్వరపడి పోయినను యీ రేయి యుద్ధమగునా? ఎటులైన నుదయమగు వఱకిఁ బోకయుందుమా?

విజ—మంచిది.

బూచి—(తనలో) ఊఁ హుఁ-నేననుకుండా నేవుండా. నువ్వెల్లి మాదొరగార్ని నటికేత్తావ్. యిక్కడనిన్ను నటికేత్తే నీకుదిక్కోఁడ్రా వుండు. నేనింటికెల్లి మచ్చుమందులు తీసుకొచ్చి నిన్ను కైదులో యేసేత్తా. (పోవును)

మతి—ఆహా! యేమి యీ హాయి!

కం. హిమగిరి ప్రేమంపు కిశో
రము లలితము వారినిధిత • రంగానుజముల్
కమనీయ మధిక చేత
ప్రమదముగ మ్మందమంద • పవనమువీచెన్.

విజ—ఆహా, మలయమారుతసమాన మగు హాయియుఁ గ్రూరసేన కృతసమాన మగు లోకబాధయును నెచ్చట గానరావు కదా.

మతి—అదిగో! విరహిణీజనమానస సంతాపకరుండగు సుధా కరుండు తనరాక లోకమునకెఱుకఁ జేయుటకెత్తిన శ్వేతకేతన మను నట్లు ప్రాగ్దిశ నమృతకరుని రాకఁదెల్పుచున్న యీ తేజముఁ గను గొంటిరా!

విజ—అమృతకరుఁ డనెదవేమి! అన్నితీరినవారల కమృతకరుఁడు

గాని యపేక్షాతత్పరుల కమృతకరుఁడా? ఇన్నియేల! అతఁడు గురుద్రోహి; అతని మొగముఁ జూడరాదు. ఇపుడు కనుఁగొనుము. జగముల నాక్రమించుచుఁ దనకరములను మచ్చుమందుల పాంధుల విస్మృతుల జేయుచు నెదురులేక యేతెంచుచున్నాఁడు.

మతి—(తనలో) జగదానందకరుఁడగు శీతకిరణుని నిందించుచున్నారేమి? ఔను ఒకవిధమగు పాంధుల కానందపరుఁడు; మఱియొకవిధమగు పాంధులకు వేదనాకరుఁడు. అందుచే నీచంద్రుఁడు దూషణ భూషణయోగ్యుఁడు. (ప్రకాశముగ) ప్రస్తుతము మనకు సుఖకరుడగు చంద్రుఁడు ఏలనో దేవరవారి యాగ్రహమునకుఁ బాత్రుఁడగుచున్నాఁడు.

విజ—ఏలనో యనెదవేమి?

ఉ. అగ్రజుఁ డస్తమించెనని • యాత్మనుబొంగుచుఁ దా భుజార్గళో
దగ్రిత సర్వలోకముల • దర్పముజూపుచు నాక్రమించి య
త్యుగ్రముతో వియోగుల బ • హు ప్రకరంబుల బాధఁబెట్టు వీఁ
డాగ్రహపాత్రుడౌను జను • లందఱికి న్మనకేల కాఁడొకో.

మతి—(తనలో) ఇప్పుడీ దూషణము తాను వియోగమున నుండుటచేతనా! కాదు. క్రూరసేనుని విషయమై మనమున బాదుకొనియున్న క్రోధము. ఒక్క క్రోధమేగాదు విరహక్రోధములు రెండును వీరిమనమున నిప్పుడు కాపురముఁ జేయుచున్నవి. (ప్రకాశముగ) మనమేతెంచిన పని వేరు; ఇప్పుడు చేయుచున్న ప్రసంగము వేరు. ఎట్లో ఈరాతిరిగడిపి యుదయమగుసరికి క్రూరునితో నాలముఁ బ్రారంభింపవలయుఁ నింక నదురింతము.

విజ—ఇప్పుడేమనుకున్న నేమున్నది; నేఁ డలసియుందురు. అందఱు జాగ్రతగ శయనింపుఁడు నేనును నిద్రించెదను. [శయనింతురు]

బూచి—[ప్రవేశించి మందుజల్లి విజయసేను నెత్తుకొని పోవును]

౨ వ రంగము

[చేఁపలవాని గృహము—మల్లిగాఁడు, కమలాదేవి ప్రవేశము]

మల్లి—(కమలతో) నిన్న నీల్లల్లొ సావకుండ, పాపమని వొడ్డుకుతీసి బతికిచ్చినందుకా నే నొప్పుకొనన నేది ? యేరుదాటి తెప్ప తగలబెట్టే మచ్చురా గుండదే ని న్నిడవను. నిన్న పెల్లి సేసుకోక తప్పను [అని పట్టఁబోవును]

కమ—(తనలో) అయ్యో ! దైవమా ! నాబ్రతు కెంతతుచ్ఛమైనది ఏమిసేతు ?

ఉ. క్రూరునిబారిఁ దప్పి మదిఁ గొంకక సంద్రమునందుఁ బడ్డ న
వ్వారిధి హీనవాకతనఁ బ్రాణముఁ దీయక యొడ్డు కెక్కఁగాఁ
జేరిచె వీని జాలమునఁ జక్కఁగ లోఁ డిటు పెట్టుచుండె హా
నేరక చేయుదోష మొడి నిండిన గాశికిఁ బోవఁ దీరునే.

పూర్వజన్మమున నేవరి కిట్టి కష్టముల గుడిపితినో నా కిప్పు డనుభవమునకు వచ్చుచున్నవి. (మల్లిగానితో) తండ్రీ ! న న్నేలనిర్బంధించెదవు ? నేఁ జావకుండ నా యాపదం బాపి రక్షించినావు నీకు నేఁగూఁతును. న న్నంటిన నీకు పాపము వచ్చును.

మల్లి—యేందీ ! పానం దక్కించినోఁడు తండా ? నిజమేనా?

కమ—ఆపదఁ బాపి రక్షించినవాఁడు తండ్రితో సమానుఁ డని నీతి విదులు పలుకుదురు. నీవు నాయాపదఁ బాపి రక్షించినావు. తండ్రి వెట్లు కావు ?

మల్లి—యేం దీ సిత్తరం ! అట్టయితే యెవడిపెల్లామైన నీల్లల్లొపడితే దానిమొగుడు దా న్నొడ్డుకుతీత్తే దాని కాడు తండేనా ?

కమ—(తనలో) ఆహా ! ఎచటి కేగినను యీ విరుద్ధమగు ప్రశ్నలే తటస్థించుచుండె. (ప్రకాశముగ) అయ్యా ! అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన సతి ప్రాణములు సదా పతి స్వాధీనములేకాని యన్యములు కావు. అట్లగుటచే నీళ్ళఁబడినను; ఒడ్డున నున్నను, నింట నున్నను, జంటనున్నను సతిప్రాణములఁ బతి కాపాడుచుండుటధర్మమే కావున సతీపతులయెడఁగాక తదితరులయెడఁగాక తదితరులయెడ నెట్టి వారికైనఁ దండ్రిభావము తప్పదు.

మల్లి—వోసబ్బ! నీయగ్గి గిగ్గిగొడవ నాకు తెల్దు. నిన్ను పెల్లాడకమోతే నే బతకను,

కమ—(తనలో) అయ్యో! దైవమా నీ పాపిష్ఠిపరీక్షకింకను తుదముట్టలేదుగా! ఇన్ని కష్టములచే నన్నలయించుటకన్న నొక్క సారి నా ప్రాణముల నెత్తుకొనిపోరాదా? ఈ మొండి నేల బ్రతికించి నిర్బంధించెదవు. (ప్రకాశముగ) అయ్యా! నీవు చావనేల? ఈ సంతాప మేల? మఱల నన్ను సముద్రమునందుఁ బడవైచి కాని యింకే యుపాయముచేతగాని నా ప్రాణములఁ దీసిసుఖం బుండుము.

మల్లి—అమ్మో! బాబో! నిన్ను సంపినాక నే నుండేంచుకు? యిదం తెందుకు సేత్తవు కాని నన్ను పెల్లిసేసుకుంటివా కాపలకు కానంమీద పెత్తనం నీకిత్తా, యింటో పెత్తనం నీకే యిచ్చేత్తా రోజు వన్నం వండటానికి నీసేతిమీదుగా గింజలు కొల్టో పోస్సే టట్లు సేత్తా. ఇదం తెందుకు నాపానం నీపాదాలకాడ మెడ్తా. నామాటిను. లేకమోతే నిన్నింకనేక సిక్కు లెడతా. సూసుకో కబర్ధారు.

లచ్చి—(ప్రవేశించి మగనితో) అరే. యేందిరా నీ జిమ్మడ? దాని సేయట్టుకోని సైగలు సేత్తుండా. ఏమనుకున్నారా. నీబుఱ్ఱ పగలుగొడ్తావుండు. (కొట్టబోవును)

మల్లి—వోసీ నీపొగరు గొయ్య సేసుకొన్న మొగన్నిగొడ్తా వంటే?

లచ్చి—కొడ్తానా, నిన్ను పాతిమెడ్తానా?

మల్లి—నే నేంజేసినానని కొడ్తావే?

లచ్చి—యిదోతిరా! యిప్పుడు నువ్వు సేసేపనేందిరా! నాకు తెల్దనుకున్నావురా?

మల్లి—కోపమడకే. నీ కంతా సెపుతాగాని—

లచ్చి—యేం సెపుతావురా నీ మొగాని కగ్గిమెట్ట?

మల్లి—నీకాళ్ళు మొక్కుతా కాసేపుండవే!

లచ్చి—యేం సెపుతావో సెప్పరా. అబద్దం సెప్పితే నీ బుఱ్ఱ కటకటకొరుకుతా. యే మనుకున్నావో.

మల్లి—మన దేవరసత్తెంగ సెప్పుతా యినే. నేశాపలకొల్లి నీల్ల లోవతేశాల కిది వల్లో బడ్డది. వలొడ్డుకు దీశాలికి నరకుక్కన మెరుపు మెరిసినట్టనిపిచ్చి నాకల్లు మూసకపోయినై. అప్పుడు నాతో నొచ్చిన మన నల్లన్న పుల్లన్న యల్లన్నల్తో తగువాడి వాల్ల కియ్యకుండ యింటికి తీసుకొచ్చి పెల్లి సేసుకొని దొరసాన్లా గుందామంటే వుండనంటంది. యెంత బతిమాల్నా పెల్లి సేసుకోనంటంది నువ్వొచ్చేయాలకి గూడ అదేమాటంటుంది. (సంతోషముతో) సూడు దాని మొకం సూడు. పూదిచ్చిన దేవరకుండమీన కంచుడాలె గుండరం గుండది. యిలాటిదాన్ని పెల్లిసేసుకోక యిడిసిమెట్టి నే నెట్టా బ్రతుకుతానే?

లచ్చి—వోరి నీయందాన కగ్గిమెట్ట? నీ కింకో పెల్లాం గావాలెనంట్రా? బంగారమాలె మా మేనమామ కొడుకు యంకన బావకు మాఅయ్య నన్నిత్తానంటె దెయ్యమాలె మెయ్యొచ్చి ఆ మనుం సిట్లగొట్టి నీపాడు మొగానికి నన్ను గట్టెనే. నేనేం బాగ్గెం జుట్టుకుంటున్నారా? నీయేడుపుకు నే నొక్కదాన్ని సాలనంటా? అది నాకన్న సక్కందంట్రా!

మల్లి—సక్కందో గిక్కందోకాని దాన్ని సూపినప్పటినుండి నా కొత్తెత్తినట్టు, పెద్దదెయ్యం బట్టినట్టు, కారం రాసినట్టు, వొల్లంత మంటలు, సీమలు పారాడినట్టు గులగులమని నా కేం తోసదు. నీకాల్లు మొక్కుత. నువ్వయినసెప్పి దాన్నినాకు పెల్లి సెయ్యవే.

లచ్చి— అట్టానా! అప్పటిసంది సెప్పయేంరా? నీకు పెద్దదయ్యాం పట్టిందంట్రా! నీకు పెల్లిసెయ్యాలేనంట్రా! నీ దెయ్యాన్ని వదలిత్తె నీ పెల్లి అయినట్టేలే. (అని చీపురుతో గొట్టుచుండ నననన అనుచు కమల నొకగదిలో వైచి బీగము వేసి పోవును)

మల్లి—(నిష్క్రమించగనే)

లచ్చి—(బీగము పగులగొట్టి) రాయే! దెయ్యంలాగ మా మొంటబడ్డా.

కమ—(యీవలికి వచ్చును)

లచ్చి—సెప్పకుండ తప్పిచ్చుకొని మాయిరుగునపొరుగు న

మా వూల్లో వుండకుండ లగెత్తు. యెల్లక పోల్తివా నిన్ను శాపను సీల్చి సట్టుసీల్చి యాల్లాడగడతా, కబరదారు. (త్రోయును.)

కమ—(నిష్క్రమించును)

[౩-వ రంగము: అరణ్యము, కనకసేనుఁడు ప్రవేశము]

కన—హా! యేమి యీ విపరీతము! నే ముందేగిన త్రోవ కన్పించుటలేదు. ఇంతవఱకు మా యప్పజాడ చిక్కుటలేదు. ఏమి సేయుదు?

ఉ. ఆఁకలి దప్పి బాధలకి • హాయని నిల్వఁగలేక నేత్రముల్
చీఁకటి గ్రమ్మ మూర్ఛిలిన • జెచ్చెర నీరము కేగ, నీరమూ
లేకయె పోయె, నప్పయును • లేదు వనమ్మున, గోరుచుట్టుపై
రోకటిపోటు చందము నెఱుంగఁగనయ్యె నిఁకెట్టు లక్కటా.

హా! దైవమా! యెంతటి దురవస్థపాలు చేసితివి. అయ్యో! సోదరీ ఎందుంటివి? యే మైతివి?

సీ. దప్పిచే నాలుకఁ • దడిపొడిలేక దా
హము దాహమని యెంత • యడలినావో
స్మృతిలేక పడిన • స్థితిలోన నే మృగ
మ్ముల పొట్టలోఁ బడి • పోయినావో
త్వరలో జలమ్ము సో • దరుఁడు తేలేదని
యాగలే కెటకైన • నేగినావో
నిర్దయాత్ముఁడు వని • నిను డించి పోయినాఁ
డని భీతి నెటకైన • నరిగినావో
తే. గీ. అకట కష్టముల్ బడలేన • టంచు బల్మిఁ
బ్రాణములఁ దీసికొని యొడల్ • వాసినావో
అప్ప నా కేమిగతిఁ జూపి • యరిగినావో
యెందుమోదు గతిం జేసి • యేగినావో.

అయ్యో! అక్కా! నీ దప్పిఁదీర్పఁ జేతగాని నన్నెంత దూరితివో! నీ మనంబున నేమేమి తలంచితివో! నీ జాడ నెట్లు తెలియును? తెలియకున్న నెట్లు భరింతు? నెట్లు బ్రతుకుదు? నిపు డేమి

సేయుదును? దైవమా! నాకేమిగతి! ఛీ! నాయట్టి యదృష్టహీనుఁ డీ లోకమున నింకొకఁడు కలఁడా!

చ. జనకుని మ్రింగి తల్లి నొక ♦ శత్రుఁడు వట్టిన ప్రాణభీతి నే
మనకయు చూచుచుండి గహ ♦ నాంతరమందున నప్పు దాహమం
చన నది తీర్పలేక యిపు ♦ డాపెను నైతము కోలుపోయి యే
మని మననేర్తుఁ బాపియుత ♦ మైనశవంబునుఁబోలి దైవమా.

ఆహా! ఈశ్వరా! చతుర్దశభువనములలో నాయట్టి హీనుఁడొక బుట్టగలఁడా! నీచే నిర్మింపఁబడు జీవకోటు లనంతములు కదా! ఇన్ని జీవములు చేయనిపగ నీకు నేనే చేసితినా? ఒకవేళఁ జేసితినే కానిమ్ము ఒక్కసారి నన్నగ్నిలోఁ గాల్చి భస్మముచేయరాదా? ఏదోయొక ప్రవాహమున ముంచి చంపరాదా? దీనుఁడనైన నన్నిట్లు నిర్బంధించి వేధించెదవు. నీవేమో దయామయుఁడవని యందఱందురు కాని లోకానుభవమునుబట్టి చూడ నీయట్టి కఠినుఁ డింకొకఁడు లేఁడని తోఁచెడిని.

సీ. నీవె మాపతియను ♦ నిజమైన దాసుల
కెపుడు కష్టములనే ♦ యిత్తువుగద
నీవె రక్షకుఁడని ♦ నిను నమ్మ భక్తులఁ
బలురోగములకుఁ బా ♦ ల్పరతువుగద
నీవె మాకన్నింట ♦ నేతవనెడివారి
నొంటిజేసియుచూచు ♦ చుందువుగద
నీవె మాదిక్కను ♦ నిశ్చలమతులను
క్షితిని దరిద్రులఁ ♦ జేతువుగద

తే. గీ. నీవె మాగతియని సదా ♦ నిన్ను నమ్ము
జనముల బరీక్ష చేతువు ♦ చచ్చుదాఁక
చచ్చిపోయెడివాని లో ♦ చనములందు
వ్రేళ్ళబెట్టి త్రిప్పెడువాని ♦ విధమునఁ గట!

హృదయమా, యింకేల పరితపించెదవు జాతస్యమరణం ధ్రువమనునట్లెన్నటికైనఁ జావుతప్పునా? నాతల్లి మొదలగువారిఁ గోల్పోయి మొండివలె బ్రతికి యేమి బావుకొనుటకు? ఈపాషాణమున తల వ్రయ్యలు చేసికొని ప్రాణముల విడిచెదను. (అని నడచును.)

(ఋషులు కొంద ఱెదురుగ వత్తురు)

ఋష—కుమారా! యేల దుఃఖించెదవు? నీవెవరు?

కన—మహాత్ములారా! వందనములు.

ఋష—మేలగుగాక! ఎచటికేగెదవు?

కన—మహానుభావులారా!

ఉ. దీనుఁడ నెందుఁ జూచినను ♦ దిక్కొకయింతయు లేదు పొక్క నీ
కాననమందుఁ గ్రుమ్మఱుచుఁ♦గాయమువాయుట కేయుపాయము
న్గానకయుంటి నన్నుఁ గృపఁ ♦ గాంచి వధింపుఁ డటొప్పకున్న మీ
లో ననుఁ గల్పుకొండికను♦లోహము హేమముఁ జేయుచాడ్పునన్.

ఋషు—కుమారా! నీచరిత్రమంతయు మాకు దివ్యదృష్టివలన బోధపడినది. ఇఁక వగవకుము. (ఒకదారి చూపుచు) ఈ మార్గమునఁ బొమ్ము. కొలదికాలములో నీకన్నివిధముల మేలు చేకూరును, మాకు గాలాతీత మగుచున్నది. పోవుచున్నాము. దుఃఖింపకుము. (పోదురు)

కన—ఆహా! ఏమి యీయాశ్చర్యము! నాకేమి? మేలుచేకూరు టెట్లు? అయ్యో! యెక్కడి యడియాసలు?

ఉ. అందఱిఁ బాపుకొంటి నట ♦ లైనను చావఁగనుంటిఁ గోర్కెలో
డెందమునుండి జాఱఁగను ♦ డించి తపించుచునుంటి మానులో
ముందిక నేమొ మేలగును ♦ పొమ్మనిరీ తెర వేటి భ్రాంతి హా
యందవి ప్రామానిపందులకు ♦ నానవహించిన లాభ మేమగున్.

(యోచించి) ఐనను మహాత్ముల చరిత్రము లత్యద్భుతములవి నమే. వారిచిత్తానుసార మార్గముననే పోయి చూచెదగాక!

(నిష్క్రమించును)

[కమలాదేవి ప్రవేశము]

కమ—ఆహా! ఎట్టెటో యా పుణ్యాత్మురాలివలన విడిపింపఁబడి భయావృతచిత్తనగుటచే దారి తెలియక నీ భీకరారణ్యంబుఁ జేరితి. ఇటనుండి యెచటికేగుదు? ఎచటికేగినను నాకేయాప్తులు న్నారు? ఉండిరనుకున్నను పోయి యేమి మేలనుభవింపఁగలను? ఇఁక నా బ్రతుకే నిరర్థకము.

చ. కనులను నన్నుఁ బెట్టికొని ♦ కాచెదు నావిభుఁడస్తమించె ముం
దునయిన వృద్ధినొందెడి సు ♦ తుండుఁ గుమారిక చచ్చియుండు రే
ను సటులఁ జచ్చిపోవునటు ♦ నోమమిఁ గష్టము లొందుచుండిఁ జి
కఱనివగు శాఖలం దునుమ ♦ గా నిలుచుండిన మొద్దుకైవడిన్.

(తారాకనకులఁదలఁచికొని) హా! బిడ్డలారా! మిమ్ముఁదలఁచికొన్న నాకడుపు పగిలిపోవుచున్నది. విరోధమున సమాత్యచమూపతులసహితముగ నగరిజుని బరిమార్చి, అంతకును దనకోప మువశమింపకున్న నన్నుఁగూడ దనఖడ్గమున కెరచేయుఁగాక! ఏపాపమెఱుగని పసిపాపలు మీ రాక్రూరున కేమిపగఁ జేసితిరి? అయ్యో! నా ముద్దుకూనలారా! గ్రామదేవిముందుఁ గోసెడి మేఁకపిల్లలఁబలె మీ తలలఁ గోసెదనని, యా దుష్టుఁ డపుడు పలికియుండె నట్లుః మిమ్ము నేలఁబడవైచి యాభయంకరాకారు లగు కింకరులు మిమ్ముఁ గదలనీక పట్టుకొని కఱకఱ తలల నఱుకునప్పు డెంత తల్లడిల్లితిరో, యెంత యెలుఁగెత్తి యేడ్చితిరో, యెంతపాపపుజన్మలెత్తితిమని వాపోయితిరో మీతండ్రి నెంతపిలిచితిరో, యా పాపాత్మురాలి గర్భమున నెందుకు జన్మించితిమని పాపిష్ఠురాలనగు నన్నెంత దూఱితిరో బిడ్డలారా! మిమ్ము నఱికినప్పు డెంత గిజగిజఁ దన్నుకొని జీవముల విడిచితిరో. ఆహా! పాపిదైవమా! నీ క్రూర పరీక్షల కెరమై యీయివలె నేనుండ నా పసిబిడ్డల కిట్టి దుర్మరణముఁ జేకూర్చుటకు నీ కేమిపగఁ జేసిరి? నన్ను భగభగమని మండునగ్నిలో మాడ్చరాదా! సలసలమని క్రాగు తైలములో ముంచరాదా! నాశరీరము ముక్కముక్కలుగ ఖండించి చంపరాదా! అయ్యో! నేనెంత పాపాత్మురాలనో! యెంత ద్రోహురాలనో! యెంతక్రూరకర్మురాలనో! యేమిసేతు? నెట్టులీ పరితాపముపశమింతు, నెట్లు భరింతు. నెట్లు జీవింతు? హా! కనకతారలారా!

[ఇంతలో బెబ్బులియొకటి వచ్చి పైఁబడఁబోవ కమలాదేవి యాటునిటు పరువెత్తుచుండ, రాంజట్టి యను నొకశూరుఁడు పులితోన ప్రవేశించి పిస్తోలుతో పులిని గొట్టి చంపును.]

రాంజ—(తనలో) ఈబెబ్బులి యీమెచేయు రోదనధ్వనివిని పొంచుచు వచ్చుచున్న నేఁ గని దీని నంతమొందించితి లేకున్నఁ బాప మీపాపె యెవరో యిప్పటికి పులి కాహారమై యుండును. ఈపె యెవరు?

(పరికించి) ఎవరో సుకుమారివలెఁ గన్పించుచున్నది. ఒంటిగ నిట్లేన్చుట కేమి హేతువై యుండును ?

కమ.—(తనలో) ఆహా ! నా కష్టములఁ బాపను,తనక దీర్చుకొనను వచ్చిన యీ శార్దూలముం ద్రుంచిన యీతఁ ఇంక నా కెన్ని యిడుములు కలుగనున్నవియో కదా ! ఇతఁడ కామింపఁడుకదా ! ఛీ ! యాఁడుపుట్టు వెంత చెడ్డది ! ఎన్ని లని యోర్చుచుందును ?

రాం.—అమ్మా ! నీ వెవరు ? ఇచట నొంటిగ నెందు నీ వగపునకుఁ గతమేమి ?

కమ.—(తనలో) ఈతఁ డెవరోకాని సధర్మునివలెఁ చున్నాఁడు. [ప్రకాశముగ] తండ్రీ ! నే నొక నిర్భాగ్యురాలన వశమున నా నాథుఁడును, నాత్మజులును గతించిరి. ఏమియుఁ దారితప్పి యీమహారణ్యముఁ జేరితి అయ్యా ! నన్ను భక్షింఁ కష్టములఁ బాప నేతెంచిన యీ బెబ్బులిం జంపి యింకను
గష్టములఁ బాప నేతెంచిన యీ బెబ్బులిం జంపి యింకను
నన్నుఁ జంపి పుణ్యముఁ గట్టకొనుము.

రాం.—అమ్మా ! నీ వెవరవో పూజ్యురాలవుగాఁ గ చున్నావు. వైరాగ్యముతో నీ విచటఁ జావనేల ? నాకిద్దఱు లున్నారు. ఆ కుఱ్ఱలును ముద్దుల మాటఁగట్టు చుందురు. దిక యొక్క తె పీయఁడవినిఁ బొక్క నేటికి ? నాయింట నాపుత్త్రిలత తోఁ మనఁ గాలముఁ గడఁపుచుండుము. నిన్ను నాబిడ్డవలెఁ కొందును నీవు నా కేమి పనులు చేయనక్క అలేదు. నిన్నుఁ జ బాపము నాకేమీ కడుజాలి పుట్టుచున్నది. నీమనంబున న తలంపకుము. నీ కెందును లోపము రానీను. పూర్వకర్మానుసా గలిగెడు కష్టసుఖములకు దుఃఖానందములతోఁ బనిలేదు. అవ నీవు భయపడక నా వెంటరమ్ము.

కమ.—(తనలో) ఇది నిక్కువమేమై యుండునా! దురా నడత లేమియుఁ గన్పించుట లేదు. అయిన నేఁ జేయున దేమి క

ప్రాణములఁ దీసికొందమన్నను సమ్మతింపఁడు దయామయుఁడైనచో యిట్టి నన్ను విడిచిపోనుగూడ సమ్మతింపఁడు. నా ప్రారబ్ధమెట్లున్నదో యట్లు జరుగక తప్పదు. (ప్రకాశముగ) అయ్యా! నీవింత నమ్మకముగఁ జెప్పుటచే వచ్చెదను.

రాంజ — రమ్ము, సందేహింపకుము. (నిష్క్రమించును)

4 వ రంగము.

[విజయసేనుని కోటసింహద్వారము, భటుఁడు ప్రవేశము]

భటు — అయ్యయ్యో! మేమెంత దురదృష్టవంతులము. ధర్మాధర్మవిచక్షణాధురీణుండును, భూతదయార్ద్రచిత్తుండును, శౌర్యధైర్య సాహస పరాక్రమోపేతుండు నైన మా విజయసేన మహారాజుగారి మిత్రుఁడగు నుదయసేన మహారాజు కుటుంబ కష్టముల విని వారికి మేలొనర్పఁ గ్రూరసేనునిపైకి దాడివెడలి యొక యరణ్యమున ప్రొద్దు గ్రుంకుటచే; సేనల సహితముగ శయనింప నుదయమగుసరికి మహారాజుగారొక్కరు మాత్రమే కనుపించరయ్యె; ఆ యడవినంతయుఁ జెట్టు గుట్ట పరికించినను నేమాత్రము జాడ చిక్కదయ్యె. ఈ ఘోర వార్త విని, మా మహారాజ్ఞిగారాహార నిద్రలు లేక నేలఁబడి విలపించుచున్నది. ఆ కష్టముఁ గన్నులఁజూచిన నెట్టి కఠినులైనఁ గటకటబడి కన్నీరు విడువకుందురా! ఏకష్టము లెట్లున్నను ప్రస్తుతము రాజులేమిం జేసి రాజ్య మరాజకమై ప్రజ లన్యాయవర్తను లగుచుండిరి కదా! ఆ కారణముననే యీ సింహద్వారమున దుర్గను ప్రతిష్ఠించి, కవాటము వేసి యెవరిచేతనీకవాటము తెరవఁబడునో వారి నీ రాజ్యమున కభిషేకింతమని యమాత్య చమూపతులాదిగాఁగల వారాలోచించి యట్లొనరించి నన్నిచటఁ గాఁపుండునట్లు నియమించిరి. ఇన్ని దినములు గతించినను, నొకఁడైన నీ తలుపుఁ దెరచినవాఁడు గాఁడు. సకలదేశములయందు వేలకొలఁది చారులు వెదకినను మా భూపతి జాడ యించుకైనఁ జిక్కుటలేదు. ఇది మా దురదృష్టము. మా దేశమున కింక రాజు దొరకఁడేమోగదా! (అని తిరుగుచుండును)

కన — (ప్రవేశించి) ఋషులయానతి నింతవఱకేతెంచితిఁ గాని మేలు మాత్రమేమి చేకూరలేదు.

భటు—ఇతఁ డెవరో ద్వారాభిముఖుఁడై వచ్చుచున్నట్లున్నదే!

కన—ఇచట నొక ద్వారము మూయఁబడియున్నది. తెరచి లోని కేగి కొంచెము విశ్రమించెదను. (తెరచును)

భటు—(సంతోషముతో) ఆహా! మేము నేఁటికి ధన్యులము. (కనకునితో) అయ్యా! మీ రెవరు?

కన—నే నొక రాజకుమారుఁడను.

భటు—సరే! యిఁక మాకడగండ్లు కడముట్టినవి. అయ్యా! ఇటు ఇటు.

కన—ఇదెవరికోట?

భటు—ముందన్నియు నివేదించెదను దయచేయుఁడు.

(నిష్క్రమించును)


తృతీయాంకము సంపూర్ణము.

భా గ్య రే ఖ

గ్రంథకర్త:-కోపల్లి వేంకటరమణారావుగారు.

పెద్దమనుష్యులమని, ధర్మకార్యనిర్వాహణదీక్షా పరతంత్రులమని పెద్దపేర్లు బెట్టుకొని మహిళాసమాజములకు, ననాథశరణాలయములకు సెక్రటరీలగానుండి సమాజములోనొక బాలికను రహస్యముగాఁ బ్రేమించుచు, దుర్మార్గానువర్తియైన కృష్ణశాస్త్రి యనునొక అనాథాశ్రమపు సెక్రటరీచరిత్ర. ఆసెక్రటరీ ప్రేమించిన బాలికనే యొక ఆశ్రమపువిద్యార్థి ప్రేమించి యెన్నియో యాటంకములు రాఁగ, వానిని సాధించి సెక్రటరీయత్యాచారములను బాలకవర్గమువారికిఁ బట్టి యిచ్చి కార్యసాఫల్యముచేసుకొన్న మీనాప్రభాకరముల ప్రణయగాథ. పాలవాళ్ళను, పెరుగువాళ్లను, మోసముచేసి వారి పెట్టుబడులవలన కాఫీహోటళ్ళు పెట్టి యాఖరికి దివాలాతీసి తమయింపుడుఁ గత్తెలచేతఁ బరాభవమునొంది కళ్ళుపోయి మోక్షసాధనమునకై పరమేశ్వరుని ధ్యానించు యొక కాఫీహోటలు కీపరుకట్టుకథ యంతర్నాటకముగ హాస్యరసప్రధానముగు ఘటము. ఈనాటకము శ్రీజయపురము మహారాజావారి సమక్షమునను, సాలూరి కవిమండలివారి సమక్షమునను ప్రదర్శింపఁబడి పారితోషకములను యోగ్యతాపత్రములను పొంది సాంఘికనాటకముల సభాతాంబూలము పుచ్చుకొనినది. ఆంధ్రభాషాయోషామణి పదమునకొక రవ్వలవడ్డాణమువంటి సాంఘిక నాటకము.

వెల 1—0—0



ఓం

కనక్తారానాటకము

చతుర్థాంకము

1-వ రంగము.

(నలుగురు దొంగలు ప్రవేశము)

1 దొం.—అరే మనకంటే మించినోళ్లీలోకంలో వోరున్నార్రా?

2 దొం.—మనకంటె మించినోఁడింక పుట్టిరాల్సిందే.

3 దొం.—మనకంటె మించినోడు లోకంలో లేఁడని పేల్తూండారుగందా మనబూశన్నింటే బుఱ్ఱల్తియ్యడ్రా!

4 దొం.—మనబూశన్నకు పెబువైన కూరయ్యదొరగార్ని మరిసిపోయినార్రా.

1 దొం.—అరే తెల్తక్కువెదవల్లాలా! ఆరుండమట్టే మనకంటె మించినోడు లేఁడని సెప్పాల్సొచ్చింది. లేకపోతే మన్నడిగిందోడిశా?

2 దొం.—అవునిశా! యింక మనకోఁ డడ్డం?

3 దొం.—మనకడ్డం రావటానికి, బెమ్మదేవుఁడి తరమా?

4 దొం.—యెక్కడి బెమ్మిశా! ఆ డబ్బ శాతగూడ గాదు.

1 దొం.—అరే మనం పెట్టిపుట్టినాంరా. మన బూశన్నకి కూరయ్య దొరగారికి ఆవుసు శానా లుండాల్నని పాటపాడుకొంటా ఆడదాంరాండ్రా?

బూచి—[ప్రవేశించి కోపముతో] మొద్దుగాడ్దుల్లాలా! పొట్టల్నిండా మూఁడేసి సిప్పలకూడు మెక్కి కన్ను మిన్నెరిక లేక తిరుగుతుండాట్రా. ఆనాఁడు కూరయ్యదొరగారిమీద కిద్దానికెల్లే రాజోర్నిపట్టుకొచ్చి కైదులోయేసి, కాయిలి బాగుండమని సెప్పితే మీకేం కాయిలుండాట్రా?

1 దొం—మన దేవరతోఁడ్రా? కాయిలి కాత్తానేవుండాంరా.

బూచి—యేంకాత్తుండాట్రా? అన్నిసూపిత్తానురా [వెన్నుఁ జఱచును]

బూచి—ఓరి దున్నల్లాలా! ఆఁడు కైదుకానా పగలగొట్టుకొనెల్లిండురా. (నిష్క్రమించును)

1 దొం—ఆ డిప్పు డందుల్నేవుండఁడ్రా, అబ్బా! యెన్నుపగిలేటట్టు గొడితియేంరా!

2 దొం—అరే! యిప్పుడు సూసొత్తింగదరా! యింతలోనే యెట్లాపగలొట్టుకొ నెల్లిండురా!

3 దొం—మన కూరయ్యదొరగారింటి బుజ్జాత్తియకతప్పదులే, జావండిగాడ్దుల్లాల.

4 దొం—అరే; అప్పటినంది మనకు మించినోఁ డోఁడు లేఁడనిపేల్తిరే? యీఁడు మనందర్ని మింగేటోడుగాఁడ్రా! బూశ న్నెక్కడికో యెల్లెనేంరా?

విజ—(ప్రవేశించి)

శా. ఓరోరీఖలచిత్తులార యిటు గ ♦ ర్వోన్మత్తులై క్రూరులై
చోరత్వంబున సంచరింపుచు జన ♦ క్షోభంబుఁ గైకొంచు ను
న్నారా? నాదు భుజాబలంబున మిము ♦ న్నాశంబు నొందింతు సీ
తారాముం డసురాళి మాపినటు మ ♦ త్ఖడ్గంబుచే నిత్తఱిన్.

[దొంగలు నిష్క్రమింతురు.]

విజ—ఛీ! హీనులారా! పాఱిపోయితిరా పొందు ఎట్లోయుపాయముచేఁ గారాగృహమునుండి యీవలఁబడితి, గాని, యీ దుష్టుఁడగు చోరుఁడు నావలెనే యింక నెన్నిప్రాణులఁ గష్టపెట్టుచున్నాఁడో; వీనిని బరిమార్చి లోకమునకు మే లొనర్చెదను.

(ముందునకుజూచి) అదుగో నాచోరుఁ డెవ్వఁడో యతిదుఃఖిత యగు నొకకన్యం బట్టుకొని యిటులే వచ్చుచున్నాఁడు. చాటుననుండి కని పెట్టెదను. (డాఁగును)

బూచి—(తారనుబట్టుకొని ప్రవేశించి తనలో) ఆడుతిప్పిచ్చి కెల్లినట్టిదిగూడాత్తే నానోట మన్నడాల్సిందే. యీయాల బేత్తారంబే గెల్లి దేవరకు బలిచ్చేత్తా (తారతో) అబ్బసెవులు గింగురు మనేటట్టు గీ, గీ, యని యేమేడుత్తదిరా, నైపూకోస్ పూకో.

తార—అయ్యో! దైవమా! యిపుడు నాకెవరు దిక్కు! హా! నాప్రియసోదరా!

చ. జలములఁదెచ్చి నమ్మఁగనఁ ♦ జాలకయేక్రియ జేరినాఁడొ? నేఁ
బలుకకయున్నఁగా నడవి ♦ పాలయి క్రుమ్మఱు చెంతకుందిలో?
యలసి నిరాశఁబూని యెట ♦ నైన మృతింగనినావొ? యయ్యయో
యిల నెవరైన బుణ్యమున ♦ కేగినఁ బాపము రాకయుండునే.

ఆహా! తమ్ముఁడా! మొదటినుండియు మనము—

సీ. ఒక కండ చెదరి మే ♦ నొకటిమాత్రమె గాక
యవనిపై నుద్భవ ♦ మందినాము
ఒకతల్లి ప్రేమచే ♦ నొసగెడి చనుఁబాలు
ద్రావుచుఁ బెద్దవా ♦ రమయినాము
ఒక యీడుగల్గు బా ♦ లకులఁ గూడియు నాట
లాడుచు నతిముద ♦ మందినాము
ఒక పొత్తులోఁ దిను ♦ చొకచోట శయనించు
నొకటిగా నెడఁబాయ ♦ కుండినాము

తే. గీ. చివర కొకచోటనే మృతిం ♦ జెందనుండి
యిప్పు డెడఁబాయగా నైతి ♦ మీవు నేను
నుదరమందు నున్నప్పటి ♦ నుండికలసి
యున్న జీవదేహంబుల ♦ తెన్నువఁ గటా.

బూచి—యేడు-యేడువ్, ఆక రేడుపు. ఇంకానేపాగినంక నీ యేడుపనుగుద్దిలే.

తార—ఆహా! ఈశ్వరా! నీపరీక్ష కిది తుది కాఁబోలు. నీ వింక నెట్టికష్టములపాలు సేసినను, మర్కటకిశోరంబు చందంబున విడువక నిన్ను స్మరింపుచు నాజీవములఁ బాసెదను.

బూచి—ఇంకేమన్నేదుత్త వేమొ యేదువ్. అయిందా, ఒగరా (పోదురు)

విజ—[తనలో] ఎక్కడికిపోవునో నేనును పోయెదను.

[పోవును]

2-వ రంగము కాళికాలయము.

బూచిగాఁడు తారను బట్టుకొని వచ్చును.

విజయసేనుఁడు వెనుకప్రక్కవచ్చి డాఁగును.

బూచి—పో. అమ్మోర్ని పూజిచ్చు పో.

తార—(ఊరకుండును)

బూచి—పూజిచ్చౌ (కత్తిజూపుచు) ఇదుగో! కబరదార్ పూజిచ్చౌ? డండమైన పెద్తావా లేదా?

తార—(గడగడ వడకుచు) తండ్రీ! నన్ను నిష్కారణముగఁ జంపిన నీకేమి లాభము! ఎంతధైర్యము దెచ్చుకొనెద మనుకొన్నను తెళతళమని మెఱయు వాడిఖడ్గంబుఁ జేతఁబట్టి లయకాలునివలె నటుక జూచుచు నెదురుగ నీవు నిలిచియున్న నాధైర్యము నిలువకున్నది. అయ్యా! నీయింటిముందు బానిసనై పడియుండెదను. నన్నుఁ జంప కుము. నీపాదములకు మ్రొక్కెదను. (మ్రొక్కును)

బూచి—లెగులెగు, నాకాల్లకెందుకు మొక్కుతా, అమ్మో రికి మొక్కు.

తార—(తనలో) అయ్యో! పాపివిధీ! నన్ని కాళి కాహారా ర్థమేసృజియించితివా? ఓజగజ్జననీ! కాళికాంబా!

చ. కరుణ నమస్తలోకముల ♦ గల్పనఁ జేసినదానవౌటచే
నరయఁగ సర్వజీవములు • నాత్మజులేకద నీకు? నేను నం
దరివలెఁ గానటంచు పయ ♦ దప్పి ననుం దినఁ జూచుచుంటి వి
ధ్ధరణిని నెట్టిచోట్టయగు ♦ తల్లియు సంతతి మ్రింగఁజూచునే!

బూచి—యేం మొద్దులాగ నిల్చున్నా?

తార—(వినయభయములతో) తండ్రీ! నామోడలు గడగడ వడఁకుచున్నది. నోట మాట రాకున్నది నాలుక తడఁబడుచున్నది. నన్ను మన్నించి చంపక విడువుము.

బూచి—బాగుంది, నిన్నిడవటానికి తెచ్చిన్ననుకున్నావు. (వెండ్రికలు పట్టికొని) అమ్మోరికి, మొక్కు (అని వంచుచు)

తార—(భయముగ) హా! ఈశ్వరా! నారాయణా! దేవేంద్రాది దిక్పాలులారా! ఆర్తరక్షకులారా!

విజ—(పిస్తోలుతోఁ గొట్టి దొంగను చంపును.)

తార—(విజయసేనుఁ జూచి) నాయార్తి నాలించి నన్ను రక్షింప నేతెంచిన నాపాలి వేల్పా! వందనము లొనర్చుచున్నాను.

విజ—చిరంజీవివి వగుదువు గాక. అమ్మాయీ! నీ వెవరు?

తార—అయ్యా! పోనున్న నాప్రాణములనొసంగి రక్షించిన నిన్నెంత కొనియాడుదును? మీవంటి యార్తరక్షకు లే లోకముననైన గలరా?

విజ—(తనలో) ఈమె న న్నొక వేల్పుగాఁ దలంచుచున్నట్లున్నది! (తారతో) అమ్మాయీ! నేను వేల్పును గాను ఒక మనుష్యమాత్రుఁడనే.

తార—అయ్యా! నీవు మనుష్యుఁడవైన నేమి, ప్రాణము లిచ్చి రక్షించినావు. నాకు దేవునికంటె నెక్కువవాఁడవు.

తే. గీ. ఎట్టి వేల్పైనఁ బ్రోవ రా ♦ వే యటంచు
వేఁడుకొనిన రక్షింపని ♦ వేలుపేల?
భూతదయచేతఁ బ్రాణులఁ ♦ బ్రోచు నరుఁడు
వేల్పుకన్న నెక్కువ యన ♦ వినమె ధరను.

విజ—ఓహో! ఈ కన్యకామణి యెంత నీతివిదురాలు! ఈమె కంఠధ్వనియు, యాకృతిపోలికయు నెన్నఁడో చూచినట్లు స్ఫురించుచున్నది (తారతో అమ్మాయీ, నీపేరేమి? నీతండ్రి యెవరు?

తార—(దుఃఖముతో) అయ్యా! నాతండ్రియేయున్న నాకీగతి యేల? నాపేరు మీరడిగిన ఫలమును నేఁ జెప్పినఫలమును లేదు.

విజ—(తనలో) ఏమదీ! యిట్లనుచున్నది! (తారతో) అమ్మా! నీ తల్లియున్నదా?

తార—ఉన్నదో, లేదో తెలియదు.

విజ—(తనలో) ఏమియుఁ దోచదు. [తారతో] అమ్మా! నీ పేరేమి దయచేసి చెప్పుమా?

తార—దిగంతవిస్తారితయశోవిశాలుండగు నుదయసేనభూపతి పుత్రిని; కూ్రరకర్మిణిని. తార యను దానను?

విజ—ఆహా! ఉదయసేనమహారాజా! నేఁటికి నీ యాత్మజ కిట్టి విపత్తు చేకూరినది.

తార—(ఆశ్చర్యపడును.)

విజ—[తారనుదగ్గరకుఁ దీసికొని] అయ్యో! బిడ్డా! నీవెంతటి దుర్దశపాలైతివి? నన్నన్యథా తలంపకుము; నేను మీతండ్రి మిత్రుడను, విజయసేనుఁడను.

తార—అయ్యో! తండ్రీ! భయావృతచిత్త నగుటచే, మిమ్మ ప్పటినుండి గుర్తింపకున్న నాతప్పు క్షమింపుఁడు.

విజ—అమ్మా! మిమ్మందఱిని క్రూరసేనుఁడు చంపినాఁడని కంచుకి పంపినవార్త వినినతోడనే, సైన్యసమేతుఁడనై కూ్రరుని పైకి దాడివెడలి, ప్రొద్దుగ్రుంకుటచే సేనలవిడిసి యీ యరణ్యంబున శయనించిన, నన్నిట్లో యీ చోరుఁడు కొనిపోయికారాగృహమునముంచె నేఁడా దొంగలందఱు మధుపానమత్తులై మైమఱచియున్న సమయ మెఱిగి యుపాయమునఁ గారాగృహ భిన్నమొనర్చుకొని బైటఁబడి, నిన్నుఁ గొనివచ్చుచుండుటఁ జూచి వెంబడినే యేతెంచి, యిట్లొనర్చితి. అమ్మా! నీవొక్కదానవై యెట్లు బ్రతికితివి?

తార—అయ్యో! భూభరముకొఱకు (అని దుఃఖించును.)

విజ—(తనలో) అయ్యో! ఎంతకష్టమెంతకష్టము! ఇప్పుడు నేనా గాథనేమాత్ర మడిగినను దుఃఖ మాపలేదు. కొంతయోదార్చిన పిదప నడిగెద, ఏమో ఘోరముగ నున్నట్లే యున్నది. (తారతో) అమ్మా! చల్లని యీవృక్షముక్రిందఁ గొంత విశ్రమింతము రమ్ము.

(పోవుదురు)

3-వ రంగము

(రాంజట్టి మందిరము-కమలాదేవి, అనంతుఁడు,
గ్రీష్ముఁ డను బాలురు ప్రవేశము.)

కమ—[అనంతు నెత్తుకొని గ్రీష్మునొకచేతఁబట్టుకొని] అన్నలారా! చిన్నతనమునఁ గష్టపడి విద్య పూర్ణముగ నభ్యసించినచోఁ బెద్దవారైన పిదప సుఖపడుదురు. పాఠశాలకుఁ బోననుటతప్పు కాదు?

అనం—(చంకనుండి) ఊఁ—నేను పోను. అయ్యవారు కొట్టుతాఁడు.

కమ—చక్కఁగా పాఠ మప్పగించుచుఁ దప్పక పాఠశాల కేగుచున్న నయ్యవా రేల కొట్టును?

అనం—ఊఁ—ఊఁ—నేను పోను. (చంకనుండి జాఱును)

గ్రీష్మ—అమ్మా! నిన్నఁ దమ్ముఁడు రాకున్నను, నేను పోయి చదువు కొనలేదు?

కమ—[అనంతుని దింపి గ్రీష్ము నెత్తుకొని ముద్దాడి] నాన్నా! నీవు మంచివాఁడవు, బంగారు కొండవు.

అనం—(ఏడ్చుచు లోనికిఁ బోవును.)

గ్రీష్మ—తమ్ముని కెప్పుడుఁ జిఱుతిండి కావలెనని యేడ్చును నేను పోరుసేయుచున్నానమ్మా?

కమ—అన్నా! నీవు కడు మంచివాఁడవు.

(రాంజట్టి చిన్నభార్యయగు రాధాబాయి తనకొడుకగు
ననంతు నెత్తుకొని ప్రవేశము.)

రాధా—[కమలతో] ఏమే దుర్మార్గురాలా! నా సవతివలెనే నీకును నా కుమారునియెడఁ బక్షపాతమేనా?

కమ—అమ్మా! నా కేమి పక్షపాతము! నే నెత్తుకొని పాఠశాలకుఁ బొమ్మని బుజ్జగించిన నా చంకనుండి జాఱి పాఠశాల కేగనని యేడ్చుచు లోనికి వచ్చినాఁడు.

రాధా—వాఁడు చంకనుండి జాఱిన, గ్రుడ్లువెళ్ళఁబెట్టుకొని, గూబవలెఁ జూచుచు, నీ సడమంత్రపువాని నెత్తుకొని బుజ్జగించుచున్నావు? నీ మొగాన రెండుపూటలు పొట్ట పగిలిపోవునట్లు కుంభముఁ

శెట్టిని న్నుంచుకొన్నది? మా పిల్లలకుఁ జక్కగా దాస్యముఁజేయుటకా? నీకు పొగ రెక్కుటకా? దింప వేమి వానిని? [గ్రీష్మునిఁజూచి మొద్దువలె నెంత బాగుగ చంక నున్నావురా?

కమ—(గ్రీష్ముని దింపును.)

రాధా—[అనంతునిచ్చుచు] వీని నెత్తుకొని బుజ్జగింపుము.

కమ—(అట్లు చేయుచుండును.)

రాధా—(గ్రీష్ముని చేయిఁబట్టుకొని తనలో) వీఁడామాకెమ్మకుఁబుట్టినది మొదలు వీనిమీఁదను నాసవతిమీఁదను, నాభర్త కడుఁ బ్రేమగానుండును మ మ్మొక హీనులాగాఁ గనుచుండును. వీని నెటులైన మాయముఁ జేసితి నేని, నా కుమారుని పీడయు, నాపీడయుఁ బాయును. నిన్నఁ గొంతవిషముఁ గూర్చితిఁగాని, వీలుకలుగదయ్యె. నేఁడెట్లో యుపాయమున నది వీనికిఁ దినిపింపవలయు.

గ్రీష్మ—అమ్మా! నే దాహము త్రాగివచ్చెదను. నన్ను విడువుము.

రాధా—(తనలో) నాకోరికయే సిద్ధించె (ప్రకాశముగ) పాలలోఁ జక్కెర వేసి యుంచినాను. ఇచ్చెదరమ్మా. (గ్రీష్మునితో నిష్క్రమించును.)

అనం—మాయమ్మ పోవుచున్నది. నేను పోతాను దింపూ.

కమ—తండ్రీ! వలదు. మీయమ్మ యిపుడే వచ్చును.

రాధా—(గ్రీష్మునితోఁ ప్రవేశించును,) నీవు వీని నాడింపుచుండుము నే ననంతున కన్నముఁబెట్టి తీసుకొనివచ్చెదను (గ్రీష్మునిచ్చి తన కొడుకుతో నిష్క్రమించును.)

కమ—(గ్రీష్మునిఁ దొడపై నిడుకొని కూర్చుండి) అన్నా! నీ వన్నముఁ దిన్నావా?

గ్రీష్మ—అప్పుడే తిన్న! కాని, అమ్మా! నీవు తిన్నావా?

కమ—లేదు.

గ్రీష్మ—ఎందుకు తినలేదు? మాయమ్మ తినుమనలేదా! నేనుఁ బోయి పెట్టింతునా?

కమ—అన్నా! వలదు. మిమ్ముఁ బాఠశాల కంపి వచ్చి భుజించెదను. తండ్రీ! నాపై నీదయ పూర్ణముగ నున్నదా!

గ్రీష్మ—నిన్నుజూచిన ... దేవునాకు మాయమ్మ జ్ఞప్తికి ...ందు.

కమ—తండ్రీ! సీదయ. ఇంతమాత్రమునభిమానము ముంచినం ...లును. (ముద్దిడుకొనును) ఆహా! యీగ్రీష్ముని పలుకులు విన్నపు ...ల నాబిడ్డడు కనకసేనుడు జ్ఞాపకము వచ్చి కడుపు పగిలిపోవుచు ...ను. తండ్రీ! కనకసేనా! నీముద్దులు పెద్దయుడవిపాలయ్యెగదా!

సీ. "అమ్మ యన్నముపెట్టు" ♦ మని యడుగును విప్పు
డెవరిని వేడెదవు ♦ నీవు కుమార!
భూమణాదులకునై ♦ పోరుజేసిన విప్పు
డెవరిని జేరు సీ ♦ తువు కుమార!
ఎత్తుకొమ్మని చేత ♦ లిత్తువుగద యిప్పు
డెవరికి చేతు లి ♦ త్తువు కుమార!
అప్ప నన్నేమిరో ♦ యనెనని యల్గును
వెవనిపై నిపు డల్గు ♦ దువు కుమార!

గీ. ఆటలాడి యలసివచ్చి ♦ యంకమందు
విశ్రమించెద విపు డెట ♦ విశ్రమింతు
వకట! కడుపు దుఃఖము పెట్టి ♦ యరిగినావె
రాయిబోలెను భూమిపైం ♦ బ్రతుకుమనుచు.

గ్రీష్మ—అమ్మా! నానాలుక తిమ్మిరిబట్టినట్లున్నది కన్నులు ...రుగుచున్నవి. నాకేమో భయమగుచున్నది.

కమ—(సంభ్రమముతో) అదేమితండ్రీ!

గ్రీష్మ—(క్రిందంబడిపోవును)

కమ—హా! నాతండ్రీ! (గ్రీష్మునిపైబడి) అయ్యో! కుమారా! ఇంతలో ముద్దుమాటలాడి పడిపోయితివి. నే నేమి సేయుదు. నీతల్లి దండ్రులుచూచి యెట్లు భరింతురు? నన్నేమందురు? వారికి నేనేమి చెప్పుదు? ఓజగద్రక్షకా! నన్నేమి సేయుచుంటివి? ఇంతకన్న నన్నేమి చేయగలవు? ఏమిచేసిన నాకేమి భయము?

మ. నను నత్యంతముదంబుతోం బెనుచు నా ♦ నాథు న్వనజంపి కూం
తును నాముద్దులసూనుం బాపి నను నెం ♦ తో గాసినొందించిత్రి...

తివి నెట్లో నముఁ బ్రోచువాని సుతుఁడీ ♦ తీరౌనటుల్ సేసి లో
చనముల్ వల్లఁగ నీవునుంటివిగదా ♦ యింకేమి నాకీశ్వరా!

(రాంజెట్టి రత్నాబాయి ప్రవేశించి)

రాం—ఎవరిచట నేడ్చువారు? (పడియున్న కొడుకుంజూచి) హా! కుమారా! యిదియేమిగతి? యేల యిట్లు పడియుంటివి?

రత్నా—(కుమారునిపైబడి) అయ్యో! నాతండ్రీ ఇంకేమున్నది? నాకొంపమునిగినది. (ఎదమోదుకొనుచు) అమ్మయ్యో! నా కడుపు కాలిపోయినది. ఇఁక నాకేమిదిక్కు? నేనేమిచేతు? హా! పుత్రా! పుత్రా!

రాం—అయ్యో! తండ్రీ! యిప్పుడేగదా నిన్ను పాఠశాలకుఁ గొనిపొమ్మని చెప్పితి. ఇంతలోనే నీకేమిగతి పట్టెనురా నాతండ్రీ! నిన్నెవరేమనిరి?(కమలతో)కమలా నాకుమారుఁడిట్లేల పడియున్నాడు?

కమ—నిష్కారణముగ నాతొడపైఁ గూర్చుండియుండి యొడలేమో తిరుగుచున్నదని పడిపోయినాఁడు. తండ్రీ! ఇంతకు నేనేకౄరకర్మిణిని. నేనే దురదృష్టవంతురాలను.

రత్నా—అమ్మా! తొడలపైఁ గూర్చున్నవాఁడు నిష్కారణము మృతినొందిన నాదురదృష్టముగాని నీదురదృష్టమేలయగును.

రాధా—(ప్రవేశించి) అయ్యో! ఇదేమి! హాకుమారా! ఆట్లేల పడిపోయినావు? నిన్నేపాపులిట్లు చేసిరి? హాతండ్రీ! (అనిరుచ్చితముగ నేడ్చును)

రాంజ—అమ్మా నిష్కారణముగ నీ తొడలపైనున్నవాఁడు మృతినొందెననిన నెవరైన నమ్ముదురా?

కమ—అయ్యా! నేను వేఱేపాప మెఱుఁగను.

రాధా—ఏమీ నీతొడలపైఁ గూర్చున్నవాఁడు మృతినొందినాఁడా? ఏమీ యేమీ చెప్పవు? నాధా ఇంకేమున్నది. ఈపాపాత్మురా లింతకుమున్ను మన పుత్త్రిల పాఠశాలకు గొనిపోవుచుండ, మన పుత్త్రి లెత్తుకొమ్మని పోరు చేసిన, ఏదియో విసుగు గొని గొణుగు చుంతలో, నేననంతున కన్నముఁ బెట్టెదనని

కొని పోవుచుండఁ దానును గ్రీష్మునిడించి లోనికివచ్చి గిన్నెలో బాలుఁబోసికొనిపోయె అయ్యో! వానిబుజ్జగించుటకుఁ బాలుఁద్రాపు నేమో యనుకొంటినిగాని, యింతచేయు ననుకొనలేదు. (కమలను చూచి) ఓసీ దుర్మార్గురాలా! యింతటి గొడ్డురాలవే. పసిపాపని జంపుటకు నీ మనం బెట్లొప్పెనే? వాండ్లను సాఁకుటకు నీకు చేత గాకున్న నాచేత గాదని చెప్పిన నిన్ను నిర్బంధింతుమా? మా కొడుకుల మేము కన్నులలోఁ బెట్టుకొని సాఁకుచుందుముగదా. అయ్యో! నాథా! అనంతుని నేఁ గొనిపోకున్న వాఁడుకూడ నిదివఱకు అన్నను కేరం బోయెడివాఁడే కదా! (గ్రీష్మునిపైఁబడి) హా కుమారా! నీ కేమి గతి పట్టెరా!

రాంద—(కమలతో) ఓసీ దుర్మార్గురాలా! పాపిష్ఠురాలా! నీవు నాఁ డరణ్యములోఁ జచ్చెదనని, దుఃఖించుచుండ, యోదార్చి నిన్నుఁ గొనివచ్చి నా బిడ్డవలెఁ బోషింపుచున్న నా పుత్త్రుని బొట్టఁ బెట్టుకొని యేది యెఱుఁగవ ట్లుంటివి కదే. నాపుత్త్రుని పాలిటి మృత్యుదేవతనుఁ బోలె, నిన్ను బుద్ధిపూర్వకముగఁ దెచ్చి యింటఁ బెట్టుకొంటిఁగదే. రక్షించినవాని భక్షించుటకు నీ మనం బెట్లొప్పెనే దుష్టురాలా!

కమ—[నిశ్చేష్టిత యగును]

రత్నా—అయ్యో! పాపాత్మురాలా! కూఁతురుఁ గుమారుఁడు జచ్చినారని యెంతయో కడుపుదుఃఖముగలదానివలె, నటించితివికదే. మాపుత్త్రుల కాధారమై యుందువని నిన్నొక దైవముగాఁ జూచుకొన్నందులకు నాకొడుకునే మ్రింగితివిగదే. నీచేతఁ గాదని చెప్పిన దండింతుమా. (కొడుకుపైఁబడి) హా! కుమారా! నీయొడలెల్ల నల్లబడుచున్నదేల? హా! నను గన్న తండ్రీ! హా! నాతపఃఫలమా! హా! పుత్త్రా! పుత్త్రా!

కమ—(దుఃఖముతోఁ దలవంచుకొనును)

రాధా—ఓసీ మారెమ్మా! నలుగురికిఁ జూడ సంగనాచివలె నుంటివిగదే! ఏమి యెఱుఁగని ట్లుండి యెంతపనిఁ జేసితివే; నాటినుండి

యెంత నక్క వినయములు గనుపించితివే. మా కొడుకును కడిఁగా జేసుకొని మొద్దువలె నేమియు మాటాడవు గదే ?

(రక్షకభటులు ప్రవేశించి)

భటు—రాంజట్టీ! యేమి యీ కలకలము ?

రాంజ—అయ్యా! యీదుర్మార్గురాలు నాపుత్రుల సాఁకుఁ గదాయని యింటఁబెట్టుకొని పోషించు చున్నందులకు, నేఁడు నా సుతునకేమో మందుఁబెట్టి చంపినది.

భటు—అటులనా! అపరాధము నిర్ధారపడినచో నాయువు మూఁడిన దనుకొనుఁడు. సరే! న్యాయస్థానమునకు నడువుఁడు. ఈ శవమును వైద్యశాలకుఁ బ్రస్తుతము తీసికొని పొండు.

(అందఱు నిష్క్రమింతురు)

4 వ రంగము—న్యాయస్థానము.

(కనకసేనుఁడు, మతిమంతుఁడు, దేవబలుఁడు, సువర్ణుఁడు, న్యాయ సహాయులు, కమల, ఖుస్రూ యను సేవకుఁడును ప్రవేశము)

కమ—(బోనులో)

కన—సచివవరా! ఈ నేరమును విచారణముఁజేయఁ బ్రారంభించు చున్నాను.

మతి—చిత్తము. ఖుస్రూఖాన్! రాంజట్టిని బిలువుము.

ఖుస్రూ—రాంజట్టీ! రాంజట్టీ! రాంజట్టీ! (అని పిలుచును)

రాంజ—(ప్రవేశించి) అయ్యా!

మతి—రాంజట్టీ! నీవా బోనులోని సాక్కి నేఁ జెప్పినరీతిఁ బ్రమాణ మొనర్పుము.

రాంజ—చిత్తము. (బోనుఁ జేరును)

మతి—దేవునియెదుటఁ బ్రమాణ మొనర్చి నిజముఁ జెప్పెదనను.

రాంజ—(అట్లనును)

మతి—నీ పేరేమి ?

రాంజ—రాంజట్టి.

మతి—నీ తండ్రిపేరు ?

రాంజ—నానాజీ

మతి—నీ వయసెంత?

రాంజ—నలువదియైదు సంవత్సరములు.

మతి—నీ కుల మేమి?

రాంజ—జట్టీ కులము.

మతి—నీ కేమి జీవనము?

రాంజ—కులవృత్తియే.

మతి—కాఁపురము ?

రాంజ—విశాలనగరము.

మతి—(తా వ్రాసిన పత్త్రిమును కనకసేనున కిచ్చును)

దేవ—(లేచి) రాంజట్టీ! నీకుమారుఁ డెట్లు మృతినొందినాఁడు!

రాంజ—ఈదాసివలన. (దాసిని జూపును)

దేవ—దాసి యెట్లు చంపినది?

రాంజ—మందుఁ బెట్టి.

దేవ—మందుఁ బెట్టుట నీవు చూచితివా?

రాంజ—నేఁ జూడలేదు.

దేవ—సాక్షు లున్నారా?

రాంజ—ఇతరు లెవరును లేరు; నాచిన్నభార్యయగు రాధాబాయి చెప్పుటచేతఁ దెలిసికొంటిని.

దేవ—ఈవిషయమున నీ పెద్దభార్య యేమియుఁ జెప్పలేదా?

రాంజ—లేదు.

దేవ—[కూర్చుండును.]

సువ—[లేచి] ఈదాసిని నెచటనుండి పిలుచుకొనివచ్చితివి? నీయింటనుండి యెంతకాలమైనది?

రాంజ—ఒకనాఁడరణ్యమున నీమె దిక్కులేక విలాపమున సంచరింపుచు నొక్క బెబ్బులివాతఁబడి భయభ్రాంతయై తిరుగుచుండ నే నావలికే వేఁటకై చని యందొక పొదచాటున మాటువెట్టుకొని యున్న వాఁడ నగుటంజేసి, యది చూచి యాబెబ్బులి నంతమొందించి యీమె నోదార్చి నాయింటఁ బిల్లవాండ్రకుఁ గాపాడుటకై

యేర్పఱచి తీసికొనివచ్చితిని. ఒక సంవత్సరమైనది. తదాదిగా నా యింటనే యున్నది.

సువ—ఈమె దేయూరైనది నీకు తెలియునా?

రాంజ—తెలియదు.

సువ—నీ వెన్నఁడు నడుగలేదా?

రాంజ—అడిగినప్పుడెల్ల దుఃఖించుటచేత నది యడుగుటయే మానితి.

సువ—ఊరు పేరులఁజెప్పనప్పు డీమెయందు సందేహమేమి యుఁ గలుగలేదా!

రాంజ—లేదు.

సువ—ఎందుచేత?

రాంజ—నాఁటనుండి యీమె సుగుణములును నడవడికలను జూచుచున్నవాఁడ నగుటచే, నామ మాత్రమున దాస్యపుఁబనుల యందుంచితిఁగాని యెల్లవిషయములను, నాతల్లివలెఁ జూచుచుంటి. ఈ నాఁటికి [నొసలు గొట్టుకొనుచు] నాప్రారబ్ధమునో, మఱి యే కారణముననో, యీమె కంతటి దుర్బుద్ధిపుట్టె. కలనైన నిట్లగునని తలంపనైతి.

సువ—సంవత్సరమునుండి యిదిగాక నీమెయం దొకఁ-దుర్మార్గమైనఁ గనిపెట్టలేదా?

రాంజ—లేదు.

సువ—ఈమెను నీ వేయేర్పాటుతో నింట నుంచికొనినావు?

రాంజ—నా కొడుకుల నీమె కాపాడుటయు, నీమెకు నేను భోజనము జరుపుచుండుటయు.

సువ.—నెల కింతయని ద్రవ్యమేమైన నిచ్చెదవా?

రాంజ—ఈమె నన్నడుగలేదు. నేనియ్యను లేదు! ఆయేర్పాటును లేదు.

సువ—ఈమె మీకుఱ్ఱవానికి బెట్టిన విషము నెట్లు తెగలిగిన దని యూహించితివి.

రాంజ—ఈమెకు మూలిక లనేకములు తెలిసియుండుటచేత.

సువ—అది నీ వెట్లు తెలియఁగలిగితివి?

రాంజ—వ్యాధిగ్రస్తులైన బీద లనేకు లీమెయొద్దకు వచ్చు చుండుటయు వారి కీమె యెవ్వియేని మూలికలఁ జెప్పుచుండుటయుఁ జూచుటచేత.

సువ—ఈమె వారికట్టులఁ జెప్పి ద్రవ్యార్జన మేమైనఁ జేయునా?

రాం—వారీయవచ్చినను దీసికొనదు.

సువ—నీవు నీయిద్దరి భార్యలను సమానముగ జూచెదవా?

దేవ—ఆప్రశ్న యనవసరమైనది.

సువ—నీపెద్దభార్య పేరేమి?

రాం—రత్నాబాయి.

సువ—రత్నాబాయిని కూడ గొంతవిచారింప నవసరమై యున్నది.

దేవ—ఈనేరమున రత్నాబాయి సాక్షిగానేర్పడియుండలేదు.

కన—సాక్షిగానుండకపోయినను యామె వాఙ్మూలముప్రభుత్వమువారి పక్షమున నవసరమైయున్నది. రాంజట్టీ! నీవుపోవచ్చును.

(రాంజట్టి పోవును.)

ఖుస్రు—రత్నాబాయీ! రత్నాబాయీ! (అని పిలచును)

రత్నా—(ప్రవేశించును, మతిమంతుఁడు ప్రమాణముచే యించును.

మతి—నీపేరు?

రత్నా—పేరు రత్నాబాయి; భర్త రాంజట్టీగారు, వయసు ముప్పదిమైదు, వాస మీావిశాలనగరము.

సువ—రత్నాబాయీ! నీకుమారుని మరణమునకుగత మేమి?

రత్నా—(నొసలు కొట్టుకొనుచు) నా ప్రారబ్ధమే.

సువ—ఈదాసి మీాయింట నెన్నఁడేమి నేరముగాని చేసినదా?

రత్నా—నేనెరుఁగను.

సువ—ఈమెకు మందులేమైనఁ దెలిసియుండునా?

రత్నా—రోగులకపుడపుడేవియో మూలికలను జెప్పుట మాత్రము వినుచుందును.

సువ—రోగులకడ ద్రవ్యమేమైన దీసికొనునా?

రత్నా—నే నెన్నఁడు చూడలేదు.

సువ—ఈమెగాని మఱియెవరైనగాని నీకుమారునకు మందు బెట్టినారని కనుమానమేమైనయున్నదా ?

రత్నా—అయ్యా! నాకెవ్వరియం దనుమానములేదు. పుత్త్రి శోకమున నున్ననన్నేమి అడిగెదరు? నన్నింతటితో వదలుడు. నాదుఃఖము నాపుకొనలేకున్నాను.

కన—మంచిది పొమ్మా. (రత్నాబాయి పోవును)

మతి—ఖుస్రూ! రాధాబాయిని పిలువుము.

ఖుస్రూ—రాధాబాయీ, రాధాబాయీ, (అనిపిలచును)

రాధా—(ప్రవేశించి ప్రమాణానంతరము) పేరురాధాబాయి, భర్త రాంజట్టీగారు, వయసు ఇరువదియైదు. వాసము విశాలనగరము.

దేవ—రాధాబాయి! నీసవతి కొడుకగు గ్రీష్ముని మరణము నకు గతమేమో నీవెఱుంగుదువా?

రాధా—ఎఱుగుదును.

దేవ—ఎందువలన మృతినొందినాడు?

రాధా—మందుచేత.

దేవ—మందెవరు పెట్టినారని నీయభిప్రాయము?

రాధా—ఈదాసి పెట్టినది.

దేవ—అదినీకెట్లు తెలియును?

రాధా—ఈదినముదయమున నాకుమారుఁడగుననంతునికన్న మిడుతటి నీదాసి మాయింట గూటిలోనున్న పాలగిన్నెను తీసికొని పోవుచుండ నేఁజూచి యెందుకని యడుగగా అమ్మా! నేఁడు నాకాఁ కలియగుచున్నది. ఈపాలు నేత్రావెదనని చెప్ప మంచిది త్రావుమం టిని. ఆపాలగిన్నె నీమెతీసుకొని పోయెను. పిదప నాకొడుకున కన్న ముదినిపించి నేను వాకిటలోనికిఁ బోవుసరికి దాసియొద్దఁ గ్రిందఁబడి నోటఁ జొంగలువచ్చు గ్రీష్ముని జూచితిని.

దేవ—నీవు నీకుమారునకన్నము దినిపించుట కెంతకాలము పట్టినది ?

రాధా—చిన్నతనముగుటచే నతఁడు తిన్నగా భోజనము చేయఁడు. కావునరమారమీ యొకగంట యాలస్యమైనది.

దేవ—దాసి విషముం బెట్టినదని నీకెట్లు తెలిసినది?

రాధా—కుఱ్ఱవానికిఁ బాలు ద్రావించుచుండగాఁ జూచిన సోమేశ్వరదీక్షితులను బ్రాహ్మణుఁడు నాకుఁ జెప్పుటచేతను, దాసి మా పిల్లలపై నపు డపుడు విసిగికొనుచుండుట నే నెఱిఁగియుండుట చేతను, క్రిందఁబడియున్న గ్రీష్ముని నోటినుండి చొంగలుపడుటచేతను దాసి తా నప్పుడే తీసికొనిపోయిన పాలలో విషముఁగలిపి యా బాలుని కిచ్చియుండెనని నే నూహించితి.

దేవ—(కూర్చుండును)

సువ—రాధాబాయీ! నీకొడుకునకు నీవును, నీసవతి కొడుకునకు నీసవతియు భోజనముఁ బెట్టుచుందురా?

రాధా—సమయానుకూలముగ నేనును నాసవతియుఁ బెట్టుచుందుము.

సువ—మీపిల్లవాం డ్రొక్కచోట భోజనముఁ జేయరా!

రాధా—పసివాం డ్రగుటచే కొట్లాడుదురని వేర్వేఱుగఁ బెట్టుచుందుము.

సువ—ఒక్కసారియా? వేర్వేఱు సమయములయందా?

రాధా—(ఆలోచించును)

సువ—ఏమీ? త్వరగా నుత్తర మీయవలెను.

రాధా—ఒక్కసారిగ నే పెట్టుచుందుము.

సువ—రత్నబాయి నీవును, నొక్కయింటిలోనే కాఁపురము జేయుదురా?

రాధా—ఒక్కయింటిలోనే యుందుము.

సువ—నీకొడుకున కన్నముఁ బెట్టునపుడు నీ సవతికొడుకును భోజనము జేయుటకేల పిలువలేదు?

రాధా—పిలిచితిని ఇంటిలో లేకుండె.

సువ—నీ వీదినమున నిదురలేచినదిమొదలు నీపిల్లవాడన్నము దినువఱకు నీ వెచ్చటికినిఁ బోలేదా?

రాధా—లేదు. ఇంటిలోనే యున్నాను.

సువ—నీపిల్లవాని కన్నముఁ బెట్టుతఱి గ్రీష్ముఁ డెచటనున్నాడని నీవు విచారింప లేదా?

రాధా—లేదు.

సువ—ఎందుచేత.

రాధా—అతని తల్లి పెట్టెనేమో యనియు, లేక తరువాత వచ్చి తినుఁగదాయనియు విచారింపనైతి.

సువ—నీకొడుకునకన్నముఁదినుపించునప్పటి కెన్నిగంటలైనవి?

రాధా—సుమారు 9 గంటలు కావచ్చును.

సువ—ఆయుదయామునుండి యిప్పటివరకు నీసవతి యింటిలో నున్నదా?

రాధా—ఇంటిలోనే యున్నది

సువ—నీపిల్లవాఁడన్నముఁ దినిన తరువాతనైన గ్రీష్ముని భోజన విషయము విచారింపలేదా?

రాధా—విచారించితిని—లేదు. లేదు.

సువ—ఏమి లేదు?

రాధా—విచారింపలేదు. విచారించునంతవఱకేదీ? అనంతుఁడన్నముఁ దినఁగానే వాఁకిటిలోనికిం బోయితిని. గ్రీష్ముఁడుపడియుండె. నేను విచారించినదాఁక నున్నదా?

సువ—గ్రీష్మునకుఁ దల్లి యన్నముఁబెట్టుచుండఁగా నీవు చూడలేదా?

రాధా—నే నింటిలో యుంటినికాని అతని కామె యన్నముఁ బెట్టినట్టులేదు.

సువ—అనంతుఁడన్నముఁ దినునప్పుడు నీభర్త యింటిలో నున్నాఁడా?

రాధా—ఇంటిలోనే యున్నారు.

సువ—నీపిల్లవాఁడన్నముఁ దినుచున్నప్పుడు నీభర్త గ్రీష్ముని విచారింపలేదా?

రాధా—మఱే! పిల్లడాంద్రపై వారి కంత శ్రద్ధయా?

సువ—రత్నాబాయికూడ విచారింపలేదా?

రాధా—ఆమె విచారించినదేమోకాని న న్నడుగలేదు.

సువ—నీ సవతియు, నీవును, సఖ్యతగా నుందురా?

రాధా—సఖ్యతగానే యుందుము.

సువ.—నీభర్త యిరువురిమెడ సమానముగ వర్తించునా ?

దేవ—ఈప్రశ్న యనవసరము అదిగాక యీరాధాబాయి స్త్రీ యగుటచే, భయమునొంది మాటాడుటలో తడఁబడుచున్నది ఇఁక నీమెను విచారించుట సమంజసము కాదు

కన—మఱల నింకొకతూరి విచారించుట కాజ్ఞయీయఁబడదు. ఇపుడే విచారింపవచ్చును

సువ—గ్రీష్ముఁ డన్నముఁ దినియున్నాఁడని కదా నీయప్పటి యభిప్రాయము ?

రాధా—అవును.

సువ—[కూర్చుండును]

మతి—రాధాబాయీ ! నీ వేగుము. ఖుస్రూ ! సోమేశ్వర దీక్షితులను పిలువుము.

ఖుస్రూ—సోమేసర్ దీచ్చాతుల్ ! సోమేసర్ దీచ్చాతుల్ ! (అని పిల్చును)

సోమే—[ప్రవేశించును]

ఖుస్రూ—(తనలో) ఈడు భామ్మన్నార్థాల్ సేసీసేసీఖూరెల్ బూరెల్ తిని పెద్దా ధున్నాలాగా బల్సినాడ్ యీనికిపని లేద్ పాట లేద్ ఖష్టంబీ లేద్. యీన్గాల్లామీదాపడీపడీ మొక్కీ మొక్కీ డబ్బుల్ రూపాయల్ యిచ్చి తిండీఖూడా యేస్తార్. బాప్రే! పెద్దాబేతాల్లాగా హెం. బాగావుండావ్ రేఅయ్యా ! నీది హెంతహద్దుష్టం !

మతి—(ప్రమాణము చేయించిన పిదప)

సోమే—తండ్రిపేరు రామేశ్వరసోమయాజి, వయ సఱువది, కులము బ్రాహ్మణులము, వృత్తి యీనాములు మొదలగునవి, కాపురము విశాలానగరము పేరు, సోమేశ్వర దీక్షితులు.

దేవ—రత్నాబాయికొడుకునకు ఈదాసి మందుఁబెట్టినదను విషయమున మీ కెఱిఁగినదంతయు వచింపుఁడు.

సోమే—నే నీదినము మాయింటనుండి పెద్దవీథి సమీపముగా నుండే కూరగాయలయంగడికిఁ బోవుచుండఁగ రత్నాబాయి కుమారుఁడగు గ్రీష్మునకు ఈదాసి పాలుద్రావించుచుండ నేఁ జూచితి.

దేవ—ఆపాలు ద్రావించుట వీథిలోనా ? లేక యింటిలోనా ?

సోమే—రాంజట్టి యింటిముందు వీధిలో నొకప్రక్కకు ఆ పిల్ల వానిం దీసికొనిపోయి; అచ్చట నాపిల్లవానిఁగనుపడి కనుపడనట్లుంచి త్రాగించుచున్నది.

దేవ—పాలుత్రాగించినమాత్రమున విసముఁబెట్టినదని యెట్లు తలంచితివి?

సోమే—నే నప్పుడట్లు పెద్దవీధికిఁ బోయి శాకములను దీసికొని వచ్చుచుండుసరికి నాపిల్లవాఁడు క్రిందఁబడి నోటఁ జొంగలు గార్చుచు దేహస్మృతిఁ దప్పియుండెను. అందువలన పాలలో విషము గల్పి త్రాగించివదని నేఁ దలంచితి.

దేవ—ఈ సంగతి నచట నున్నవారితోఁ జెప్పితివా?

సోమే—వారంద ఱాపిల్లవానిచుట్టుఁ జేరియేడ్చుచుండ రాధాబాయితో మాత్రము చెప్పితిని.

సువ—దీక్షితులుగారూ! మీరిదివర కెప్పుడైననాస్థానములలో సాక్ష్యమునకు గాని, మఱి యేవివాదములయందుఁగాని, వచ్చినారా?

సోమే—రాకయేమి! కావలసినన్నిసార్లు వచ్చినాను.

సువ-ఈదాసి గ్రీష్మునకు విషము బెట్టినపుడు మీరుచూచినారా?

సోమే—పాలుఁ ద్రావింపగా జూచినాను.

సువ-ఆపాలు ద్రావించినపుడు రాధాబాయి యెచ్చటనున్నది?

సోమే-రాధాబాయి వీధిగుమ్మములోనుండిలోనికిపోవుచున్నది.

సువ—ఆమె ఈపాలు దాదిగించుటఁ జూచినదా?

సోమే—అబ్బే! ఆమె గొడవలో నామె పోతూయున్నదిగాని ఆమె యీ విషయమే యెఱుగదు. (దేవబలుని జూచును)

సువ—అక్కడ నేమిచూచుచున్నారు. ఇటు చూడుడు. శాకముల కొరకు పోయివచ్చువఱకు నెంతకాలమైనది?

సోమే—ఆ! సుమారు గంట గంటన్నఱ పట్టినది.

సువ—పాలుఁద్రావించుచున్నప్పటి కెన్నిగంటలైనది?

సోమే—ఆ! ఉండును. సుమారు యేడుగంటలు కావచ్చును.

సువ—కావచ్చుననియేగాని సిద్ధాంతముగఁ జెప్పలేరా?

సోమే—నా శాస్త్రము, మాదగ్గిర గడియారా లేడుస్తాయా? మే మేమి వుద్యోగా లేడుస్తామా?

సువ—పోనీ యాపిల్లవాడు పడియున్న చోటికి మీరు తిరిగి వచ్చుసరికి యెన్నిగంటలైనది?

సోమే—సుమారు తొమ్మిదిగంటలు కావచ్చును.

సువ—అటులగాదు సరిగాఁ జెప్పవలె.

సోమే—నాపిండాకూడు. నాదగ్గర గడియారాలు లేవయ్యా!

ఖుసూ—అరే! యేమివయాయిది సర్కార్ ఖచేరి. అర్నా ఖూడ్దూ ఛూప్.

సోమే—ఔనోయ్! మాకు తెలియదు. లక్షతొంబైసార్లు చూచినాము? (తనలో) ఈ తురకపిశాచముకూడా దాపరమైనదే.

మతి—దీక్షితులుగారూ! యిందు మీరరచిమాట్లాడగూడదు అడిగినదానికి సరిగా చెప్పవలె.

సోమే—తెలిసినంతవరకు చెప్పకమానుదునా? నేనుచచ్చినా అబద్ధమాడను.

సువ—తొమ్మిది గంటలైనదా?

సోమే—ఆ! అయినది.

సువ—కూరగాయలు మాత్రమే తెచ్చినారా? మార్గమధ్యమున నెవ్వరితోనైన మాట్లాడినారా?

సోమే—మధ్యమాట్లాడడానికినా కెవ్వరుస్నేహితులు చచ్చారు.

సువ—చక్కగా నింటికే వచ్చినారా?

సోమే—అవును.

సువ—మీయింటికి కూరగాయల యంగడికి నెంత దూరముండును.

సోమే—ఆ! ఉంటుంది, ఇక్కడికి పంతులుగారి మేడ నెంత దూరమున్నదో అంతయుంటుంది.

సువ—అదికాదు ఎన్నిరాళ్ళ దూరముండును?

సోమే—నాకు రాళ్లు తెలియవు, రప్పలు తెలియవు, నా యొద్దగొలుసులు లేవు కొలవడానికి.

సువ—పోనిండు. మీరు గంటకెన్ని క్రోసులు నడువగలరు?

సోమే—ఆ! నాపడుచుదనంలోగంటకు రెండుక్రోసులునునా యాసముగా నడిచేవాణ్ణి.

సువ—ఇప్పుడో?

సోమే—ఇప్పటికైనా క్రోసున్నర నడవఁగలను.

సువ—కూరగాయల యంగడికి మీయింటికి నొక్క క్రోసు దూరముండునా?

సోమే—అబ్బే! అంతయెక్కడిది? ఇందాక చెప్పలేదూ?

సువ—క్రోసుకు తక్కువయే యున్నదా?

సోమే—పావుక్రోసుకుఁ గూడ తక్కువే.

దేవ—ఈద్విజుఁడు వయసుమీరినవాఁడును. అదియునుఁగాక చపలచిత్తము గలవాడునై యున్నాడు. కాన నితని సాక్ష్యము గ్రహింపదగినది కాదని నాయభిప్రాయము.

కన—ఇఁక నీదీక్షితులను విచారింపనవసరము లేదు.

మతి—దీక్షితులుగారూ! మీరు పోవచ్చును.

ఖుస్రూ—సోమేసర్ సాహెబ్! అరే! సాహెబ్ కాదు. దీచ్చాతుల్ గారూ! అవత్లా పోండి. మీపనిఅంతా అయింది.

సోమే—[నిష్క్రమించును]

కన—సచివవరా! ఈదాసీ వాఙ్మూలముఁ గొనవలయు.

మతి—దాసీ! నీనివాసస్థల మేది?

దాసి—సంవత్సరమునుండి రాంజట్టీగారి భవనము.

మతి—అదివఱకు?

దాసి—తండ్రీ! అది నన్నడుగకుఁడు!

కన—పోనిమ్ము నీపేరు?

దాసి—ఇప్పటికి దాసియనిపేరు.

కన—(తలయూపుచు) గ్రీష్మునకునీవువిషమిచ్చినదిసత్యమేనా?

దాసి—నేనెఱుఁగను.

కన—ఇతఁడు విషముచేత నే మరణించెనా?

దాసి—విషముచేత నేయని తోఁచుచున్నది.

కన—నీవుకానిచో మఱి యెవరిచేత నీతనికివిషముపెట్టబడినది?

దాసి—ఏమో.

కన—ఎవరైన పెట్టినారని చెప్పగలవా?

దాసి—చెప్పజాలను.

కన—నీ కెఱుకయే లేదా?

దాసి—దైవమున కెఱుక.

కన—నీవే బాలునకు మందు పెట్టి చంపితివని నేరము రూఢమైనది. ఇందుకు నీ వేమనియెదవు?

దాసి—మందు నేను పెట్టలేదు. ఇతర మేమియు నెఱుఁగను.

కన—రాంజట్టీ, దీక్షితులు, రాధాబాయియు నీవే మందుఁ బెట్టితివని చెప్పుచున్నారు. ఒప్పుకొందువా?

దాసి—అనృతమాడను.

కన—రాధాబాయి యెన్నఁడేని నీయెడలఁ గోపముగ నుండునా?

దాసి—రామరామ!

కన—ప్రేమముగఁ జూచునా?

దాసి—చూచును.

కన—గ్రీష్మమున కీయుదయ మేమైనఁ బాలు త్రాగించితివా?

దాసి—నాకు పాలసంగతియే తెలియదు.

కన—నీకు పాలసంగతి తెలియనట్లు నీ కెవరైన సాక్షు లున్నారా?

దాసి—ఇంతటి హీనురాలియెడల సాక్ష్య మెవరు చెప్పుదురు?

కన—ఉదయమునుండి నీ వెవరియొద్ద నుంటివి?

దాసి—రాంజట్టిగారి కుమారులదగ్గర నుంటిని.

కన—రాధాబాయి కుమారుఁడుగూడ నీదగ్గర నున్నాఁడా?

దాసి—ఉన్నాఁడు.

కన—అతనిని విచారింపవచ్చునా?

దాసి—ప్రభువు చిత్తము.

కన—రాధాబాయి కొడుకగు ననంతుని, రాధాబాయినిఁ బిలువవలయును.

ఖుస్రు—రాధాబాయీ! అనంతుడూ! (అని పిలుచును.)

రాధా—అనం—(ప్రవేశింతురు.)

మతి—(అనంతుని ప్రమాణముఁ జేయించును.) నీ పేరే?

అనం—అనంతుఁడు.

మతి—తండ్రిపేరు?

అనం—రాంజెట్టి.

మతి—నీ వయసెంత?

అనం—ఏమో.

రాధా—తొమ్మిది సంవత్సరములు.

కన—అవి యన్నియు నాబాలుఁడు చెప్పఁజాలడు. బాలకా! (రాధాబాయిని జూపుచు) ఈపె యెవ్వరు?

అనం—మా యమ్మ.

కన—(దాసిని చూపుచు) ఈమె యెవ్వరు?

అనం—నన్నెత్తుకునే అమ్మ.

కన—మంత్రీ! యీబాలుని విచారింపుము.

మతి—ఈ యుదయమున నిన్నెత్తుకునే అమ్మ ఏమి చేసినది?

అనం—నన్ను పాఠశాలకు రమ్మన్నది.

మతి—(తనలో) ఇదియేమో యున్నది. (ప్ర) నీ వేమంటివి?

అనం—నేను రానని చంకనుండి జారిపోతూయుంటే మా అమ్మ వచ్చి నన్నెత్తుకొని [దాసిని చూపి] ఈమెనుకోపము చేసినది.

మతి—కోపము చేసిన పిదప నిన్నెత్తుకొని లోనికిఁబోయినదా?

అనం—నన్ను బుజ్జగించి యీమెకు నన్నిచ్చి, మాయన్నను లోనికిఁ దీసుకపోయి కొంతసేపటికి మఱల మా యన్నను దీసికొని వచ్చి [దాసినిఁ జూపుచు] ఈమె కప్పగించి నన్నుఁ దన వెంబడిఁ దీసికొనిపోయినది.

మతి—ఈ యెత్తుకునే అమ్మ నీకు పాలేమైన నిచ్చినదా?

అనం—ఈమె నాకీయలేదు కాని, మా అన్న మీయమ్మ నాకు పాలు యిచ్చినదని మాత్రము చెప్పినాఁడు.

మతి—(కూర్చుండును.)

కన—(దాసితో) ఏమమ్మా! యీ నేరము రాధాబాయి యొనర్చినదను ననుమానము నీ కింతయైన లేదా?

దాసి—కనులతోఁజూడనిది యనుమానమును స్థిరపరచుట గూడ తప్పేయని నాయుద్దేశము. నాకట్టి యనుమానము కలుగ లేదు.

కన—అదియుండనిమ్ము, నీయూరిపేరులఁ జెప్పుటకు నీకేమి సంశయము?

దాసి—తండ్రీ! అది నన్నడుగకుఁడు, (కనకునుజూచితనలో) హా! హృదయమా! ప్రకటలు కాకుము.

కన—రాజాస్థానమునఁ జెప్పకున్న దప్పగును.

దాసి—తప్పులున్న శిక్షింపుఁడు.

కన—శిక్షనొందుటకు నీ కింత సాహసమేమి ? శిక్ష యన నేమిగాఁ దలంచితివి! అతికష్టము.

దాసి—కష్టజీవులకు సుఖమెట్లు లభించును? తండ్రీ! అవియు న్నియు నేల నాయూరిపేరులమాత్ర మడుగకుఁడు, అవసరమున్నఁ బ్రస్తుతాంశముల నడుగుఁడు. నేఁదెలియువరకు నిజముఁ జెప్పెదను.

రాధా—ఈ విషయమున నీకెట్టియనుమానమును లేదా?

దాసి—లేదు.

కన—రాధాబాయీ! నేర మొనర్చిన దీ దాసియనియేనా నీ నిశ్చయము?

రాధా—అయ్యా! ఇదితప్ప నింకెవ్వరును లేరు. ఇది చాలా మాటకారి; మాయలాడి; మందులబుట్ట; నాకొంపముంచినది! పైగా నేమియు తెలియని నాకొడుకును సైతము తనవశము చేసికొని యీ దుర్బోధనలు బోధించినది.

కన—(దాసితో) అమ్మా! నీకు రాధాబాయి యెడల నను మానము లేదనుచున్నావు. రాధాబాయి నీవే యీనేర మొనరించితి వనుచున్నది! నీనిజవృత్తాంత మాద్యంతము విచారించిఁగాని నిర్ధా రణ మొనర్చుటకు వీలులేదు. కావున నీవృత్తాంత మెఱిఁగింపక తప్పదు.

దాసి—తండ్రీ! ఈపాపినీ చరితంబు వినునంతటి పట్టుదల మీ కేల కలుగవలయు? ఇది రామకథయా, పుణ్యచరితమా, కాదు. కడు హేయమగు కథ మీబోంట్లు వినదగినిదికాదు. (తనలో) ఈ ప్రభు వును జూచినపుడెల్ల నాయెదఁ జల్లుమని సంతోషసహితమగు సుఖము, మాటిమాటికిని మనంబున నావరించుచున్నది. ఈ సుఖ వికాసము, ఈముద్దుపలుకులు, ఈ తెలివితేటలు చూడఁజూడ, నా బిడ్డఁడు కనక

సేనునివలెనే తోఁచుచున్నది. అయ్యో! యెంతటిభ్రాంతి! యెట్టి మనో వికలత! ఇంకను నాకు పుత్త్రుఁడా! ఆహా! మానసమా! హా! చంచలమా!

తే. గీ. వరుని నాత్మజులను బాసి ♦ వనధిగూలి
చావునకుఁ దప్పి దాస్యంబు ♦ సలిపి యిపుడు
దండనకుఁ జిక్కి మృతికి సి ♦ ద్ధము గ నున్న
సమయమునసైన మనము చం ♦ చలత విడదు!
ఆహా! దాస్యకృత్య మెంతవఱకు ఫలించినది.

తే. గీ. అగ్నితోనైన జలముతో ♦ నైననురిని
నైన యాయుధముతోడ ♦ నైనగాని
బ్రతుకలేకున్నఁ బ్రాణము ♦ ల్బాయవచ్చు
దాస్యమెట్టివారలకైనఁ ♦ దగను తగదు.

[వైద్యుఁడు - గ్రీష్ముఁడు - ప్రవేశించును]

వైద్యు—జయము జయము మహారాజా!

కన—ఓయీ! యీ బాలకుఁ డెవరు?

వైద్యు—దేవరవారు విచారించెడి యీనేరమున మందుబెట్టబడిన బాలుఁ డితఁడే.

కన—(విస్మయముతో) ఏమీ! ఎట్లు బ్రతికినాడు?

వైద్యు—ఇతనికిఁబెట్టబడినమందు చావదగినంతవఱకుఁ వ్యాపింపనిదే నాదగ్గఱకు దీసికొనివచ్చిరి. వెంటనే తగిన యౌషధమునుప యోగింప నామందు విరిగిపోయి యితఁడు చక్కఁబడినాడు.

కన—మతిమంతా! యీ బాలకుని విచారింపుము.

మతి—బాలకా! యీదాసి నీకీ యుదయమున బాలు ద్రాగించినదా?

గ్రీష్మ—కాదు. [రాధాబాయినిచూపుచు] ఈమె నన్ను లోనికిదీసికొనిపోయి పాలలో నేమియో కలిపి యిచ్చినది.

[అందరు ఆశ్చర్యమునొంది రాధాబాయినిగ్రూరముగఁజూతురు]

రాధా—(వెల్లబోయి తల వంచుకొనును)

కన--[వ్రాయుట నభినయించి] న్యాయవాదులారా! మీవాదన ప్రతివాదములవసరములేదు. ఈనేరమునకు సారాంశమునువ్రాసి

నాను. మతిమంతా! ఈ విమర్శనఫల మీ యపరాధికి వినిపింపుము.
[కాగిత మిచ్చును]

మతి—[చదువును] ఈ యభియోగమున రాంజట్టి పెద్ద భార్యయగు రత్నాబాయి కుమారునకు దాసి మందుఁబెట్టినదనుట కానఁగఁబడిన నిదర్శనము లెంతయుఁ గల్పితములై. యాక్షేపణార్హములై కన్పట్టినవి. ఈ దాసి దాసి కాదనియు, నొక యుత్తమాంగన యనియు, నీమెంజూచిన ప్రతిమనుజునకు బోధ కాకమానదు. ఇదియుగాక, దేవునివలె వచించిన యనంతుని వాక్యములే యీదాసిపైనున్న నేరమును దొలఁగించుట కత్యంతాధారములై యున్నవి. రాధాబాయి తా నీ నేరముఁజేసి, ఈ దాసిపైఁ బడవేయువలయునని యే యీ కల్పనము జేసినదనుట కెంతమాత్రమును సంశయము జనింపక పోదు. అందుకే రాధాబాయి తడబాటుగల వచననైపుణ్యమును, తన సవతియు, భర్తయుఁ జెప్పినటుగాక తా మొదటనుండియు నీ దాసిపై దుర్గణములనే యారోపించుటయును దార్కాణము లగుచున్నవి. దుష్టశిక్షణ శిష్టరక్షణదక్షుం డగు భగవంతుఁడు కలఁడను నిదర్శనమునకు చచ్చిపోయిన గ్రీష్మునకుఁ బునఃప్రాణములు గలిగెనా యనునట్లు గ్రీష్ముఁడు వివశేతమై వేదవాక్యములవలె నించుకంతయైన ననుమాన మెవరిమనంబులయందును గలుగకుండునట్లు జరుపఁబడిన వాస్తవ మెఱింగించినాఁడు కావున నిందుల రాధాబాయియే శిక్షార్హురాలని నిశ్చయింపఁ బడినది. చంపవలెనని నిశ్చయించి మందుఁబెట్టిన యీ రాధాబాయికి శిక్షాస్మృతి నిబంధనప్రకారము శిరఃఖండనముఁ గావింపను తీర్మానింపఁబడినది. (ఖుస్రూతో) ఖుస్రూ! దానిఁ దలవరులకడ కీడ్చుకొని పొమ్ము,

ఖుస్రూ—అరే చల్ బేచల్! (అని రాధాబాయిని యీడ్చుకొని పోవును)

కన—(తనలో) ఈమె నిజముగా దాసీకాదు. మా యమ్మ యేమోయని యొక యడియాస కలుగుచున్నది; అయ్యో! ఇఁక నెక్కడి మాయమ్మ! నాకనులముందఱనే సముద్రమున మునిఁగిన నాతల్లి బ్రతుకుటెట్లు తటస్థించును? నీటబడి చావక బ్రతికించు నా క్రూరుఁడింత కాలము మనఁజూచుటెట్లు? ఇది యసంభవము నాతల్లి

కాకున్నను ఎవరోయొకసుకుమారి. రాణివాసమునఁ బెరిగినదిగాని సామాన్యకాదు. అందుఁ బతివ్రతాలక్షణములు సూచింపుచున్నవి. ఎవరయిననేమి తెలిసికొనుట యవసరము (ప్రకాశముగ) అమ్మా! నేను కొన్నిప్రశ్నలఁ జేయఁదలంచితిని. ఉత్తర మీయకతప్పదు. నీ వెవరవు ? నాఁ డరణ్యమున నేటికి పొక్కుచుంటివి ?

కమ—అయ్యా ! దిక్కులేనిదాన నగుటచే.

కన—నీ కాత్మజులుగాని యాప్తులుగాని లేరా !

కమ—అంద ఱుండియుఁ బాపినినా కతన వారందఱఁ గోలు పోయితి.

కన—ఎందుచేత ?

కమ—నా ప్రారబ్ధముచేత.

కన—(తనలో) హృదయమా ! త్వరపడకుము. (ప్రకాశముగా) నీ వెవరవో మఱుఁగుపెట్టక నిజ మెఱింగింపుము. నా శక్తి కొలఁది నీకు మేలొనరించెద !

కమ—అయ్యా ! కాలుని దర్శనమునకు సిద్ధముగనున్న నా కేమిమేలు ?

మతి—మహారాజుగా రడుగుచుండ నెందులకు దాఁచవలయును? చెప్పిన నీ కేమి భయము ?

కమ—(తనలో) ఏల యీ ప్రభువు నన్నీరీతిఁబరీక్షింపవలయు ఒకవేళ నాబిడ్డఁడా! నిజమేమో! వాఁడేయైన పరీక్ష కేమికారణము ? ఏమియుఁ దోఁచదు. చెప్పక తప్పునట్లులేదు (ప్రకా) అయ్యా !ఏమని చెప్పుదు.

సీ. విమలమై త్రైలోక్య ♦ విశదంబునా రాచ
వంగడంబునను బు ♦ ట్టంగనేమి
రారాజు సద్ధర్మ ♦ రతుఁడని జనములు
పలికెడు విభు జెట్టఁ ♦ బట్టనేమి
దేవేంద్రవిభవమున్ ♦ ధిక్కరించుసుఖంబు
పతి సమేతంబుగఁ ♦ బడిననేమి
కులవృద్ధి బొనరించు ♦ కొడుకును గూఁతును
గని ముద్దుమురిపముల్ ♦ గాంచనేమి

కన—[వేగిరపాటుతో తనలో] హృదయమా! త్వరపడకుము. (ప్రకాశముగా) నీ కొడుకును, కూతును నేమయిరి?

కమ—తే. గీ. నేఁటి కందఱిఁ గోల్పోయి ♦ నీటఁబడిన
చావురాక నే నిన్ని కష్టముల కొఱకు
బ్రతికితి జనమ్ము గ్రామమ్ము ♦ బాడువెట్టి
పోయినను చలింపని బొడ్డురాయిపగిది.

కన—ఇంకను అనుమాన మెందుకు? ఈపె నిశ్చయముగ నా తల్లియే? (ప్రకా) వారి నందఱి నెట్లు గోల్పోయితివి?

కమ—దురాత్ముఁడగు నామఱంది నాభర్తను జంపి నన్నుం గోర, నే నది సహింపకుండుటచే నా కొడుకును కూఁతును గూడ చంపఁబంపె. తదాదిగ నందఱిని బాసి యిట్లిడుమలఁ బడుచుంటి.

కన—(వేగిరముగ లేచి) నీమఱంది యెవరు? క్రూరసేనుఁడేనా?

కమ—అవును.

కన—హా! తల్లీ! (యని కమలపయిఁబడి) పతివ్రతామతల్లీ! నేఁటి కింత దుర్దశపాలయితివా?

కమ—ఏమీ! నాకనకమేనా? హాపుత్రా! (అని కుమారుని గాఁగిలించుకొని) కులపవిత్రా! నీవు జీవించియే యుంటివా? తండ్రీ!


కన—అమ్మా! నీవాదుష్టుని చెఱవదలి యీదారుణదుర్దశ కెట్లు పాల్పడితివి?

కమ—తనయా! నాకష్టమునకు మేరలేదు. నీయప్ప యెటనున్నది, తండ్రీ?

కన—(తనలో) ఇపుడే యాసంగతిఁ జెప్పితినేని ప్రాణములు విడుచుట నిశ్చయము. (ప్రకా) తల్లీ! సర్వము తరువాత వచించెద. మంత్రీ! అమ్మగారి ననుచరించి లోనికిఁ గొనిపోవుటకు సేవకురాండ్ర బిలిపింపుము. మరియుఁ గ్రూరసేనునితో యుద్ధమొనర్చుటకు సేనల వెడలింపుము.

మతి—చిత్తము.

చతుర్థాంకము సంపూర్ణము.



శ్రీ

కనకతారానాటకము

పంచమాంకము

1-వ రంగము

[సేవకుఁడు ప్రవేశము.

సేవ—ఆహా! మా విజయసేన మహారాజుగారి జాడ చిక్కక పోకుండుచున్న రాణిగారి యవస్థఁ జూడలేక యున్నందులకు తోడుగా కనకసేన మహారాజుగారి తల్లి దుఃఖమును గూడ పొత్తు బడినదిగదా! పాప మాతల్లి దుఃఖముఁ జూచినచో నెట్టివారికైన నిలువెల్ల నీరై పోవునుగదా! ఆ తారాదేవిని దలంచి విలపించుటఁ జూడలేక యెట్లో యీవలఁ బడినాను.

[తెరలో]

కనకసేన మహీపతి సర్వసైన్య సమేతంబుగఁ గ్రూరసేనుని పైకిదాడి వెడలినారు. రాణివాసుల నతిజాగ్రత్తగఁ గాపాడుటకు పలుమారు నొక్కి వక్కాణించినారు.

సేన—(విని) ఓహో! బిచ్చపుకూటిలో శనైశ్చర మనునట్లు విజయసేన మహారాజువలె నెక్కడనైనఁ జిక్కువడఁడుగదా! నేనును సైన్యముతో నేగెదను.

[నిష్క్రమించును.]

2 వ రంగము—అరణ్యము.

[కనకసేనుని సేనలు వడచిపోయిన పిదప విజయసేనుఁడు, తారయు ప్రవేశము]

తార—అయ్యో! మనగ్రామ మిం కెంత దవ్వుండును?

విజ—సమీపమునకు వచ్చితిమి ఇంక కొంచెము శ్రమ ముము.

తార—(ముందుకు చూచి భయముతో) ఎవఁడో యిటులఁ గు వెత్తుచు వచ్చుచున్నాఁడు.

విజ—(చూచి) వాఁడు మన యంతఃపుర సేవకుఁడు. వాఁ డిట్లు ఁగత మేమిరో?

సేవ—(ప్రవేశించి విజయసేనుఁ జూచి) ఆహా! (అనిచెప్పి) ప్రభువుల వారికి జయము జయము!

విజ—సేవకా! నీ వెచటికి పరువెత్తెదవు?

సేవ—ప్రభూ! కనకసేన మహారాజుగారు కూరసేనుని పైకి డి వెడలి పోవుచుండ వారిఁ గలసికొనఁ బోవుచున్నాను.

విజ—ఏమీ! ఇచ్చటికి కనకసేనుఁ డెపుడు వచ్చినాఁడు?

తార—నా సోదరుఁడేనా!

సేవ—(వినకనే) తా మేగిన తరువాత మన రాష్ట్రమునకు రే ప్రభువులైనారు. నేఁడు వారి తల్లిగారగు కమలాదేవిగారుకూడ కస్మాత్తుగ నేతెంచినారు.

విజ—ఏమేమీ! కమలాసాధ్వి క్షేమముగ నున్నదా!

తార—(సంభ్రమమున) తండ్రీ! మాయమ్మను నీవు చూచి గావా?

సేవ—(వినకనే) ఏమిక్షేమము! వారి పుత్రికం దలఁచుకొని యూరక దుఃఖించుచున్నారు.

విజ—అమ్మా! ఇఁక నాలసింప గిట్టదు. త్వరగాఁ బోదము. సేవకా! నీ విపు డేగవలదు మా వెంట రమ్ము.

సేవ—చిత్తము.

(అందఱు నిష్క్రమింతురు)

౫ వ రం గ ము.

గిడ్డూ—(ప్రవేశించి) తోబా! తోబా! మహారాజ్ నచ్చిన సందిమాకీ యేం ముషిఖల్ తిల్గిందబై. రాత్ దిన్ బుగుల్ తోటీ మూపాంఁవాడు సచ్చిపోయివుండాది. ఖానా, పానీ, నిద్రా, వదలీ యెప్డుజూచినా వక్టేబుగుల్ వక్టేబుగుల్. ఖుమార్ సేన్ వాఁడు సేసే లుచ్ఛాతనానీకి. ఘుండెల్ సటాయించి పీన్ఘలాగావుంటే యియ్యాల యెవడో హన్మింగేటోడు, సిబ్బందికి దీస్కొని నడి ఝూంఖాడా పహరుకూ గిరఫ్తార్ సేసి, తోఫ్, ఫిరంగి; బందూఖులు వుడాయించుకుంటూ, థాన్, థాన్ అని నగారా బజాయించుకుంటూ వుంటే సెవుల్ అంతాపల్గీ పల్గీ ఖబరాట్‌తోటీ సచ్చి హికమత్ సేసి యెఖ్డానున్నా భరాయించుదామనుకుంటే యెఖ్డాజూపినా సిబ్బంది భరాయించి సేతులా బందూఖుల్ పట్కోని తయ్యార్‌పడి ఘూసుండార్. నాదీ నసిబ్‌తల్గాబడిపోను, యెప్డూజూసినా పానమ్మినా తయ్యార్.

[తెరలో]

ఉ. క్రూరుఁడటంచుఁ గొంటెరదఁ ♦ గుందుచు,దిట్టఁగఁగన్ను మెచ్చు వా
ఛూరకవర్ణనల్ పలుప ♦ నబ్బుచు గాలవిధిన్ జనమ్ములా
ధీరత నాక్రమించి పస ♦ తీరెడు కాలము రాగ సైన్యముల్
బారగ వెల్లఁబోయి కళఁ ♦ బాసి సుధాకరుఁ డేగుచుండెడిన్.

గిడ్డూ—(ఆలించి) అరే కోన్ హైరే మాది సెల్పొద్దూ ధేమునికి-హెంత సులకంగజూచి మాట సేస్తావుంటాడు. (ప్రక్కకు జూచి) అరే వాడు యెఖ్డాబే?

కంచుకి—(ప్రవేశించి) ఎవ రిచట! (గిడ్డూనుచూచి) గిడ్డూ! యిచట నున్నావేమి?

గిడ్డూ—(కోపముతో) అరే గిడ్డూ లేద్ బుడ్డూ లేద్. అరే, నవ్వూ యెవ్వోయ్?

కంచు—ఏమోయ్ కోపము తో నున్నట్లున్నావు? నీవు నన్నెఱుగవా?

గిడ్డూ—అరే, ఖోపం గీపంతో నీకీయేం, నువ్వు యెఖ్డా యేద్వరాద్.

కంచు—ఓహో! ప్రతిమాట సంబోధనలో, అరే, యను చున్నఁ గులభాషాదోషముగదా యనుకొంటిని రాను రాను శ్రుతి మించి రాగమునఁ బడినదనుట స్పష్టమగుచున్నదే.

గిడ్డూ—అరే! నీకీ యింకా యేమనాలా బే?

కంచు—అదిగో మఱల బే యేమిటి?

గిడ్డూ—అరే నువ్వప్డూ గూసింది యేంటి?

కంచు—ఎప్పుడు?

గిడ్డూ—అరే నువ్వొచ్చేతప్డు.

కంచు—(స్వ) వీని కేమైన వెఱ్ఱియా? (ప్రకా) నేను వచ్చేటప్పుడు నిన్నేమన్నాను చెప్పరాదా?

గిడ్డూ—అరే నన్ను అనక్కపోతే, అందర్కీ అంటా?

కంచు—నిన్ననకపోయినతరువాత నీకేమి? అయిన, నేనెవరి నే మన లేదే?

గిడ్డూ—అరే! నువ్వు యెవ్వర్కీ యేమనాలేదు?

కంచు—లేదు.

గిడ్డూ—అరే నువ్వొచ్చేతప్పుడూ, మాదీ నెల్పొద్దూ ధేమునికీ యెంత సుల్కంగ మాట సెప్నబే?

కంచు—ఓహో! ఇదియా నీ క్రోధమునకు మూలము, సరే గాని, యిఁకనైన సంబోధనలో మాత్రము; అరే, బే, యనుటలు మానుము.

గిడ్డూ—అరే, అది అట్లా పెట్టు. మా ధేమునీకీ అనటానికీ నువ్వు యెవదాబే?

కంచు—అదిగో! నిన్నదే వద్దన్నది. మీకుల మేమి కులమో గాని ప్రతీవాఁడు, అరే, బే యననిది మాటాడ రేమిటోయ్?

గిడ్డూ—అరే, నే నడ్గింది యిడ్చి, నువ్వొకట్టి దెస్తావు, దానికీ జెప్పు.

కంచు—మీదేవుని చుల్కనవిషయమేనా?

గిడ్డూ—హాఁ.

కంచు—మీదేవుని విషయ మంతయే.

గిడ్డూ—అరే, యెందుల్కీ బే?

కంచు—(తనలో) ఈమూర్ఖునినీహీనప్రసంగ మెట్లుమరపింతును?

గిడ్డూ—అరే! మొందులీక్,అంటే ముద్దులాగమాటసెయ్యా?

కం—అందులకే.

గిడ్డూ—అరే! మాతోటీ రట్టాసేస్తవు?

కంచు—తట్టకాదు బుట్ట.

గిడ్డూ—అరే! మే మడ్గింది తట్టల్ బుట్టల్ ఖాడ్కు దగిందీ?

కంచు—లేకున్న నింకేమి? నిశ్చయముగ మీదేవుఁడు చులకన జేయఁ దగినవాఁడే?

గిడ్డూ—అరే మాదేవ్రుడూ? అయితే మీదేవుడూ కాదుబే?

కంచు—మాదేవుఁడా? అటుచూడు

ఉ. తా నటు క్రుంక, లోక విభుఁ డంగొని యుద్ద మొకండు లేక, యెం
తేనియు మిన్నుముట్టిన ప్రహింపక వైరముఁ బూని యిప్డు మా
భానుఁడు స్వీయ తేజ మను ప్రగ్మలాదులు నవ్వుచుండ స్వీ
హీనత నాక డిల్లఁబడి యేగెడు మీశశితీరుఁ జూచితే.

మా దేవునిరాక తెల్పుచున్న యా దివ్యతేజమును ప్రాగ్దిశం గనుఁగొనుము. ఆతేజమే మీ దేవుని వెల్లబోఁగొట్టి పశ్చిమవార్ధిఁ బడునట్లు పాఱఁదోలుచున్నది. ఇంక మాదేవుఁడే యేతెంచినచో మీదేవుఁ డేమైనఁ గళానహితుఁడై నిల్వఁగలఁడా? ఇట్లు తెల్లమొగము బడిన మీ దేవుఁడు చులకన కెట్లు తగఁడు?

గిడ్డూ—(తనలో) అరే, అల్లా! యీడు ముసిల్దివున్నాడు ఘానీ హెంతహిక్మత్ నేర్సినాడ్రే, హీనికి జరా నాహిక్మత్ ఘూడసూపిస్తాన్; (ప్రకా) అరె కంచుడయా!

కంచు—అప్పటినుండి నీ వెవరని యన్నడుగుచుంటివే? ఇప్పుడు నాపేరెట్లు తెలిసినది?

గిడ్డూ—అరే, అది పోనీ మీదేవ్డూమాధేమునీకు, యెల్లఘూట్నాడన్నదా నువ్వు సెప్పింది. మల్లామాపట్కి మాధేవ్డూ వచ్చి మీ ధేమునీకు మొఖమ్మీదా ఖొట్టి యెల్లదన్నేతప్డూ నీమొఖం యెక్డా పెట్టుకుంటా బే?

కంచు—మీ దేవుఁడిట్లెన్ని రాత్రులవరకు రాఁగలఁడు? అమావాస్య నా డేమూలన గాజులుఁ దొడిగికొని కూర్చుండును?

గిడ్డూ—అరే పిచ్చీ మన్సీకి నీకీ ఏం తెల్సు, హార్రోజు మీ ధేమునికి ఖొట్టి, ఖొట్టి, బేజార్పడి, హాల్సీ హాల్సీ, మా ధేస్డు హామాన రోజ్ అరాం తీస్కోనీ హావాఖోరీ సెయ్యంటానికి యింటిఖాడా వుంటాడ్సే.

కంచు—ఏమీ! మీ దేవున కలసటా! మా దేవునికట్టియలసట యెన్నఁడైన గలదా?

గిడ్డూ—అరే మీ ధేడ్డూ మొద్దుమన్సీ ఘనకి దివానాలాగ యెప్డూ దిరుగుతావుంటాడ్, అందుఖోసరనేకి, మాతురకి ఖులం అంతా మా దేవునీకి మొక్కేతప్డూ మీ ధేమునీకి మొఖుం ఘూడా సూడం.

కంచు—అందులకే మీరు మీ దేవుడునంతి చులకనయ్యె చూచితివా? మీ దేవుడు పాఱిపోయి సముద్రమున డాగినాడని యది వరకుఁ దన్నావరించిన క్రోధసంబంధారుణ మిపుడిపుడు వదలిపోవు చున్నది. ఇట్టి దివ్య తేజుఁడగు మా ప్రభాకరునకు నీవేమైన వంక తేగలవా?

గిడ్డూ—అరే మీ దేమునీకి వంకాలేమువోయ్!

కంచు—మా దేవుఁడు త్రిమూర్తి స్వరూపుడు, కర్మసాక్షి; ఆ దేవునకు వంక దెచ్చువా రెవ్వరు?

గిడ్డూ—అరే, బాప్రే! (నవ్వుచు) మీ దేవునీకి వంకాలేమ వోయ్. మీ ధేమునీకి హెంసాతల్లి పజంతా బేజార్‌తోటీ మీ ధేవునీకి నచ్చేతట్లు తిట్టుటలేమ వోయ్, మా ధేమునీకి హెన్నెలల్లా సేతప్డూ హాయ్, హాయ్, అని ఆరాం తీస్కొని పజంతా మాదీ ధేమునీకి తారీఫ్‌తోటీ. సోకం పెద్దం, పాటల్ పాడేది. దివానాకీ నీకీయేం తెల్సు.

కంచు—ఔను! ఆపిచ్చి పద్యములు పాటలంతగాఁ బాడుట లేదుగాని వేదములు మాత్రము మా సూర్యునిఁ బరబ్రహ్మముగా నుతింపుచున్నవి.

గిడ్డూ—అరే, నీయాధం గీధం యెవనీకి తెల్సుబే.

కంచు—ఛీ! యీ మూర్ఖునితో నాకీనాఁ డిట్లు సంవాదము ఘటించినదేమి?

సులో-(ప్రవేశించి)ఎవరచట! తాతా! నీవిచట నేయున్నావా?

కంచు—సులోచనా! సమాచారములేమి?

సులో—అయ్యో! నీకెఱుఁగవా? క్రూరసేన కనకసేనులకు ద్వంధయుద్ధము జరుగుచున్నది.

గిడ్డూ—ఆఁ ఆఁ అరే అల్లా. (అని తెల్లబోవుచున్నాడు)

కంచు—కనకసేనుఁ డెవరు?

సులో—మన యుదయసేనభూపతి సుతుఁడు.

కంచు—కనకసేనుఁడు బ్రతికియున్నాఁడా? ఇపుడుయుద్ధమా, రాత్రినుండియు నేనెవరో పరరాజని తలంచుచున్నాను. బాలుఁడయ్యు నింతసైన్య మెట్లు సంపాదించినాడు?

సులో—ఆవిమర్శనము జక్కగా నేనెరుగను.

కంచు—అయిన యుద్ధప్రశంసలేమి చెప్పవైతివి?

సులో—చెప్పినగాదు, చూచినగాని తీరదు.

కంచు—ఇప్పటి కెవరిసైన్య మెంతరూపు మాసినది? ఎవరికి జయలక్ష్మి యభిముఖురాలై యున్నది.

సులో—ఎవరు ధర్మవర్తనులో వారికే జయలక్ష్మి యభిముఖురాలు. వీరపాల శూరపాలాది వీరసహితముగ సైన్యంబంతయు రూపుమాసినది. ఒంటరివై క్రూరసేను డిపుడు ముష్టియుద్ధ మభిలషించుచున్నాడు.

గిడ్డూ—(తనలో) అరే అల్లా మేరే జాన్ కైసా బచానా.

కంచు—ఔను క్రూరకర్ములకెప్పుడును జయలక్ష్మి దూరస్థయేయగుగదా.

[తెరలో]

శా. సేనానాథు నమాత్యుఁ జోరవిధిచే • జీవంబుల న్బాపుటో
భూనాథు న్నిదురింపఁ జాపమనక • న్బోనార్చుటో లేక య
జ్ఞానాంధమ్మున నాథు బాసిన మహా • సాధ్విన్ జెఱంబట్టుటో
హీనా! కాదిది నాదుముష్టిహతి ని • న్నిల్గించురా యాత్రుటిన్.

గిడ్డూ—(భయముతో) అరే కంచుడయ్యా! హాంకూ జరా బచావ్. తేరా పాం పట్తాహూం.

కంచు—అప్పటినుంచి నిన్నావహించియున్న శౌర్య మెచట పాఱిపోయినది? నీ సమయోచిత వర్తనమునకు మెచ్చవచ్చును.

సులో—తాతా! మన మిట నుండతగదు. పోదమురమ్ము.

(అందరు నిష్క్రమింతురు)

4 వ రంగము

(క్రూరసేనుఁడు కనకసేనుఁడు, ప్రవేశము)

కన—శా. సేనానాథు నమాత్యు (అను వెనుకటిపద్యముఁ జదువును)

క్రూర—ఓరీ! వాచాటా! డింభకా!

ఉ. వారిని వీరినిం దలఁచి ♦ వాగెదు వెఱ్ఱివిధాన మద్భుజా
స్ఫారితబంధసుద్ధ్యమున, ♦ జావక నిల్పెము నీవుఁగూడ నీ
వారిలిఁ జేరుకాల మిదె ♦ వచ్చెను సు మ్మినాఁడె తప్పె నా
కౌర యిఁకేడఁ బోయెద వ ♦ హా యురిఁ జిక్కినపక్కికైవడిన్.

కన—ఓరీ! దుర్మదాంధా? సదాలోకాపకారచింతాస్వాంతా!

ఉ. ధర్మముఁ బాడుఁ జేయుచు న ♦ ధర్మమె వృద్ధినిఁ బొందునట్లు దు
ష్కర్మము లాచరింపుచు జ ♦ గంబునఁగల్గు మహానుభావులన్
బేర్మి వహింప కెంతొ శ్రమఁ ♦ బెట్టుచునుంటివి క్రూరబుద్ధి నిన్
మర్మముఁదూలఁ జక్కడచి ♦ మాన్పెద నెల్లరు నొందుబాధలన్

క్రూర—ఆహా! ఏమిరా నీ డాంబికపటాటోపము.

ఉ. పాపఁడ వీవు నన్నుఁ గెడ ♦ పం దలపోయుచు నిక్క దీవుఁ గా
దీపదునాల్గు లోకముల ♦ నెవ్వఁడు న న్నెదిరింపఁగల్గు రా
రాపిడిగుద్దుచేత నిను ♦ రక్తము గ్రక్కఁగఁ జేతు బాపమా
చోపికఁ జేయుచున్న భయ ♦ మూనవు నీమదమున్ హరించెదన్.

కన—(పరిహాసముగ) వరాశరాసన ఖడ్గాది దివ్యాయుధము లుండ నందు నీకు ఖడ్గమే ముఖ్యసాధనమై యుండ పిడిగ్రుద్దులమాటఁ దలపెట్టనేల? ఉదయసేన మహీపతి బ్రతికియున్న కాలమున నీ వ్రాక

ముండవలె పిండముఁ దినుచున్నప్పుడే ఖడ్గమును విడువనట్టి నీ విపుడు శరీభు వసపించుకొను సమయమున యాయుధము నేల విడుతువు? లోకులు నగరా, హీనుడా!

కూ్రిర—పసివాఁడవు ప్రయోగోపసంహారముల నించుకైన నెఱుఁగవు ఒకవేళ నే సమ్మతించినను, ప్రాజ్ఞు లధర్మ మందురు; పొగ రెక్కి కన్ను మిన్నుఁగానక సమర మభిలషించి నాఁడవు. కావున, నీ పొగ రణఁగువఱకు పెనంగి పంపుద మనుకొనుచున్నాను. చేతనైన నీయఁకొనుము. లేకున్న శరణనుము.

కన—ఔరా! ఏమి నీ ధర్మవర్తనము! కానిమ్ము! నీ యిష్టమేల కాదనవలయు? (చూపుచు) ఆస్థలమున కేగి, ప్రతాప భుజబలములఁ గన్పరిచి కొందము. (అని చేయిఁబట్టి లాగికొనిపోవుచు)

[ఒకరథముపైఁ గూర్చొని విజయసేనుఁడు, కమలా, తారలు ప్రవేశింతురు]

కమ—(విజయసేనునితో) అయ్యా! దైవానుగ్రహమున, కాకతాళీయముగ నాసుతుఁడు కనుపించినందున కొకదినమైన నాబుద్ధి దీఱఁ జూచుకొనుటకు లేక యుద్ధ మొకటి సంభవించెఁగదా! శత్రువుఁడతిదురాత్ముఁడు, జయాపజయములు దైవాధీనములు, నామనంబేమో వేగిరపడుచున్నది, రథము వేగముగఁ బరపించి నాసుతునిఁ జూపుము తండ్రీ!

విజ—అమ్మా! ఇదే సమీపించుచున్నాము, చింతిల్లకుము.

(తెరలో కలకలానంతగమున)

తే. గీ. సకలజనముల బాధలు ♦ సమసిపోవ
ధర్మ మభివృద్ధియగుటకు ♦ దారి కలుగ
కురువిభుఁడు మున్ను భీముచేఁ ♦ గూలినట్లు
గూలెదవు నీవు నాపిడి ♦ గుద్దుచేత.

అందఱు—(ఆలించి) ఎవరోగదా?

విజ—(ముందుకు చూచి) అమ్మా! మీ రిచటనుండుఁడు. అదిగో యా ప్రదేశమున, క్రూరసేన కనకసేనులకు ముష్టియుద్ధము జరుగుచున్నది. నేను మన కనకసేనునకు సహాయ మేగెదను. (సారథితో) సారథీ! జాగ్రత్తగా నుండుము.

తార—చిత్రము.

విజ—(నిష్క్రమించును.)

తార—అమ్మా! ఇపుడు మన కేమి కర్తవ్యము?

కమ—మన కీశ్వరధ్యానమే కర్తవ్యము? (కనులుమూసి కొంత స్మరించి)

తే. గీ. నావిభుఁడు ధర్మపథమున ♦ నడచెనేని
నేను పరమపతివ్రత ♦ నేని మాకు
సర్వకష్టముల్ నేఁటితో ♦ సమయఁజేసి
నాసుతుం డరిఁ దోలి నన్ ? గాంచుఁగాత.

విజ—(క్రూరుని జుట్టుఁబట్టుకొని యీడ్చుకవచ్చుచు)

తే. గీ. దుష్టుడా! నీచుఁడా! గురుద్రోహి! యీ సు
శీలయగు కమలాదేవిఁ ♦ జెఱనుబట్టి
నట్టిదా పాపచయ మింక ♦ గట్టి కుడువ
కూరకయె నిన్ను విడుచువా ♦ క్రూరసేన!

కన—(ప్రవేశించి ఖడ్గధరుఁడై) ఎవరు వానినీడ్చుకపోవువారు?

కం. ఎదురంగ లేక దొంగయి
నిదురించిన నాజనకుని నిర్జించిన దు
ర్మదు మత్ఖడ్గమునన్ శిర
ము దరిగెదన్ జనకుని బుణ ♦ ముం దీర్పంగన్.

క్రూర—(పట్టు దప్పించుకొని భయముతోఁ గమలాదేవి-పదములఁబడి) తల్లీ! అపరాధిని, రక్షింపుము. రక్షింపుము.

కమ—(విజయసేనునిఁ గనకసేనుని వారింపుచు) అయ్యా! తాళుము, తాళుము. కుమారా! శాంతింపుము. శాంతింపుము.

కం. అపకారి మనకు జగమున
కపకారికి శిక్ష మఱల ♦ నపకారముగా
దుపకారం బపకారికి
యుపకారమె శిక్ష యనఁగ నుర్వీన్ వినమే.

ఈతఁడింతటి క్రూరుఁడైనను ప్రస్తుతము ప్రాణభీతిశరణుజొచ్చి యున్నవాఁడు. శరణాగతరక్షణము క్షత్రియుల కవశ్యము కర్తవ్యము. క్షత్రియులే యననేల? దయార్ద్రచిత్తు లందరికిని కర్తవ్యమే కావున

నాయుపదేశంబుం ద్రోయక వేఱొక ద్వీపమునకుం బంపివేయుఁడు. పిదపఁ దన క్రూరకృత్యమునకుఁ దానే పశ్చాత్తప్తుఁ డగుఁగాక!

తార—(తనలో) ఆహా! మాతల్లి కేమియోపికగాని నాకు పీనిఁజంపినను కోపము పోనట్లున్నది.

విజ—(తనలో) ఆహా ఉత్తముల లక్షణము లిట్టివే కదా! కాని యీక్రూరుఁడు చంపక విడచువాఁడు కాఁడు. ఈ సుశీలయాజ్ఞ దాఁటుటకు వీలులేదు.

కమ—అయ్యో! ఇఁకనైన దుర్గుణముల విడచి, సుఖముగ మనుము; పాదముల విడచి లెమ్ము.

విజ—(క్రూరుని లేవఁదీసి) ఓరీ, లోకద్రోహీ, క్రూరసేనా! యింకనైనబుద్ధిదెచ్చుకొనిసన్మార్గమవలంబింపుము. (చెంపలువేయును)

కన—(క్రూరునితో) నీ విఁక నీద్వీప మెపుడుఁ జేరినను మద పుత్కృకాలఁగట్టించి యూరేగించెదను. మతిమంతా! ఏడీ మతిమంతుఁడు? (చూచి) ఓహో! సైనికులఁ గొనివచ్చుచున్నాఁడు. సేవకా! వీని గొనిపోయి మతిమంతున కొప్పగించి యన్యద్వీపమునకుఁ బంపున ట్లానతిమ్ము. [క్రూరుని మెడఁబట్టి త్రోయును]

సేవ—చిత్తము. [అని క్రూరు నీడ్చుకొని పోవును]

కన—[తల్లికి నమస్కరించి] తల్లీ! నీ విచటి కెట్లు వచ్చితివి?

కమ—తండ్రీ! [విజయసేనుని జూపుచు] ఈ మహారాజు తోడి తెచ్చెను. కాని మన పూర్వ పుణ్య విశేషమునఁ గష్టము లన్నియుఁ దీరినవి. జనకుని ప్రియమిత్రుఁడగు నీ విజయసేన భూపతికి నమస్కరింపుము.

కన—[ఆశ్చర్యమున] ఏమీ! విజయసేన భూపతియా! అయ్యో! అప్పటినుండి క్రోధావేశపరవశుఁడనయి మిము గుర్తింప కున్న నాయపరాధము క్షమింపుఁడు. (నమస్కరించును.)

విజ—[కౌఁగిలించికొని] కుమారా! నీకు సర్వవిధముల మేల గుఁగాక.

కన—అయ్యా! మీ రిచటికి విచ్చేసి యెంతతడవైనది?

విజ—ఇపుడె, తారాయుతముగ మీ తల్లిగారిం దోడ్కొని వచ్చునరికి మీ యిరువురి ముష్టియుద్ధ మభివృద్ధి యగుచున్నది.

కన—ఏమీ! తారయా! మాయప్పయేనా! యేదీ! [తారను కౌఁగిలించుకొని] అయ్యో!

తే. గీ. దాహపీడితవై తెల్వి♦ దప్పిపడిన
నీరములనైనఁ దేలేక ♦ నిన్ను మరల
వెదకి కనలేక వనమున ♦ విడచి రాజ్య
మేలుచున్న నిర్దయుని క్ష ♦ మింపుమమ్మ.

తా రా —(తమ్మునిఁ గౌగిలించుకొని) నాకర్మమునకు నీవేమి చేయగలవు. ఘోరారణ్యమున నిను వెదకి వెదకి నీ వెంత గాసిఁబడితివో యని నాటినుండి కుందుచున్నాను.

కన—అప్పా! నీ దాహ మెట్లుతీరె! నీ వెట్లు బ్రతికితివి?

[సేవకుఁ డొకడు బ్రవేశించి]

సేవ—ప్రభువులకు జయము! జయము! ఋషివరులు కొందరెవరో మిమ్మాదటిఁ దోడ్కొని రమ్మనినారు.

విజ—కుమారా! ఆమె వృత్తాంత మతి కష్టమైనది తదుపరి చెప్పెదను. ఆమహానియు లెవరో పోయి కనుగొనెదమా!

కన—(సేవకునితో) ఆఋషు లెవరు?

సేవ—మీ కరణ్యమున నెపుడో శుభ ముపదేశించిరట.

కన—(వేగిరపాటుతో) అట్లైన మన మందఱ మేగి వారిని దర్శింపవలయును.

అందఱు.—మంచిది. [అందరు నిష్క్రమింతురు]

౨ వ రంగము పట్టాభిషేక మందిరము

(విజయసేనుఁడు, మతిమంతుఁడు, కంచుకి, ఋషులు కొందరు పౌరులు ప్రవేశము)

విజ—అయ్యా. నీతండ్రి గతించిన నాటనుండి దిక్కుమాలి పోకుచున్న యీలోకులఁ బాలింపుము. (అని సింహాసనము దగ్గరకుఁ దీసికొని పోవును)

కన—(కన్నీరిడుచు) ఆహా! ఇట్టిమహోత్సవము నాతండ్రియే నెరవేర్చిన నెంత యానందముగ నుండునోగదా! అట్టినోము నోచుకొననైతి.

విజ—అయ్యా! గతించిన కష్టములఁ దలంచి చింతిల్లకుము.

కన—అయ్యా!

క. వెనుకటి కష్టములను నా
మన మెట్టుల నెంతలోని ♦ మరువఁగల దహా
తను వొకచోఁ గాలిన నే
ర్పున నీళ్ళనుజల్ల మంట ♦ పోవునె చెపుమా!

ఋషు—వత్సా! ఇట్టి మహోత్సవ సమయమున సంతోషమునకుండవలయుఁగాని చింతిల్ల తగదు; ఇంక వేళ తలంపక సింహాసన మధిష్టింపుము.

విజ—(కనకసేనుని సింహాసనముపైఁ గూర్చుండబెట్టును)

ఋషు—కుమారా! ఈసమయమున నీ యభీష్టములఁ గోరుకొనుము.

విజ—అయ్యా! మహాత్ములారా! ఇట్లగుఁగాక.

తే. గీ. బాలురై తలిదండ్రులఁ ♦ బాసి సకల
కష్టముల కోర్చి విజయముఁ ♦ గాంచినట్టి
కనకసేనుఁడు దారయు ♦ ఘనయశమున
దనరుదురుగాత మాచంద్ర ♦ తారకముగ.

అందఱు—తథాస్తు,

కన—ఈశ్వరానుగ్రహమున నిప్పటి కేకొఱతయు లేదు. అయినను నిట్లగుఁగాక.

తే. గీ. క్రూర జార చోరుల బుద్ధి ♦ మాఱుఁగాక
పరసతులు తల్లు లనువృత్తి ♦ వరలుగాక
నీతిగలరాజు లిలను జ ♦ నింత్రుగాక
లేమి లేమియై సంపదల్ ♦ నిలచుఁగాత.

అందఱుతథాస్తు. (అందరు నిష్క్రమింతురు)

(మంగళము.)

గద్య—ఇది అష్టావధానియు, విద్వత్సేవాధురంధరుఁడునునగు చందాల కేశవదాస విరచిత కనకతారా నాటకమునఁ

బంచమాంకము

సంపూర్ణము.

కనక్తారానాటకానుబంధములు.

1 వ అంకము—1 వ రంగము—7 వ పుట—1 వ పంక్తి.

1 ఉద— పాట,

ఈ పరితాపము నెటులబాయుదునో ॥ఈ॥ దాపురించె దురాత్ముడు, నాసోదరుడు నాపాప, వశమునన్ ॥ఈ॥

చరణము॥ పరతరుణులం గడు బలిమినిం గైకొని తిరుగుచు మెలగుచుచుండున్, యే, తరిని మధువు గ్రోలుచు నొడలెఱుగక, నిరుపేదలం గడుం జెండున్, భూ, సురవరులను సతతము దూరుచు నఘకరుండనంగం బరంగుచుండున్, అరయగ లోకంబున కరు కారీ, సుజనారీ, మితిమీరీ ॥యీపరితాపము॥

---

1 వ అంకము- 1వ రంగము- 11వ పేజీ- 5వ పంక్తిలో బూడిదలో వేసిన యాహుతివలె నిరర్థకముకాలేదా అనుమాటపిదప.

2 ధీమం— పాట

ఎంతయాలోచనమూ, స్వాంతమున జేసినన్, సుంతయైన ఫలము లేదూ, వసుధేశా ॥ఎంత॥ అనుపల్లవి॥ ఎంత యనుభవముం జూపిన నెన్ని ధర్మములం జెప్పిన, కుంతమేమొ తనదు మదినీ, బాయ నిచ్ఛగింపడూ ॥ఎంత॥

చరణము॥ ఏటికి నీరుజల్లినట్టులా, వృక్షములకుం కండ్లిడినట్టులా, కోటికి రంభను గట్టినటుల, పుట్టంధునాకద్దమిడినట్టులా, కాటికి బోయిననాండె తీరవలె నీతమ్ముని దుండగముల్, ముమ్మాటికిఁ, వీటికిన్ జేటులా ॥నెంతయాలోచనమూ॥

1వ అంకము- 1వ రంగము- 15వ పేజి 24వ పంక్తిలో (తనలో) ఆఁ ఆఁ పిదప

2 కూ్రర— పాట

ఖలమతీ! నీదుగతీ నిక సూపెదనురా॥ పొగరున నిటుపలికితివహా ॥ఖ॥

అనుపల్లవి॥ ననుంజులకందనమున గ్గనుగొనినీ! మనమున భయమూవంత యయినన్॥

చరణము॥ గొనక మెలఁగుడిపుడునాను। గుణగణంబు పిదపఁ దెలియు
జననగ। పిరికిగ। నురకడుగ। యెరుగవుగ ॥ఖ॥

1వ అంకము- వ రంగము- 18వ పేజీ- 21 పంక్తిలో
మాలోచింపుడు పిదప

4 భీమ— పాట

అయ్యా యిక మోసమగును। యాలసించిన ॥అనుపల్లవి॥ చయ్యాన
నేదియో యొక యోచనసేయగఁదగుఁదడయగ॥నమృతంబు
విషమగు ॥నయ్యా॥

చరణము॥ (ప్లైర్) ఊరుకున్న కొలంది నానాటికిన్। యుత్పాతముల
దెచ్చుమనపీటికిన్। క్రూరసేనుడిట్టులుండ నేనొల్లక। గృశి
యించిరి దుర్బలులెల్లన్। భూరమణా యెట్టులో చేసి। పోవ
జూడ జనులగాసి। క్రూరకర్ముఁడు నీదుతమ్ముఁడు।కుత్సితుండు
గావుననయ్యా యిక మోసమౌను॥

1వ అంకము- 2వ రంగము- 21వ పేజీ- 33వ పంక్తిలో
నిశ్చింతనుండుడు పిదప

5 వీర— పాట

వీరలుకారిఁక। వేలుభువీశ్వరు। లేకమైజనిన। గానీ ॥వీ॥ అ। అరిజన
విజయుండటంచుఁ గడుయశ॥ మవనిగనిన మీకిఁకేకొంత॥వీ
చరణము॥ పదగజములు గడు। మశకసమితిచేరి। కదపగ నిల గను
గొంటిమెమీ॥ హృదయ కమలమున నింతకలంగఁగ। సద
మలచరితా సరియగునా ॥వీ॥

1వ అంకము- 3వ రంగము- 27వ పేజీ- 24వ పంక్తిలో
రానికారణమేమయ్యెండను పిదప

6 కమ— మోహనరాగము - ఆదితాళము

ఏలరాదు ప్రాణేశుఁ డిటకు నే। జాలమేలసేసెన్ ॥ యేలా ॥
ఎన్నడిటులఁ డడయులేదు కారణ। మేమొ తోచకున్నది
మదికీ। నన్నుతాంగు డిటకూ ॥యేలా॥

1 వ అంకము ౨వ రంగము ౨9 వ పేజీ 11 వ పంక్తిలో బ్రాకెటు పిదప

7 ఉద— పాట

సోదరా యింతఁజేసితివిరా ॥సో॥ అ॥ నీ దుర్మార్గము జూడగా నేటి కీ సాధులే, కన్నుల కగపడిర ॥సో॥

చరణము॥కటకటా, యెన్నఁడే! గానినీ, కుటిలతా, నొంచనూ, తటు కున నిటుచేసితివ ॥సోదరా॥

~~~

1వ అంకము ౩వ రంగము 30 వ పేజీ 6వ పంక్తిలో దెలుపుడింక పిదప

8 కమ— పాట

ఈగతినుండఁగా యీ ॥అ॥ తగిన కారణ మేమికలను వనజనయనమదన మోహన ॥యీగతి॥

చరణము॥ ఇంతటికారణ మెవరివలనఁ, గలిగె దెలుపు సుగుణసదన, చింత నొందనేల నేనుగలుగగ, యింతవంతయేల, నీ విటుండ నేల, వసుమయచేల, వరబలా ॥యీగతి॥

---

1 వ అంకము 3 వ రంగము 32 వ పేజీ 2 వ పంక్తిలో నిశ్చయము పిదప

9 ఉద— పాట

ప్రాణసములు అభిమానధనులు గడు, మాననీయు లఘదూరుల్ నా॥ ప్రా ॥అ॥ సుజ్ఞానచిత్తు లసమానబలగుణ నిధాను లానయాత్మ లబ్జనేత్రి ॥ప్రాణ॥

చరణము (పైర్) సరోజవిహీన కాసారంబురీతిన్, సరసిజాపశశాంక రహితలోకంబు భాతిన్, విరినికరభావలతా వితానఖ్యాతిన్, వివృతమంత్రీయుత భూపాలకుండన్నతిన్, ఏమిసేయుదును, యెటులభరింతును, నా మనం బెటులనిలచును సకియా ॥ప్రా॥
~~~

శ్రీ

1 వ అంకము 3 వ రంగము 33 వ పేజీ 3 వ పంక్తిలో
సయ్యోదను పిదప

10 కమ— పాట

అయ్యో యిటు లశుభములగు మాటల నాడ గాదగునా ॥అ॥ అను॥
ఇయ్యెడ నీకుమది కేలభయంబూ, యేనుండగలుగంగా మీకశన
యంబూ ॥అ॥

చరణము॥ దేహమెల్లఁగృశియింప, గ మదిసుస్థిరంబుఁ జెడియిటులదీన
తన్, దోహదములను విడనాడియిప్పుడే, దో యొక చింతను
బొందుటగాక నా, ద్రోహుండు మిముఁన్, సాహసమునను దు
రూహఁజంపునని తలఁపకుడీ మి, మ్మొహావమున నెదురింప
సమర్థుఁడ ॥అయ్యో॥

——

1 వ అంకము 3 వ రంగము 34 వ పేజీ 8 వ పంక్తిలో
జనకా పిదప

11 కన— పాట

మనసచివుం దునిమినటం చని వినగన్, మదిఁగనలెన్, అనఘులగు
నవ్వారినిం- దునిమిన యాపాపినిన్, కోపినిన్ క్రూరునిన్,
జోరునిఁ ॥మ॥

చరణము॥ ఇంకవిడిచి నెన్నెన్ని దోసగులు, నెన్ని మరణము, లెన్ని
యీ పదలు రానున్నవో, నీకుఁదమ్ముఁడని దయ, దలఁపఁదగ
దిక, తగినటు లరయుము ॥మన॥

——

2 వ అంకము 1 వ రంగము 37 వ పేజీ 5 వ పంక్తిలో యనుపిదప

12 గిడ్డూ, కంచు, డైలాగ్ పాట

గిడ్డూ—తేరే, ఖాలీకీ పడ్తాం, మీకీ సలాంపెడ్తాం ॥తే॥ అను, నీ
జోలికి-జికిరికి- నీపేరికి- రాం రాం రాజానీ ॥ఖాల్కీపడ్తాం॥

కంచు—చరణము మనసుచెడిన పలుకులిటులఁబలికెదేల గిడ్డూఖాన్

గిడ్డూ—నేనుఁగాన్, నేనుగాఁ మెరిజాన్ బచావో ॥తేర॥
మాదీపెండ్లాంకీమే మొట్టె మొగుడురాజా మామీాదఖోపంమీా

కీమూరా తేరాజా మాదీఘుండెల్లఖూకున్నాదీ । బుగుల్ బుగుల్ మంటాదీ । గుల్ ఖూబ్ సూరాతుండాదీ । మైనె హైతో సస్తాది సిన్నాది ॥ తేరెఖాలీ॥

2వ అంకము-2వ రంగము-37 వ పేజీ 17 వ పంక్తిలో
లేచుచు-పిదప

13 కమ-క్రూర— డైలాగ్. పాట.

కను—దూరంబుగనుండుమా। నీదుండగముఁ జాలింపుమా ॥దూ॥

అనుపల్లవి॥ కరమంటఁబోకు గదియఁగరాకు । సరసములాడఁజనదు నీకూ ॥దూ॥

చరణము॥ పరతరుణుల గవయుతలఁపు—భవమునకదిమూలమూ-

క్రూర—పరతరుణులఁగవయుట నా-పనియె సర్వకాలమూ-తరుణి నాపై నీకలుకా-

కమ—ఇటు తగదు నీవు నన్నలుకా-

క్రూర—విరసములాడబోకు నను కృపనరయుముమరు కేళిగూడుమా॥

కమ—దూరముగ నుండుమా॥

2వ అంకము-2వ రంగము-43 పేజీ-20 పంక్తిలో ఓకుష్టబుద్ధి-పిదప

14 కమ-కన-తార,క్రూర-డైలాగ్ పాట.

కమ—అయ్యో యిదేమి ఘోరమూ యీ పసికూనలపై ॥నయ్యో॥

అనుపల్లవి॥ ఇయ్యెడ మాపై నీదు కృపఁజూపుమయ్య నాదు కుయ్యాలాలించీ ॥అయ్యో॥

కన—చరణము-ఈదురాత్ము లిటుగానిసిడీ-తల్లీ । ఈ॥ మమ్ములనటు నిటుల లాగుచుఁ బ్రాణములదీయఁదలపడీ-రెట్టులోర్తు॥

కమ—అయ్యో

తార—ఈసురాత్ముల్డు యిడుములనే-నెటులఁ భరించెదనే జననీ మాదుజీవములఁ గొనంగదలచిరి-మాయమ్మా మముఁ గాపాడ రావే॥

కమ—అయ్యో,

క్రూ—ఈ మొండితనము నీకేలా-నారీమణిరో ।యీ॥ నామాట వినిన నీకీ చేటు గలుగునె సఖీ॥

కమ—ఆమాటలాడక మమ్ము నాదరించి కృపఁ జూడుమా-యింత క్రూరమా-నీకు న్యాయమ యిటు । లయ్యో యిదేమి।

2వ అంకము-2వ రంగము 44 పేజీ-21 పంక్తిలో-

(చూచి) పిదప.

15 జాలరులు— పాట

ఎంతబాగుండాది- యేంటాణగుండాది-యెంతసక్కందిరా పడుసా॥ యెం॥ అనుపల్లవి. బంతిలాగుండాది బాబేసుగుండాది । పొంత కుండామూకుడంతోలె మొకము। చరణము। కుక్కతోకల్లాగ మొగమీస్మాసబాచ్చా-పక్కశాపల్లాగకండ్లొప్పలిచ్చా ముక్కుసూత్రైముద్దుమూటఁగట్టొచ్చాసుక్కల్లపొద్దా లేసూడా మనసొచ్చా॥ యెం॥ మసుకులోపొద్దాలెముసుగేసినాదీ-ముసుగులోఁ దానే మొయినుక్కంటాదీ-యిసుకేందియింటికీపట్టు కెల్దాము యింతగా నందరికి సూపిచ్చుదాము । యెంతబాగుండాది।

2వ అంకము-3వ రంగము-44వ పేజీ 25 పంక్తిలో-

జేయుచున్నావు-పిదప.

16 తార-కనక— పాట

హా మముంగాసినొందసేయ-గా నాకారణంబే మొదైవమా ।హా।

అనుపల్లవి॥ మేమొకపసిబాలురమే గను-గొన - మేలునుగీడు నెరుంగమే భువి ॥హా॥

చరణము - ఈమహాకావనమున(బడి తెరవు - నెఱుగక యంతగాసి
నొందగా - మేమిటు లాకటిబాధచే గృశి. - యింపుచుండగ(
జేసి తేవిధి ॥హా॥

——

2 వ అంకము 3 వ రంగము 47 వ పేజీ 25 వ పంక్తిలో
రింపగలరా పిదప

17 తారా, కనక — పాట

అయ్యా మీకృపచే మము విడచిన- మేమటుమెలంగెదము సుమీ ॥అ॥
అనుపల్లవి, ఇయ్యెడలను మము, జంపిన మీకిపు డేమి శుభముచేకూ
రున్ ॥అయ్యా॥
చరణము॥ మాపయినిఁగల భూషణములఁగొని మమ్ము విడువుడో
యయ్యలారా, మమురక్షింపుఁడు సత్పుణ్యులారా (ఫైర్)
మీ యభీష్టంబెట్టులో యట్టులే వర్తించెదము.
మేమెవ్వారితో వచింపకుండెదము
దీనులమూ పసికూనలమయ్యా, దిక్కు లేనివారము, మానుఁడు మీ
యభిమతముల నిఁక ॥అయ్యా॥

——

డిటో 50 వ పేజీ 7 పంక్తిలో కాళ్ళాడె పిదప

18 తార—

ఎందుకోయీతివి తమ్ముకుర్రా ॥యెం॥ ఇందెందైనడాగి పరీక్షింతు
వా ॥యెం॥
చరణము॥ నామీఁద దయఁదప్పితో, ప్రాణము వీడెనని యెంచితో
యింకేమేమియు, తలంచితో న, న్నిటుఁడించి పోఁజూచితో
యింకేమున్న దే మార్గమేమందురా ॥యెం॥ తప్పేమిచేసితిరా,
మా యప్పా నే నీ యెడలా, నిప్పుడీయడవిని, వీ డీవెప్పట్టున
కేగితో ! హా ! యప్పా నీమనంబెట్టులోప్పెరా ॥యెం॥

——

3 వ అంకము 1వ రంగము 54 పేజి 11 వ పంక్తిలో
దుర్మార్గులున్నారు పిదప

19 విజ— పాట

ఎంత ఘోరములనొనర్చెన్, యెన్నియాపదలను గూర్చెఁ ॥అ॥ అంత కంతకు మోసములా నధికముగ నొనర్చు ఖలుఁడూ ॥యెం॥

చరణము ॥ తనకు సోదరుఁడనియైనఁ దలఁపక సతినినిఁ జంపెన్, జనని సమానయగు కమలఁజెనకఁ దలచె పాపుఁడూ, కనకసేన తారాపతి వనమునఁజంపఁగ బంపెన్, హీనుఁడు, కన్నుమిన్నెఱుఁగని యజ్ఞానుఁడు, సతతమును దురభిమానుఁడు, భవముల కతఁడు ప్రధానుఁడు, కన్నుఁగానఁడు, ఆ క్రూరసేనుఁడు ॥యెం॥

3 వ అంకము 2 వ రంగము 57 వ పేజీ 5 వ పంక్తిలో
పట్టబోవును పిదప

20 మల్లిగాడు— పాట

సకిఁనిగుంటా, రాయె నాయెంటా, సరసఁ గూసుంటా, పెల్లిసేసు కుంటా ॥స॥

అనుపల్లవి గురాన్నెక్కి త్తా కూడానోన్నొత్తా, సర్రూన వూరంత వూరేగివత్తా ॥స॥

చరణము. నేను కుశాల్ గుంటానిన్నంటా, నేనెపెల్లాడ్తానఁటాబల్ సోకు జేసుకోమంటా నికసూడే మనవూరంటా, నను కాగలిచ్చుకో నివంటా, యివకొట్టకు నాకేతంటా, నీ కాల్లకుబడి నే మొక్కుతావుంటా ॥స॥

శాపలఁబుట్టా సంకనెట్టీ సంచెడు వూసలు మెల్లోబెట్టీ; కోపుగకాశేర్రి దుసీరెసు, గట్టీ, గోశేసిన రైక తొడగబెట్టి, మాపిటియల్లా నిన్నుసూత్తే, వూలచ్చోలిగ నుంటాయే ॥సకిఁని॥

వ అంకము-2వ రంగము-59వ పేజీ 23వ పంక్తి- అయినక్కలే పిదప

1 మల్లిగాడు. లచ్చి—డైలాగ్—పాట

మల్లిగాడు. అబ్బో నావల్లు మంటెత్తుతాదీ-దెబ్బమీద దెబ్బ నన్నుఁ గొట్టకే ॥అ॥

అనుపల్లవి. కొట్టకే నన్నుఁదిట్టకే పోరెట్టకే - తాల్ తాల్ ॥అబ్బో॥

లచ్చి—పెద్దదయ్యమంటిదాన్నీ - పెల్లీసేసుకుంటవా - వద్దనిచెప్పిన నేన్ బతకలేనంటవా - వొల్లు గులగులంటవా- దెయ్యంబట్టిం దంటవా - మొద్దుముండకొడుక పెల్లి వద్దనూ వద్దనూ,

మల్లిగాడు—ఇక్కో ననననననననననననన ॥అ॥

——

3వ అంకము - 3వ రంగము - 60 వ పేజీ 4వ పంక్తిలో
ప్రవేశము - పిదప.

2 కనక— పాట

గాడయేమీ తెలియదూగా ॥జా॥అ॥ అకటా నా సోదరీ ॥జా॥

చరణము. ఎందులాకు యేగితో - యెచటా మాయమయితో -ఆహా యెటులతాళువాడనూ ॥జా॥

——

డిటో—62 వ పేజీ 11 వ పంక్తిలో - వగవకుము పిదప

3 ఋషులు— పాట

దీర్ఘాయురస్తు ధా-త్రీపాలనప్రాప్తి ॥దీ॥ఆ॥ రస్తుశుభమస్తు సుయశోస్తు బలమస్తు తే ॥దీ॥

చరణము. ధనకనకవస్తువాహాన సిద్ధిరస్తు స-జ్జనకృపాప్రాప్తిరస్తుసంతత విజయోస్తు॥ దీర్ఘా॥

——

5వ అంకము - 3వ రంగము - 99వ పేజీ 24వ పంక్తి
రేమిటోయ్ - పిదప

24 గిడ్డూ— పాట

ఏమీా ఖులమిాౘది - యేమిామతం ధూధు - హెంతఖరాబ్
డయ్యా॥రా॥అ॥ నామర్దాల్ - మిారంతాసూస్తేమాక
మాటల్కి సేసెవ్ ఖబర్దార్ దూ త్తెరి ॥యే॥
చరణము. రాయరప్పల్ సెట్లురాగీభొమ్మల్ మిాకి- సెయ్యే
నిముఖ్తార్ - తొబతొబ-బూడ్దెంత మొఖంకి రాస్తా
ఫస్వాకి ఖల్లాకిపూస్తార్ ధూ తేరి ॥యే॥
మన్సినస్తె ఋాకిమైలాపడ్తార్ - అరె పస్వల్నస్తె భాగపట్టి
మన్సుల్ తఖ్వా మిాకి పస్వల్ యెఖ్వా ధూ ॥యే

——

5వ అంకము - 4 వ రంగము - 103 వ పేజీ 9 వ పం
కన— శా. పిదప

25 కనక—క్రూర—డైలాగ్—పాట

కనక—భండనంబున గండడననుచు - కండక్రొవ్వున మిడి
గుండెల్ దీతున్ ఖలా।
క్రూర—ఛీ పో
కన— భండ॥
క్రూర— పసితనమున నిటుపలికెదవా-మననమునకుఁ జన ద
కనక—ఆహా యింకెన్నోకదా?
క్రూర—ఛీ పో
కనక—భండనంబున.
క్రూర—సైన్యాధిపతిన్ - ధీమంతుని నీ - జనకునిఁబొరి
వినవా కనుల - గనవాయటులె-విదళింతునునినుమన
కనక— చోరత్వముగాదూ-క్రూరత్వము ననదూ- వీరత్వ
జేరుతు యమపురికిన్॥
క్రూల—ఛీ.
కనక--భండనంబున.

...త్యనారాయణ బుక్ డిపోవారి స్టేజినాటకములు

...మరాజు రామానుజరావుగారివి—

...ర్జ్ రౌడి (పతిభక్తి)	రు 1	4
...సన్యాబాయి	1	4
...ణికోట	1	8
...గావతరణము	1	4
...బ్రహ్మచారి	1	2
...తి అనసూయ	1	2
...లకేతనము	1	2
...హాభక్త విజయము	1	2
...జకాళిదాసు	1	2

చందాల కేశవదాసుగారివి—

...క్తార	రు 1	4
...బంధనము	1	2

...చ్చాపురపు యజ్ఞనారాయణశాస్త్రివి

...పుత్రవిజయము	రు 1	4
...ణా ప్రతాప్ సింగ్	1	0

శ్రీరాముల సచ్చిదానందశాస్త్రిగారివి

...విత్రి	రు 1	4

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారివి—

...బ్బిలియుద్ధము	రు 1	2

ముత్తనేని వేంకట చెన్నకేశవులుగారివి

చండిక	రు 1	2
తులసీదేవి (సతీ తులసి)	1	2

సూరి పార్థసారథిశర్మగారివి—

రంగూన్ మెయిల్	రు 1	2

కాళ్లకూరి హనుమంతరావుగారివి—

కాలేజీ గరల్	రు 0	12
లేడీడాక్టరు	0	12

పిసుపాటి చిదంబరశాస్త్రిగారివి—

శ్రీరామాంజనేయము అను హనుమద్రామసంగ్రామము	1	0

వేదాంతకవిగారివి—

తెలుఁగుతల్లి	రు 1	4

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారివి—

చంద్రహాస	రు 0	12
ప్రసన్నయాదవము	0	12
పారిజాతాపహరణము	0	12
గయోపాఖ్యానం	1	0

యర్రమిల్లి సూర్యప్రకాశరావుగారివి—

మోడరన్ బి. ఏ.	రు 1	0

శ్రీ మానాపురం అప్పారావుగారి

క్రొత్తనవలలు.

...రుగుపిల్ల	రు 0	4
...నీ అరిస్టు 1 వ భా॥	0	4
...స్ పాట్ 2 వ భా॥	0	4
...ప్ మేరేజ్	0	4
...నుభద్ర	0	4
...ాదిగపడుచు	0	4
క్రిస్టియన్ డాక్టర్స్	రు 0	4
నైట్ షికార్	0	4
టిపికల్ జోడా	0	4
హోమ్ డాక్టర్స్	0	4
రాలుగాయి	0	4
రాణీవాసం	0	4

...లయువారు :

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

కోపల్లి వేంకటరమణారావుగారి
సాంఘిక స్టేజినాటకములు.

ఒన్లీడాటరు	1	0	0
భాగ్యరేఖ	1	0	0
క్లాసుమేట్సు	1	0	0
గరల్ వైఫ్	1	0	0
పెట్టుమారిమగడు	1	0	0
బలేపెండ్లిండ్లు	1	0	0

కొప్పరపు సుబ్బారావుగారి

రోషనార	1	0	0
తులసీదేవి ము. వెం. చెన్నకేశవులు	1	4	0
కనక్తార చం. కేశవదాసుగారు	1	4	0

గు. అప్పారావుపంతులుగారి

కన్యాశుల్కము	1	8	0